విజేత
ఆదివారం- 09 - నవంబర్- 2025

మొదటి పేజీ తరువాయి

## 48 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వండి'
# సీఎం చంద్రబాబు ఆదేశం

పనిచేసిన కార్యకర్తలను కూడా కలుపుకొని వెళ్లాలని సూచనలు చేశారు. ఎవరైనా పాల్గొనకపోతే వెంటనే పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వివరణ తీసుకోవాలని, తన దృష్టికి తీసుకురావాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వానికి ఉన్న నిధుల కొరతపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.

## జూబ్లీహిల్స్‌లో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారు

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పక్క నియోజకవర్గాల ఓటర్లను చేర్చారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఈసీని గుప్పెట్లో పెట్టుకుని బీజేపీ అవకతవకలకు పాల్పడుతోందని ఆయన విమర్శించారు. దీనిని రాహుల్ గాంధీ ఇదివరకే ఆధారాలతో సహా నిరూపించారని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కలిసి ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల సంఘాన్ని బీజేపీ ప్రభావితం చేస్తోందని ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అందరూ భావించారని, కానీ అక్కడ బీజేపీ గెలుపొందిందని గుర్తు చేశారు. హర్యానాలో 25 లక్షల నకిలీ ఓట్లు ఉన్నాయని, ఒకే మహిళ ఫొటోతో వంద ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలలోని వ్యక్తులను సైతం ఓటర్లుగా చేర్చినట్లు తెలిపారు. బీహార్‌లో తమకు బలం లేని చోట బీజేపీ ఓట్లను తొలగించిందని ఆరోపించారు. రాహుల్ గాంధీ ఆధారాలతో సహా ఈసీని ప్రశ్నించారని, కానీ ఎలాంటి సమాధానం రాలేదని విమర్శించారు. ఓట్ల అవకతవకలకు వ్యతిరేకంగా సంతకాలు సేకరిస్తున్నామని, ఇప్పటి వరకు దేశంలో 5 కోట్ల సంతకాల సేకరణ జరిగిందని అన్నారు. మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో జనాభిప్రాయం ప్రకారం ఫలితాలు రాలేదని మీనాక్షి నటరాజన్ అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోందని అన్నారు. ఓట్ల చోరీపై ఇటీవల రాహుల్ గాంధీ మీడియాకు వివరాలు వెల్లడించారని, కొన్ని ప్రాంతాల్లో ఒకే చిరునామాతో ఎక్కువ ఓట్లు ఉన్నాయని గుర్తు చేశారు. హర్యానాలో 8 సీట్లలో 400 ఓట్ల వ్యత్యాసంతో కాంగ్రెస్ ఓడిపోయిందని గుర్తు చేశారు.

## గౌరవాన్ని కాపాడుకోని మోదీ- గాంధీ చేసిన
# పోరాటమే ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోంది

"నేడు, మహాత్మా గాంధీ పోరాడిన హక్కులు ప్రమాదంలో ఉన్నాయి. అత్యంత ముఖ్యమైన హక్కుల్లో ఒకటి ఓటు హక్కు. నేడు, రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు బీజేపీ తమ శాయశక్తులా ప్రయత్నించింది. వారు ఓట్ల దొంగతనం చేయడం ప్రారంభించారు" అని ఆమె జోడించారు. ఎన్డీఏ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైందని, ప్రభుత్వ రంగ సంస్థలను ఇద్దరు కార్పొరేట్ స్నేహితులకు అప్పగిస్తోందని ఆమె విమర్శించారు. మహిళలకు రూ.10,000 లంచం ఇచ్చి ఓట్లు రాబట్టుకోవాలని బీజేపీ భావిస్తోందని ఆరోపించారు. ఎన్నికల వేళ బిహార్ ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజనను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున 75 లక్షల మంది మహిళల ఖాతాల్లోకి డబ్బు జమ చేయడం దాని ఉద్దేశం. మరోవైపు, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల చేపలవేట కోసం మత్స్యకారులతో కలిసి చెరువులోకి దిగగా, దానిని ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. బిహార్ చేపలను చూడటానికి పెద్దపెద్దవాళ్లు వస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో మునిగిపోయేందుకు ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. కొన్నిరోజుల క్రితం బెగుసరాయ్ జిల్లాలో మత్స్యకారులతో కలిసి రాహుల్ చేపలు పట్టేందుకు వెళ్లారు. అప్పుడు ఆయన వెంట మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీ కూడా ఉన్నారు. చేపలు పట్టేందుకుగానూ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు. ఆ సందర్భంగా జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చిలుక మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. 'తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి. అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న మన ముఖ్యమంత్రికి భగవంతుడు గట్టి బలం, సంకల్పం అందించాలి. ఈ రాష్ట్రానికి మరో 20 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం రేవంత్ రెడ్డికి ఇవ్వాలి' అని ఆకాంక్షించారు.

## సీఎం రేవంత్ భాష వీధి రౌడీలా ఉంది: కవిత తీవ్ర విమర్శలు

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతోనే కాలేజీ యాజమాన్యాలు బంద్‌కు పిలుపునిచ్చాయి. మాట తప్పింది మీరు. అలాంటప్పుడు వారి తాట, తోలు తీస్తామని అనడం ఎంతవరకు సమంజసం? తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తు కోసం నిలబడిన వారిపై మీ వీరంగమా?" అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి, యాజమాన్యాలను బెదిరించే ధోరణి అవలంబిస్తోందని కవిత ఆరోపించారు. విద్యార్థుల కోసం పోరాడుతున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు తాము అండగా ఉంటామని, వారి తరఫున పోరాడతామని ఆమె భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలి కానీ, బెదిరింపులతో కాదని హితవు పలికారు.

## వర్షం కారణంగా ఐదో టీ20 రద్దు...
# సిరీస్ టీమిండియాదే!

దీంతో సిరీస్‌లో ఆధిక్యంలో ఉన్న భారత్ విజేతగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ బౌలింగ్ ఎంచుకున్నాడు. బ్యాటింగ్‌కు దిగిన భారత ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. కేవలం 4.5 ఓవర్లలోనే వికెట్ నష్టపోకుండా 52 పరుగులు జోడించారు. అభిషేక్ శర్మ 13 బంతుల్లో 23 పరుగులు (ఒక ఫోర్, ఒక సిక్సర్), శుభ్‌మన్ గిల్ 16 బంతుల్లో 29 పరుగులు (6 ఫోర్లు) చేసి అజేయంగా నిలిచారు. భారత్ భారీ స్కోరు చేసేలా కనిపించిన దశలో వర్షం మొదలైంది. వర్షంతో పాటు ఉరుములు, మెరుపులు కూడా రావడంతో ఆటను నిలిపివేశారు. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో, మైదానం ఆటకి అనుకూలంగా లేకపోవడంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షార్పణం అయింది. రెండో మ్యాచ్ లో ఆస్ట్రేలియా గెలవగా, ఆ తర్వాత వరుసగా రెండు మ్యాచ్‌లలో భారత్ అద్భుత విజయాలు సాధించి 2-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. సిరీస్‌లో తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కాగా, ఇప్పుడు చివరి మ్యాచ్ కూడా రద్దు కావడంతో అభిమానులు నిరాశ చెందారు. ఈ సిరీస్ విజయంతో ఆస్ట్రేలియా గడ్డపై టీ20 సిరీస్‌లలో తమ ఘనమైన రికార్డును భారత్ కొనసాగించింది. గత 17 ఏళ్లుగా ఆస్ట్రేలియా గడ్డపై భారత్ ఒక్క టీ20 సిరీస్ ను కూడా కోల్పోలేదు.

## రూ.50వేల పెట్టుబడితో
## పుట్టగొడుగుల సాగు- ఏటా రూ.7 కోట్ల రాబడి

పుట్టగొడుగుల సాగులో అదరగొడుతున్న రైతు- ఏటా భారీగా లాభాలు

హరియాణాలోని కురుక్షేత్రకు చెందిన ఓ వ్యక్తి పుట్టగొడుగుల సాగులో అదరగొడుతున్నాడు. 11 ఏళ్ల క్రితం రూ.50,000 పెట్టుబడితో పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించి, ఇప్పుడు ఏటా రూ.7 కోట్ల వార్షిక టర్నోవర్ సాధిస్తున్నాడు. చదివింది ఎనిమిదో తరగతే అయినా తన తెలివితేటలతో పుట్ట గొడుగుల సాగులో మంచి లాభాలను గడిస్తున్నాడు. ఈ క్రమంలో మష్రూమ్ పెంపకంలో రాణిస్తున్న యద్వీందర్ సింగ్ గురించి ఈటీవీ భారత్ ప్రత్యేక కథనం.

డంకీ రూట్?లో విదేశాలకు వెళ్లాలనుకుని!

కురుక్షేత్ర జిల్లాలోని తల్వేరి గ్రామానికి చెందిన యద్వీందర్ సింగ్ ఎనిమిదో తరగతి వరకు మాత్రమే చదివాడు. 2006లో డంకీ రూట్?లో కొరియా వెళ్లేందుకు ప్రయత్నించాడు. అయితే దారి మధ్యలో సమస్యలు ఎదురవ్వడంతో వెనక్కి తగ్గాడు. దీంతో దేశంలోనే ఉండిపోయాడు. (విదేశాలకు అక్రమంగా వెళ్లేందుకు అనుసరించే మార్గాన్నే డంకీ రూట్ అని పిలుస్తారు. నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి, షిప్ కంటైనర్లు, వాహనాల్లో రహస్య కంపార్టుమెంట్లలో దేశ సరిహద్దులు దాటిస్తారు. ఇందుకోసం భారీ మొత్తంలో ఏజెంట్లు డబ్బులు తీసుకుంటారు). అక్రమంగా విదేశాలకు వెళ్లాలనుకున్న యద్వీందర్ ఆగిపోవడమే, అతడి జీవితాన్ని సమూలంగా మార్చేసింది. పుట్టగొడుగుల సాగును ప్రారంభించేటట్లు చేసింది.

యద్వీందర్ సింగ్? పుట్టగొడుగుల బిజినెస్?

2008లో యద్వీందర్ తమ గ్రామంలోని పుట్టగొడుగుల ఫార్మ్?లో పనిచేయడం ప్రారంభించాడు. అప్పుడు అతడి జీతం నెలకు రూ.3,200. అక్కడ పనిచేస్తున్నప్పుడు పుట్టగొడుగుల పెంపకంలో యద్వీందర్ నైపుణ్యం సాధించాడు. ఈ క్రమంలో సూపర్ వైజర్?గా పదోన్నతి పొందాడు. ఆ తర్వాత తానే సొంతంగా పుట్టగొడుగుల పెంపకాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. ఆపై ఉద్యోగాన్ని మానేసి సొంతంగా మష్రూమ్ సాగు చేపట్టాడు. 2014లో మూతపడిన తన కోళ్ల ఫామ్?లో రూ.50వేలు పెట్టుబడితో మష్రూమ్ సాగును మొదలుపెట్టాడు. ఈ 11 ఏళ్ల కాలంలో అంచెలంచెలుగా ఎదిగి పుట్టగొడుగుల పెంపకం ద్వారా మంచి ఆదాయాన్ని అర్జిస్తున్నాడు. ప్రస్తుతం పుట్టగొడుగుల సాగు ద్వారా ఏటా రూ.7 కోట్ల టర్నోవర్ సాధిస్తున్నాడు. అయితే ఈ సాగులో యద్వీంజర్?కు సక్సెస్ అంత ఈజీగా రాలేదు. చాలా ఆటుపోట్లు, సవాళ్లను ఎదుర్కొన్నాడు.

యద్వీందర్ సింగ్? పుట్టగొడుగుల బిజినెస్?

"2006లో డంకీ రూట్ ద్వారా విదేశాలకు వెళ్లాలని అనుకున్నాను. కానీ ప్రయాణం మధ్యలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను. అందువల్ల స్వదేశానికి తిరిగి వచ్చాను.

# కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారు

మొదటి పేజీ తరువాయి



అధికారికంగా తొలి జయంతిని కల్యాణదుర్గంలో నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన కురబ సామాజిక వర్గీయులతో నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్?, బీసీ వర్గీయుల అభివృద్ధికి పెద్దపీట వేశామని చెప్పారు. బీటీ ప్రాజెక్టును ప్రారంభించింది తామేనని, పూర్తి చేసేది కూడా తామేనని రాయదుర్గం, కల్యాణదుర్గం నియోజకవర్గాల ప్రాంత రైతులకు హామీ ఇచ్చారు. కరవుసీమలో కార్లు పరుగులు పెట్టించిన చరిత్ర టీడీపీదని లోకేశ్? తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా అనేక పరిశ్రమలు తీసుకొస్తున్నామన్నారు. కురబ సోదరులు మొదటి నుంచి తెలుగుదేశం పార్టీతోనే ఉన్నారని, వారిని ఎప్పుడూ తన గుండెల్లో పెట్టుకుంటానని చెప్పారు.

### కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారు: నారా లోకేశ్

భక్త కనకదాస ప్రజలను చైతన్యం చేయడానికి ఎన్నో కీర్తనలు పాడారని లోకేశ్ అన్నారు. కనకదాస జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా సమాజ చైతన్యానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారని తెలిపారు. నందమూరి బాలకృష్ణ మూడు సార్లు గెలిపించి అసెంబ్లీకి పంపిన గొప్ప నేల అనంతపురమన్న లోకేశ్, మా జీవితాంతం అనంతపురం నేలకు రుణపడి ఉంటామన్నారు. కురబలు తెలుగుదేశం పార్టీకి ఎప్పుడూ అండగా నిలబడ్డారని, 2019 నుంచి 2024 వరకు చీకటి రాజ్యం చూశామని తెలిపారు. చేయాల్సిన అన్నీ పనులు ఒక్కొక్కటిగా చేసుకుంటూ వస్తున్నామన్న లోకేశ్, కురబలకు గతంలో అనేక కమ్యూనిటీ భవనాలు నిర్మించామని గుర్తు చేశారు. ఆదరణ పథకం కింద కురబలకు పనిముట్లు అందిస్తామని హామీ ఇచ్చారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్న ఆవుల కోసం ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కురబలకు అవసరమైన షెడ్ల ఏర్పాటుపై పవన్ అన్నతో చర్చిస్తానని లోకేశ్ అన్నారు. భైరవానితిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీనే, పూర్తి చేసేది కూడా టీడీపీనే అని మరోసారి స్పష్టం చేశారు. "కనకదాస జయంతిని ఈరోజు నుంచి ప్రభుత్వ పండుగగా నిర్వహించుకోవడం జరుగుతుంది. కనకదాస తన పాటలతో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు. తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారు. ఆయన జీవితం మన అందరికీ ఒక స్ఫూర్తి. ఆయన చూపించిన మార్గం సమాజానికి ఆదర్శం". – నారా లోకేశ్, మంత్రి

బీసీలకు పెద్దపీట వేసి రాజకీయ అధికారం ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని మంత్రి సవిత చెప్పారు. ఎన్టీఆర్ ప్రభుత్వంలో తన తండ్రి రామచంద్రారెడ్డి పద్నాలుగు శాఖలకు మంత్రిగా పనిచేసిన రికార్డు నేటికీ అలాగే ఉందన్నారు. కురబ సామాజిక వర్గమైన తన తండ్రికి రాజకీయ అధికారం ఇచ్చి పెద్దపీట వేసి మంత్రిని చేసిన గొప్ప పార్టీ టీడీపీ మాత్రమేనని ఆమె తెలిపారు. మరోవైపు భక్త కనకదాస జయంతి సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగానూ మంత్రి నారా లోకేశ్? శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా సమాజ చైతన్యానికి ఎంతో కృషిచేశారని లోకేశ్? కొనియాడారు. తన కీర్తనలు, రచనలతో ఆధ్యాత్మిక విలువలు పెంపొందించారన్నారు. కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి కనకదాస జయంతిలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని లోకేశ్? ట్వీట్ చేశారు.

# దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఏపీదే

మొదటి పేజీ తరువాయి



తిరుపతి, నవంబర్ 08: దేశవ్యాప్తంగా పట్టుబడుతున్న ఎర్రచందనం ఆంధ్రప్రదేశ్ నుంచే వెళ్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. పొరుగునున్న నేపాల్‌లో సైతం శేషాచల అడువుల్లో పెరిగిన ఎర్రచందనం పట్టుబడిందని తెలిపారు. శనివారం తిరుపతిలోని మంగళంలో ఎర్రచందనం గోడౌన్లను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రేడ్ల వారీగా ఎర్రచందనం వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. గత ఐదేళ్ల విపరీతంగా ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందన్నారు. దీని విలువ రూ. 5 వేల కోట్ల ఉంటుందని స్పష్టం చేశారు. దాదాపు లక్షా 30 వేల ఎర్రచందనం చెట్లు నరికేశారని వివరించారు. స్మగ్లింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. ఎర్రచందనం చెట్లను మనమే కాపాడుకోవాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులకు సూచించారు. అందుకోసం అధికారంలోకి రాగానే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేశామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తు చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఏపీ, కర్ణాటక మధ్య ఒప్పందం అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఏ రాష్ట్రంలో ఎర్రచందనం పట్టుబడినా.. దానిని మనకే అప్పగించేలా ఒప్పందం ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అంతకుముందు తిరుపతి జిల్లాలోని మామండూరు అటవీ ప్రాంతంలో ఉన్నతాధికారులతో కలిసి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం పర్యటించారు. తిరుపతి కొండల్లో మాత్రమే పెరిగే అరుదైన వృక్ష జాతి.. ఎర్రచందనం, అంకుడు, తెల్లమద్ది, వెదురు తదితర మొక్కలను పరిశీలించి.. అటవీ శాఖ అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేపియర్ రిజర్వ్ ఫారెస్ట్ వద్దనున్న వాచ్ టవర్ నుంచి అటవీ ప్రాంతాన్ని బైనాక్యులర్స్‌తో ఆయన పరిశీలించారు. ఎర్రచందనం స్మగ్లింగ్ నిరోధించేందుకు చేపడుతున్న చర్యలు, ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్, అటవీ శాఖ సిబ్బంది చేపడుతున్న కుంబింగ్ వివరాలను ఉన్నతాధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి పవన్ కల్యాణ్ మొక్కలు నాటారు.

# ఏడు జన్మలెత్తినా లాలూలా మోదీ కుంభకోణాలు చేయలేరు

మొదటి పేజీ తరువాయి

మరింత తీవ్రమయ్యాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా శనివారం పూర్ణియాలో జరిగిన భారీ ఎన్నికల సభలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్‌పై విరుచుకుపడ్డారు. సీమాంచల్ ప్రాంతాన్ని చొరబాటుదారుల అడ్డాగా మార్చేందుకు ఇద్దరూ కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. అక్రమ వలసదారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బహిష్కరిస్తామని స్పష్టం చేశారు. "బిహార్ ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలా? లేక అవినీతి, కుటుంబ రాజకీయాలకు ఓటు వేయాలా? అన్నది ఇప్పుడు నిర్ణయించే సమయం వచ్చింది. రాహుల్, తేజస్వీలు కలిసి సీమాంచల్ ప్రాంతాన్ని అక్రమ వలసదారుల అడ్డాగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. ప్రతి చొరబాటుదారుడిని గుర్తించి ఎన్నికల జాబితా నుంచి తొలగిస్తాం. వారిని వారి దేశాలకు పంపిస్తాం" అని అమిత్ షా తెలిపారు. తేజస్వీ యాదవ్ ఇటీవల ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలకు బదులిస్తూ అమిత్ షా కౌంటర్ ఇచ్చారు. "ఏడు జన్మలెత్తినా మోదీ లాలూ ప్రసాద్ యాదవ్‌లా కుంభకోణాలు చేయలేరు. లాలూ రైల్వేలో చేసిన అవినీతిని దేశం మరచిపోలేదు. కానీ మోదీ ప్రజల కోసం పనిచేస్తున్నారు, దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారు" అని తెలిపారు. బిహార్‌లో 160 స్థానాల్లో ఎన్డీఏ విజయం సాధించి స్పష్టమైన మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో సగం ప్రాంతం కాంగ్రెస్%-%ఆర్జేడీ కూటమికి తలుపులు మూసేసిందని అన్నారు. మరోవైపు, రాహుల్ గాంధీ ఆరోపణలపై రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోహ్‌తాస్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ, "బిహార్‌లో ఓట్ల చోరీ జరుగుతోందని రాహుల్ గాంధీ అంటున్నారు. ఆ ఆరోపణలు పూర్తిగా నిరాధారం. నిజంగా ఏమైనా ఆధారాలు ఉంటే ఎన్నికల సంఘాన్ని సంప్రదించండి" అని సూచించారు. కాంగ్రెస్‌పై కూడా తీవ్ర విమర్శలు గుప్పించారు. "ఇప్పుడు కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం లేదు. అందుకే తప్పుడు ఆరోపణలతో ఓటర్లను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. కులం, మతం పేరుతో విభజన రాజకీయాలు చేస్తోంది" అని దుయ్యబట్టారు. రక్షణ దళాలను రాజకీయాల్లోకి లాగొద్దని రాహుల్ గాంధీకి హితవు పలికారు. బిహార్ ఎన్నికల మొదటి దశలో 65 శాతం కంటే ఎక్కువ ఓటింగ్ నమోదుకావడంతో అన్ని పార్టీలూ రెండో దశకు బరిలోకి



దిగాయి. ఈ క్రమంలో నాయకుల మాటల సమరం మరింత వేడెక్కింది. ఒకవైపు ఎన్డీఏ అభివృద్ధిని ప్రధాన అజెండాగా తీసుకుంటే, మరోవైపు మహాగఠ్?బంధన్ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, రైతు సమస్యలను ప్రధానంగా ఎత్తి చూపుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో అమిత్ షా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. సీమాంచల్ ప్రాంతం ముస్లిం జనాభా ఎక్కువగా ఉండటంతో, చొరబాటుదారుల అంశాన్ని ప్రస్తావించడం ఎన్నికల వ్యూహాత్మక కదలికగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

# బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డికి హరీశ్ రావు సవాల్

మొదటి పేజీ తరువాయి

2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ పాలన చూసి ఓటేయమని అడిగారు. ఆనాడు టీడీపీలో ఉండి వైఎస్?ఆర్ పావురాల గుట్టలో పావురం అయ్యాడు అని ఎలా అన్నావని ప్రశ్నించారు. ఆరోజు కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తప్పు అని క్షమాపణ చెప్పి నాటి కాంగ్రెస్ పాలన చూసి ఓటేయాలని అడగాలి.

మావోయిస్టుల వరుస లొంగుబాట్లు.. వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు

### నోరు తెరిస్తే అబద్ధాలు:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధాలు మాట్లాడుతున్నారని అప్పుల విషయంలో సీఎందో మాట భట్టి విక్రమార్క మరో మాట మాట్లాడుతున్నారని విమర్శించారు. ఏది పడితే అది మాట్లాడటానికి రేవంత్ రెడ్డి దారిన పోయే దానయ్య కాదని ఆయన ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అన్నారు. కేసీఆర్ పాలనలో మొత్తం చేసిన అప్పులు 2,80,000 కోట్లు అని పార్లమెంట్లో బీజేపీ ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చిందని రేవంత్ రెడ్డి వచ్చాక రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎందుకు తిరోగమనం పాలవుతోందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వేధింపులు, భూదందాల వల్ల రాష్ట్ర ఆదాయం తగ్గిందన్నారు. వీటిపై రివ్యూ చేసుకోవాలన్నారు. రేవంత్ రెడ్డి తినే కంచంలో ఉంచే రకం అని హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కట్టిన కమాండ్ కంట్రోల్ రూమ్, సచివాలయంలో కూర్చునేది నువ్వే కదా రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి గోదావరి నీళ్లు మల్లన్న సాగర్ ద్వారా మూసీకి



తెస్తానని చెప్పింది నువ్వే కదా? అని నిలదీశారు. హైదరాబాదుపై కేసీఆర్ ముద్రను చెరపడం నీ జేజమ్మతో కూడా కాదని జూబ్లీహిల్స్ ప్యాలెస్ కిటికీలో నుండి చూస్తే నీకు కనపడే తీగల వంతెన కట్టింది కేసీఆర్ కాదా? అన్నారు. నాలాల్లో పూడిక తీయకపోవడం వల్ల హైదరాబాదులో వరదలు వచ్చాయని వరదలకు కారణం రేవంత్ రెడ్డే అన్నారు.

### బీఆర్ఎస్‌కు సొంత వ్యూహం లేదు.. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కీలక వ్యాఖ్యలు

ఉద్యోగాల నోటిఫికేషన్లపై ఊకదంపుడు ఉపన్యాసమే తప్ప ఏమి లేదని అసెంబ్లీలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక నోటిఫికేషన్ అయినా ఇచ్చావా రేవంత్ రెడ్డి? అని నిలదీశారు. రుణమాఫీ, రైతుబంధు మీద చర్చిద్దాం అంటే ఒక్కరోజు అసెంబ్లీ పెట్టి పారిపోయాడు ఈ ముఖ్యమంత్రి మీరని ఇప్పుడు పది రోజులు అసెంబ్లీ పెట్టు. ఆరు గ్యారెంటీలపై చర్చిద్దామన్నారు. వికృత చేష్టలు, విచిత్ర విన్యాసాలు తప్ప ఈ ముఖ్యమంత్రి ప్రజలకు పనికొచ్చే ఒక్క పని చేయడం లేదన్నారు. కామారెడ్డిలో వరద బాధితులకు ఒక రూపాయి అయినా విడుదల చేశారా? ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు అడిగినందుకు ప్రైవేట్ కాలేజీలపై దాడులు చేస్తారా? అని మండిపడ్డారు. ఫీజు బకాయిలపై బహిరంగ చర్చకు సిద్ధమా రేవంత్ రెడ్డి? అని సవాల్ విసిరారు. పోయిన నెలలో కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద కాంట్రాక్టర్లకు విడుదల చేసిన బిల్లులపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హర్యానా, మహారాష్ట్ర, బీహార్ ఎన్నికల ముందు పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులను ఈ ప్రభుత్వం విడుదల చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులను బ్లాక్మెయిల్ చేసి భయపెడుతున్నారుని దొంగే దొంగ అన్నట్టుంది రేవంత్ రెడ్డి తీరు.

పత్తి కొనుగోళ్లపై పరిమితి ఎత్తేయండి.. సీసీఐకి మంత్రి తుమ్మల రిక్వెస్ట్

### వారిది ఫెవికాల్ బంధం:

కిషన్ రెడ్డి రేవంత్ రెడ్డిది ఫెవికాల్ బంధం అని ఆరోపించారు. ఓటుకు నోటు కేసులో ఈడీ కేసు ఉంటే ఎందుకు విచారణ జరగడం లేదని ప్రశ్నించారు. బీహార్ ఎన్నికలకు డబ్బులు పంపుతున్నారని ఢిల్లీలో భట్టి విక్రమార్క ఇంట్లో ఐటీ రైడ్స్ జరిగాయని గుర్గావ్?లో భట్టి విక్రమార్క ఇల్లు, ఆయన అత్తగారిల్లు ఉంది. ఈ విషయం ఎందుకు బయటకు రాలేదు. బీజేపీకి కాంగ్రెస్ కి మధ్యలో ఉన్న ఒప్పందం ఏమిటి? అని ప్రశ్నించారు. పొంగులేటి ఇంట్లో ఈడీ రైడ్స్ ఐతే ఎందుకు చెప్పలేదు. ఈడీ ఎందుకు పొంగులేటిపై ప్రెస్ స్టేట్మెంట్ ఇవ్వలేదన్నారు. బీజేపీతో రేవంత్ రెడ్డికి చీకటి ఒప్పందాలు ఉన్నాయన్నారు.

# జూబ్లీహిల్స్ తీర్పు మేలుకొలుపు కావాలె

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలు రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రధానంగా రెండేండ్ల రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికల తీర్పు దిక్సూచి కానున్నది. పాలనా వైఫల్యాలు, కుమ్ములాటలు, అనైక్యత, అవినీతి ఆరోపణలు, బుల్డోజర్ కూల్చివేతల నేపథ్యంలో ఈ ఎన్నికలు రాష్ట్ర మంత్రిమండలి భవితవ్యంతో ముడిపడి ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తున్నది. జూబ్లీహిల్స్‌లో మూడు దఫాలు గెలిచి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి, అన్ని వర్గాల మన్ననలు పొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉప ఎన్నికలు వచ్చాయి. సాధారణ పరిస్థితుల్లో ఎమ్మెల్యే చనిపోతే సానుభూతితో ఏకగ్రీవం చేయాలనే వాదన వస్తున్నది. మానవతా దృక్పథం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధి కావడంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. గోపీనాథ్ సేవలకు గుర్తుగా బీఆర్ఎస్ పార్టీ ఆయన సతీమణి సునీతను పోటీలో నిలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిలు ప్రధాన పార్టీల వారు కాగా, ఇతర అభ్యర్థులూ బరిలో ఉన్నారు. హైదరాబాద్‌కు గుండెకాయ: జూబ్లీహిల్స్ హైదరాబాద్‌కు గుండెకాయ వంటిది. సకల సమాహారాల సమ్మేళనంగా ఉన్నది. ఒకవైపు మిద్దెలు, మేడలు. మరోవైపు బస్తీలు, కాలనీలున్నాయి. ప్రముఖుల నివాస ప్రాంతమే కాకుండా సామాన్య ప్రజలకు ఆలవాలంగా నిలుస్తున్నది జూబ్లీహిల్స్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. అందులో భాగంగానే అభివృద్ధిలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపింది. ప్రధానంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రహదారులతో పాటు గల్లీల్లోనూ సిమెంట్ కాంక్రీట్ రోడ్లు వచ్చాయి. ఫ్లై ఓవర్లు, పేదల కోసం రెండు పడక గదులను నిర్మించింది. మెట్రో రైలు వచ్చింది. రూ.900 కోట్లతో ఎయిమ్స్ తరహాలో టిమ్స్ నిర్మాణం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డలో మొదలైంది. దేశంలో తొలిసారిగా బోరబండలో దళితుల కోసం సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఏర్పాటైంది. పార్కుల సుందరీకరణ, మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలతో జూబ్లీహిల్స్ అన్నివిధాలుగా అభివృద్ధి చెందింది. గోపీనాథ్ పనితీరు వల్ల ఆయన మూడుసార్లు అక్కడ గెలిచారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా గోపీనాథ్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ముందునిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపుతో ఈ నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. అయినా, తన పోరాట పంథాతో గోపీనాథ్ ముందుకుసాగారు. ఆయన మరణం తర్వాత ఉప ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆ నియోజకవర్గంపై దృష్టి సారించింది. హడావుడిగా శంకుస్థాపనలు మొదలయ్యాయి. గత రెండేండ్లుగా ఏ మాత్రం పట్టించుకోకపోయినా ఇప్పుడు మాత్రం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు దూరంగా పాలన: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. అభివృద్ధి పూర్తిగా పడకేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలైన దళితబంధు, బీసీ బంధు రద్దయ్యాయి. బతుకమ్మ చీరల పథకాన్ని ఎత్తేసింది. ముస్లింలకు రంజాన్ కానుకలు, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు నిలిపివేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీని గాలికి వదిలేసింది. బీఆర్ఎస్ తెచ్చిన ఆసరా పింఛన్లు మాత్రమే లబ్ధిదారులకు వస్తున్నాయి. వాటిని రెట్టింపు చేస్తామన్న కాంగ్రెస్ హామీ బూటకమైంది. రెండు పడక గదుల ఇండ్లను రద్దు చేసింది. పేదల ఇండ్లను కూల్చివేసేందుకు హైడ్రాను దించింది. ఇందిరమ్మ ఇండ్ల జాడలేదు. జూబ్లీహిల్స్ సహా అన్ని నియోజకవర్గాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి.వాటి పునరుద్ధరణ లేదు. కొత్త రోడ్ల నిర్మాణం జరగడం లేదు. కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు పథకాలను అటకెక్కించింది. మరోవైపు పాలన గతంలో ఎప్పుడూ లేనంత అధ్వాన్నంగా మారింది. కమీషన్లు, లం చాలు, పైరవీలు లేనిదే

# సంపాదకీయం

## మారుతున్న ప్రపంచ దృశ్యంలో మోదీ

వర్తమాన ప్రపంచంలో మహా శక్తిమంతమైన నాయకులు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్. ఈ ఇరువురి నిర్ణయాలు అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేస్తాయి. ఈ కోవకు చెందిన మరో ఇద్దరు నాయకులు: రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు. ఈ నాయకుల మాటలు, చర్యలు వారి వారి దేశాల సరిహద్దులకు ఆవల ఎల్లెడలా మంచిగానో చెడుగానో పర్యవసిస్తాయి. ఇటువంటి శక్తిమంతమైన నాయకుల సరసన తానూ ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నారు. ప్రపంచ గమనాన్ని నిర్దేశిస్తున్న అపూర్వ రాజనీతిజ్ఞుడు నరేంద్ర మోదీ అని ఆయన పార్టీ ఇప్పటికే ఘంటాపథంగా చెప్పుతోంది. అయితే యథార్థం భిన్నంగా ఉన్నది. భారత ఆర్థిక వ్యవస్థ పరిమాణంలో, అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థలతో పోల్చిచే, చిన్నది. తలసరి ఆదాయం విషయంలో రష్యా, ఇజ్రాయెల్‌లతో పోల్చితే భారతీయుల తలసరి ఆదాయం చాలా చాలా తక్కువ. గణాంకాలను చూడండి (తొలి అంకె స్థూల దేశీయోత్పత్తి పరిమాణంబీ రెండో అంకె తలసరి ఆదాయం. అన్ని అంకెలు అమెరికా డాలర్లలో): అమెరికా: 30.51 ట్రిలియన్‌బీ 89,000బీ చైనా: 19.23 ట్రిలియన్, 13,800బీ రష్యా: 2.54 ట్రిలియన్, 17,500బీ ఇజ్రాయెల్: 0.6 ట్రిలియన్, 54,000బీ ఇండియా: 4.19 ట్రిలియన్, 2,900. భారత్ ఆర్థిక వ్యవస్థ కంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ 7 రెట్లు, చైనా ఆర్థిక వ్యవస్థ 4.5 రెట్లు పెద్దవి. భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థే కావచ్చు కానీ మన ప్రస్తుత స్థూల దేశీయోత్పత్తి రెట్టింపు కావడానికి పది సంవత్సరాల సమయం పడుతుంది. అప్పటికి అమెరికా, చైనా ఆర్థిక వ్యవస్థల పరిమాణం మరింతగా పెరుగుతుంది. చెప్పవచ్చినదేమిటంటే స్థూల దేశీయోత్పత్తిలో భారత్, అమెరికాల మధ్య అంతరం, అలాగే భారత్ చైనాల మధ్య అంతరం మరింతగా పెరుగుతుందేగానీ తగ్గే అవకాశం ఎంతమాత్రం లేదు. రష్యా, ఇజ్రాయెల్‌ల స్థూల దేశీయోత్పత్తి పరిమాణాలు చిన్నవేకానీ భారత్ తలసరి ఆదాయంతో పోలిస్తే రష్యా తలసరి ఆదాయం 6 రెట్లు, ఇజ్రాయెల్ తలసరి ఆదాయం 18 రెట్లు అధికంగా ఉన్నది. ఈ గణాంకాలు అన్నీ భారత్ ప్రస్తుత పాలకులకు మినహా ప్రపంచ నాయకులు అందరికీ తెలుసు సుమా! ప్రపంచ దేశాలు భారత్‌ను గౌరవిస్తున్నాయి, సందేహం లేదు. మనకు లభిస్తున్న గౌరవాదరాలకు కారణాలు ఏమిటి? మన ప్రజాస్వామ్యం, సముజ్వల చరిత్ర, పురాతన సంస్కృతి, ప్రపంచ శాంతి పరిరక్షణలో నిర్వహిస్తున్న పాత్ర, భారతీయ మార్కెట్ పరిమాణం, శక్తి సామర్థ్యాలు, అన్నిటికీ మించి అత్యధిక జనాభా ఉన్న సమాజం. అంతేగానీ ఒక అగ్రరాజ్యమనే భావనతో భారత్‌కు ఈ గౌరవాదరాలు లభించడం లేదు. ఇదొక నిష్ఠుర సత్యం. ఏ దేశమైనా ఇతర దేశాలతో సంబంధాల విషయంలో వాణిజ్యానికి అధిక ప్రాధాన్యమిస్తుంది. ప్రాంతీయంగా సుస్థిర శాంతిని కోరుకుంటుంది. 'మీరు మాకు మిత్ర దేశమైతే, పాకిస్థాన్ పట్ల తప్పకుండా విరోధ భావం చూపాలి' అన్న వైఖరితో భారత్ వ్యవహరిస్తున్నప్పటికీ తమ తమ వాణిజ్య ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే అన్ని దేశాలు భారత్, పాకిస్థాన్‌లతో సంబంధాలు నెరపుతాయి. ఇది మనం విస్మరించకూడని వాస్తవం. వర్తమాన ప్రపంచంలో పెనుమార్పులు అనూహ్య వేగంతో సంభవిస్తున్నాయి. 2023లో జీ%-%20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సును భారత్ నిర్వహించింది. ఈ శిఖరాగ్ర సదస్సు ఒక వార్షిక కార్యక్రమం. ప్రతి సభ్య దేశమూ వరుసగా ఈ శిఖరాగ్రాన్ని నిర్వహిస్తుంది. మరుసటి సంవత్సరం ఈ సదస్సుకు ఏ సభ్య దేశం ఆతిథేయిగా ఉండాలో ముందటి సంవత్సరం శిఖరాగ్ర సమావేశంలోనే నిర్ణయిస్తారు. 2024లో జీ%-%20 శిఖరాగ్ర సదస్సును బ్రెజిల్ నిర్వహించింది. నవంబర్ 2025లో దక్షాణాఫ్రికాలో జీ%-%20 శిఖరాగ్ర సదస్సు జరగనున్నది. 2026 జీ%-%20 కూటమి దేశాల శిఖరాగ్ర సదస్సు అమెరికాలో జరగనున్నది. ఇంతకూ జీ%-%20 శిఖరాగ్ర సదస్సును నిర్వహించడమనేది పెద్ద విషయం కాదు. అయితే మన దేశం మాదిరిగా ఏ సభ్య దేశమూ ఆ సదస్సు నిర్వహణ గురించి ఘనంగా ప్రచారం చేసుకోలేదు. జీ%-%20 కంటే జీ%-%8, జీ%-%7 కూటములు చాలా ముఖ్యమైనవి. ఇప్పుడు కొత్తగా జీ%-%2 ప్రభవించింది. జిన్‌పింగ్‌తో సమావేశానికి ముందు, తరువాత కూడా చైనా అధినేతకు తనతో సమస్థాయి హెూదా సమకూరుస్తూ సమాదరంతో మాట్లాడారు. ట్రంప్ మాటలు డాంబికంగా ఉన్నాయి. జిన్‌పింగ్ మనసులో ఏమున్నదో ఎవరికీ తెలియదు. అంతుచిక్కని స్పందనలు ఆయనవి. బహుళధ్రువ ప్రపంచం గురించి భారత్ ఏమి చెప్పినప్పటికీ ప్రపంచంలో రెండే రెండు అగ్రరాజ్యాలు ఉన్నాయి. రష్యా వాటికి కొంచెం వెనుకగా ఉన్నది. నిన్నటిదాకా 'అమెరికా భద్రతకు పొంచి ఉన్న ముప్పు' ఒక్కసారిగా అంతర్ధానమయిపోయింది. అమెరికా, చైనాల మధ్య కొత్త 'స్నేహపూరిత' సంబంధాలతో క్వాడ్ ప్రాధాన్యం కోల్పోనున్నది. వాస్తవాలను మరింత నిశితంగా చూద్దాం: అరుదైన భూ ఖనిజాలు, సోయాబీన్ ఎగుమతులు, దిగుమతుల విషయంలో అమెరికా, చైనాల మధ్య ఒక మినీ వాణిజ్య ఒప్పందం కుదిరింది. టిక్%-%టాక్ వివాదాన్ని కూడా ఆ రెండు దేశాలు పరిష్కరించుకునే అవకాశమున్నదిబీ అమెరికా%-%భారత్ వాణిజ్య ఒప్పందం ఇంకా సంప్రతింపుల దశలోనే ఉన్నది. నెలల తరబడి జరుగుతున్న చర్చలు ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదుబీ అమెరికా, చైనాల మధ్య సుంకాల సమరం జరిగింది (పరస్పరం ప్రతీకార సుంకాలు కూడా విధించుకున్నాయి). అయితే బుసాన్‌లో ట్రంప్, జిన్‌పింగ్‌ల సమావేశమనంతరం సాంకేతికతల బదిలీ, ఎగుమతులపై నియంత్రణలు, ఓడరేవుల చార్జీలతో వివిధ అంశాలపై రెండు దేశాలూ ఒక అంగీకారానికి

# హక్కులకు 'సుప్రీం' ఛత్రం

'మన పోలీసులకు తగినంత సామర్థ్యం లేదు. సంస్థాగతంగా, శిక్షణపరంగా ఎన్నో లోపాలున్నాయి. పోలీసు వ్యవస్థపై తగిన పర్యవేక్షణ కూడా లేదు'%-% ఇవి ఇటీవల ఏదో ఉదంతంలో ఎవరో చేసిన వ్యాఖ్యలు కాదు. సరిగ్గా నూట ఇరవై మూడేళ్ల క్రితం బ్రిటిష్ వలస పాలకుల హయాంలో ఫ్రేజర్ నేతృత్వంలోని రెండో పోలీస్ కమిషన్ నివేదికలోని మాటలు. దేశంలో తరచుగా జరిగే ఉదంతాలు వింటుంటే అప్పటికీ, ఇప్పటికీ పెద్దగా మారిందేమీ లేదని అర్థమవుతుంది. మిగిలినవాటి మాటెలా ఉన్నా పౌరుల్ని అరెస్టు చేయటం విషయంలో నిబంధనలు సక్రమంగా పాటించే సంస్కృతి పోలీసులకు అలవడ లేదు. అందుకే ఎవరినైనా అరెస్టు చేయదల్చుకున్నప్పుడు నిందితులకు అర్థమయ్యే భాషలో అందుకు గల కారణాలను వెంటనే తెలియజెప్పాలని, వారిని ఏ కేసులో అరెస్టు చేస్తున్నారో... ఎందుకు చేస్తున్నారో... ఏయే సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయో లిఖిత పూర్వకంగా చెప్పాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఏజీ మసీహ్‌ల ధర్మాసనం గురువారం తేల్చిచెప్పింది. ఒకవేళ అందుకు వ్యవధి లేకపోతే కోర్టులో హాజరు పరచటానికి రెండు గంటల ముందైనా నెరవేర్చాలని నిర్దేశించింది. అలా చేయకపోతే ఆ అరెస్టూ, రిమాండ్ కూడా చట్టవిరుద్ధమే అవుతాయని స్పష్టం చేసింది.మన దేశంలో దాదాపు 40 శాతం అరెస్టులు స్వల్ప కారణాలపైనే జరుగుతాయి. వీరిలో అత్యధికులు అట్టడుగు వర్గాలవారు కనుక తమను ఎందుకు అరెస్టు చేశారో కూడా తెలియదు. పోలీసులు చెప్పరు. 'కామన్ కాజ్' సంస్థ ఇటీవల విడుదల చేసిన 'స్టేటస్ ఆఫ్ పోలీసింగ్ ఇన్ ఇండియా' నివేదిక అరెస్టుల విషయంలో కులం, మతం, రాజకీయ అనుబంధాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పింది. 17 రాష్ట్రాల్లో కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్‌ల వరకూ వేలాది మందితో మాట్లాడి ఈ నివేదిక రూపొందించారు. అరెస్టుల విషయంలో నిబంధనలన్నీ తు.చ. తప్పకుండా పాటిస్తామని కేవలం 41 శాతం మంది చెప్పారు. ఒక మతం లేదా కులానికి చెందినవారు సహజంగా నేరగాళ్లన్న భావన నిలువెల్లా పాతుకుపోయింది. ఇలాంటివారి విషయంలో ఇక నిబంధనలేం పాటిస్తారు? ఈ నేపథ్యంలో తాజా తీర్పు ఒక ఊరట. నిజానికి సుప్రీంకోర్టు ఇలా చెప్పటం మొదటి సారేమీ కాదు. గత ఫిబ్రవరిలో జస్టిస్ అభయ్ ఎస్. ఓకా, జస్టిస్ ఎన్. కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం సైతం విహాన్ కుమార్ కేసులో పోలీసులకు రాజ్యాంగం నిబంధనలను గుర్తు చేయాల్సి వచ్చింది. నిరుడు పంకజ్ బన్సాల్, ప్రబీర్ పురకాయస్థల కేసుల్లోనూ సుప్రీంకోర్టు ధర్మాసనాలు ఈ సంగతే చెప్పాయి. అరెస్టులకు సంబంధించి రాజ్యాంగం 22వ అధికరణంలోని



నిబంధనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. ఏకపక్ష అరెస్టు లేదా నిర్బంధం నుంచి పౌరులకు రక్షణనిస్తున్నాయి. మేజిస్ట్రేట్ దగ్గర హాజరుపరచటానికి ముందే అరెస్టుకు దారితీసిన కారణాలేమిటో నిందితులకు తెలియాలనీ, న్యాయవాదిని నియమించుకుని సమర్థించుకునే అవకాశం ఉండాలనీ, బెయిల్ కోరవచ్చనీ ఆ అధికరణం చెబుతోంది. గతంలో సీఆర్‌పీసీ (ఇప్పుడు బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 57, అరెస్టయినవారిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలని నిర్దేశిస్తోంది. కానీ 22వ అధికరణానికి అనుగుణమైన చట్టాలు కొరవడటం పోలీసుల ఇష్టారాజ్యానికి దారితీస్తోంది. మన దేశంలో అరెస్టు చేయటానికి 'సహేతుకమైన అనుమానం' ఉంటే సరిపోతుంది. అమెరికాలో 'సంభావ్యమైన కారణం' చూపాలి. ఈ వ్యత్యాసం వల్లే అక్రమ అరెస్టులు రివాజవుతున్నాయి. ఫలితంగా 'చట్టం నిర్దేశించిన విధానంలో తప్ప పౌరుల జీవితాన్నీ, వారి వ్యక్తిగత స్వేచ్ఛనూ హరించ రాద'ని చెప్పే రాజ్యాంగంలోని 21వ అధికరణం కూడా ఉల్లంఘనకు గురవుతోంది. అక్రమ అరెస్టు ఆ వ్యక్తిపైన మాత్రమేకాక అతనితో సంబంధం ఉన్న వారందరిపైనా ప్రభావం చూపుతుందనీ, వారి మానసిక సమతౌల్యాన్నీ, సామాజిక సంక్షేమాన్నీ దెబ్బతీస్తుందనీ సుప్రీంకోర్టు చేసిన తాజా హెచ్చరిక పాలకులకు కనువిప్పు కావాలి. నేరాలు పెరిగాయనో, చట్టాలంటే భయం లేకుండా పోయిందనో పోలీసులు చట్ట బాహ్యతను ఆశ్రయించటం నీతిమాలినతనం. పాలకులు దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించకూడదు.

# యుద్ధ వీరుని చేతికే ఆయుధం

'మహారాజా..! నూరు మాయోపవేషాలతోనైనా జనుల దృష్టి మరల్చవలెను. శత్రువు లోభి అయితే ఆశ చూపి వశం చేసుకోవలెను. సమ బలుడైతే నిందలు మోపో.. మోసం చేసో కడతేర్చవలెను' అని సలహాలు ఇస్తాడు కణికుడు. మహాభారతంలో రాజ ధర్మానికి కూటనీతి జోడించిన కుటిలుడే ఈ కణికుడు. ధృతరాష్ట్రునికి సలహాదారుడు. ద్వాపరయుగంలోనే దుర్మార్గ రాజకీయాలకు ఆద్యుడు.కేకే సర్వే అయితే టీఆర్ఎస్‌కు 55.2 శాతం ఓటు షేర్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ 37.8 వద్ద ఆగిపోయింది. రెండు పార్టీల మధ్య 17.5 శాతం ఓట్లు తేడా ఉన్నదని విశ్లేషించింది. చాణక్య, బిలియన్ కనెక్ట్ మైనారిటీ, వోటా మీడియా హౌజ్, పీపుల్స్ ఇన్‌సైట్, కోడ్‌మో కనెక్టింగ్ తదితర సర్వేలలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనను ప్రజలు సంపూర్ణంగా ఆమోదించారు. ప్రముఖ తెలుగు మీడియా హౌజ్‌లు చేసిన సర్వేలలో తమ జీవితాల్లో వెలుగులు పూయించి, బిడ్డల భవిష్యత్తుకు కొండంత భరోసా ఇచ్చిన కేసీఆర్ హయాంను పదే పదే తలచుకుంటున్నారు. ఇప్పుడున్నది కలియుగం. కాలమానం ఎట్లున్నా చలనశీలనమే దాని ధర్మం. కాలగతిలో సర్వం అంతర్ధానమైపోయినా.. కణిక నీతి ఒకటే అప్‌డేటెడ్ వెర్షన్‌తో రాజకీయాల్లోకి చొరబడుతూనే ఉన్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లయితున్నది. 'ఈ రెండేండ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది?' సమాధానం చెప్పమని చాట్ బాట్ గ్రోక్ ఐని గోకిన. ఎందుకంటే ఈ మధ్య ఎవరికి, ఏ డౌటనుమానం వచ్చినా జనం ముందుగా గ్రోక్ ఐనే గోకుతున్నరు. నీ సవాల్‌కు నిర్దిష్టమైన జవాబు నా దగ్గర లేదని గ్రోక్ ఐ నోరెళ్లబెట్టింది. కానీ , జూబ్లీహిల్స్ రహీంబాయ్ నోరు తెరిచిండు. 'దో సాల్ సే చల్వా కాంగ్రెస్ కే జూటాబాదీ'. టకున ప్రతిస్పందించిండు. నాణేనికి మరో కోణం ఉంటుంది. కొలువు కూటం మీదకి వచ్చిన పాలకులు ఇచ్చిన హామీలు కాలగమనంలో ఆసాంతం మృగ్యమవుతున్నయని అనుకున్నప్పుడు, ప్రజలు తమ ఆశలు, ఆకాంక్షలను మరింత బలంగా ప్రకటించే ప్రయత్నం చేస్తారు. అదీ విఫలమై.. అంతిమంగా జన సామాన్య విన్నపాలకు విలువ లేదని అంచనాకు వచ్చినప్పుడు కొలువు పీఠం కాళ్లు విరిచి అవతల పారేయాలనుకుంటారు. అదునుకు దొరికే ఆయుధం కోసం వేచి ఉంటారు. ఆ ఎదురుచూపుల్లో గుండెలు రగులుతాయి. సంఘర్షణలో అగ్గి రవ్వలు ఉధృతమవుతాయి. ఒత్తిడికి ఆయుధం మరింత పదునెకుతుంది. నిజానికి తెలంగాణ ప్రజల మానసిక పరిస్థితి ఇదే. ఒక్క అవకాశం అని నిట్టనిలువునా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద సాధ్యమైనంత వేగంగా వేటుకు సిద్ధమై ఉన్నారు. అటువంటి సందర్భం జూబ్లీహిల్స్ ఓటర్లకు వచ్చింది. మహిళలకు నెల నెలా రూ.2500 ఇస్తామన్నారు. ఆడబిడ్డల పెళ్లికి తులం బంగారం. వనితలకు సూటీలు, నిరుద్యోగులకు భృతి, అవ్వాతాతలకు రూ.4 వేల పింఛన్ అని రేవంత్ రెడ్డి ఓ పక, భట్టి విక్రమార ఇంకోపక సంతకం పెట్టి హామీ పత్రం ఇచ్చింర్రు. అదే అసలు సిసలైన బాండ్ పేపర్ అనుకొమ్మని నమ్మబలికింర్రు. జనం నిజమని నమ్మింర్రు. పాడి బర్రె తీరు కేసీఆర్‌ను కాదనుకొని కాంగ్రెస్‌కు ఓటేసింర్రు. రేవంత్ అధికారంలోకి వచ్చి 23 నెలలు అవుతున్నది. తులం బంగారం లేదు, తూటు గవ్వలేదు. ఆఖరికి ఇంటి ముందు పేరుకపోయిన మురికి మోరి, ఇంటి వెనక నిండిన చెత్తకుండీని శుభ్రం చేయించే సత్తా కూడా లేని నిత్య దరిద్రం. కనీసం కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా కొనసాగించలేని నిస్సహాయ పాలన. రెండేండ్లుగా చూసీ చూసీ జనం విసిగిపోయారు. కేసీఆర్ హయాంలో వ్యాపారవేత్తల కలల ప్రపంచం హైదరాబాద్. ఒక నిమిషం కూడా అంతరాయం లేని విద్యుత్ ఐలాండ్. నలుదికుల నుంచి నాలుగు పవర్ స్టేషన్‌లతో ప్రతిష్టాత్మక విద్యుత్ వ్యవస్థ. కనీసం తన సభలోనైనా విద్యుత్తు అంతరాయం లేకుండా చూసుకోలేని దౌర్భాగ్యం ఇప్పటి పాలకులది. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వాటికన్ సిటీతో పోటీ. మూసీకే మిషన్లు పెట్టి మురికిని కడిగేసిన సుపరిపాలన కేసీఆర్‌ది. గ్రేటర్



హైదరాబాద్ వ్యాప్తంగా దాదాపు 8500 స్వచ్ఛ ఆటో టిప్పర్లతో రోజుకు 7.5 వేల టన్నుల చెత్తను ఎత్తిపోశారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ కట్టి, పది లక్షల సీసీ కెమెరాలతో పర్యవేక్షిస్తే.. హైదరాబాద్ మహా నగరం ప్రపంచంలోనే అత్యంత సురక్షిత నగరంగా నిలబడ్డది. ఇవాళ కమాండ్ సెంటర్ ఉంది కానీ, దాని మీద పోలీస్ కమాండ్ లేదు. సీసీ కెమెరాలను పక్కకు తోసి రేవంత్‌రెడ్డి తెరమీదికి వచ్చారు. మసక బారిన చీకట్లో హంతక ముఠాలు చొరబడ్డాయి. నడిరోడ్డు మీదనే కత్తులు కోలాటం చేస్తున్నాయి. పట్టపగలు హత్యలు జరుగుతున్నాయి. నేరగాళ్లు వ్యాపారుల కణతలకు తుపాకులు పెట్టి డబ్బు వసూలు చేస్తున్నారు. ఇండ్ల మీద పడి దొంగలు దోచుకుంటున్నారు. తమ మనోఫలకం మీద పైలంగా దాచుకున్న కేసీఆర్ పదేండ్ల అభివృద్ధిని, ఇప్పుడు కండ్లారా చూస్తున్న ఈ రెండేండ్ల విధ్వంసాన్ని జనులు సరిపోల్చి చూస్తున్నారు. రెండు ప్రభుత్వాల తీరును బేరీజు వేసుకున్నారు. ఎకడ పోగొట్టుకున్నారో తేల్చుకున్నారు. పోగొట్టుకున్న చోటనే వెతుకోవాలని నిర్ధారించుకున్న రు. అందుకే బీఆర్ఎస్ సభ పెడితే జనం పోటెత్తుతున్నారు. కేటీఆర్ గొంతువిప్పితే చప్పట్లు చరుస్తున్నారు. ఆయన అడుగులు వేస్తే జనం చెయ్యెత్తి జై కొడుతున్నారు. జై కేసీఆర్ అని నినదిస్తున్నారు. జూబ్లీహిల్స్ బస్తీలలో ఎక్కడ చూ సినా కనిపిస్తున్న యథార్థ దృశ్యాలివి. జనాభిమానాన్ని అంచనా వేయడానికి కష్టపడి సర్వే లు కూడా చేయనవసరం లేదు. జూబ్లీహిల్స్ బస్తీల పొంటి అకడకడా జనంతో ముచ్చటిస్తే చాలు నాడి తెలిసిపోతున్నది. పేదవర్గాల ప్రజలు కేసీఆర్ వెనుక సమీకృతమై ఉన్న సదృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. రెండేండ్ల విధ్వంసంతో దుంప నాశనమైన సగటు ప్రజా జీవనం నిలువుటద్దంలో బయల్పడుతున్నది. ఇటీవలి కాలంలో ఒక డజన్‌కు పైగా స్వతంత్ర సర్వేలు, ప్రైవేటు, ప్రభుత్వ సర్వేలు బయటకు వచ్చాయి. ప్రతి సర్వే కూడా కారుదే జోరని విశ్లేషించింది. పురుష ఓటర్లను మించిన ఆధిక్యత మహిళా ఓటర్లలో కనిపించింది. మహిళా ఓటర్ల కంటే మైనార్టీలది ఆధిపత్యమని అన్ని సర్వేల్లోనూ వ్యక్తమైంది. కేకే సర్వే అయితే టీఆర్ఎస్‌కు 55.2 శాతం ఓటు షేర్ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ 37.8 వద్ద ఆగిపోయింది. రెండు పార్టీల మధ్య 17.5 శాతం ఓట్లు తేడా ఉన్నదని విశ్లేషించింది. చాణక్య, బిలియన్ కనెక్ట్ మైనారిటీ, వోటా మీడియా హౌజ్, పీపుల్స్ ఇన్‌సైట్, కోడ్‌మో కనెక్టింగ్ తదితర సర్వేలలో బీఆర్ఎస్ పదేండ్ల పాలనను ప్రజలు సంపూర్ణంగా ఆమోదించారు. ప్రముఖ తెలుగు మీడియా హౌజ్‌లు చేసిన సర్వేలలో తమ జీవితాల్లో వెలుగులు పూయించి, బిడ్డల భవిష్యత్తుకు కొండంత భరోసా ఇచ్చిన కేసీఆర్ హయాంను పదే పదే తలచుకుంటున్నారు. యుద్ధ ఫలితం తనకు వ్యతిరేకమని కాంగ్రెస్‌కు తేలిపోయింది. దాంతో కణిక నీతి అప్‌డేటెడ్ వెర్షన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం జనంలోకి చొప్పించింది. ఆరు గ్యారెంటీల మాదిరి మాయ చేసి మభ్యపెట్ట చూస్తున్నది. తొలుత బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కన్నీళ్లను ఎగతాళి చేశారు. ఆమె బిడ్డలపై పోలీసులను ప్రయోగించి భయపెట్ట చూశారు. నామినేషన్ పత్రాలు చెల్లకుండా చేయడానికి సర్వశక్తులొడ్డారు. అవి అసాధ్యం కావడంతో అజారుద్దీన్‌ను తెరమీదికి తెచ్చారు. మంత్రి పదవి ఇచ్చారు. మైనారిటీ సంక్షేమం కోసమే మంత్రి పదవి అని నమ్మబలికారు. కాంగ్రెస్‌తోనే ముస్లింలకు ఇజ్జత్ అన్నారు. అవీ తేలిపోయాయి. మరో ప్రయత్నంగా మాగంటి గోపీనాథ్ కుటుంబం మీద పడ్డరు. ఆయన వృద్ధ తల్లిని రోడ్డుమీదకి తీసుకొచ్చింర్రు. కొడుకు మరణంలో దోషం ఉందని గాంధీ భవన్ నుంచి తెచ్చిన స్క్రిప్ట్ చదివించింర్రు. మభ్యపెట్టి కుటుంబాలను విడగొట్టే సామాజిక కేళిలో కాంగ్రెస్‌ది ఆరితేరిన చెయ్యే. కానీ, కాంగ్రెస్ వేస్తున్న ప్రతి కూటపు ఎత్తులను జూబ్లీహిల్స్ బహుజన ఓటర్లు, మైనారిటీ ప్రజలు పసిగట్టింర్రు. యుద్ధ భీరుని చేతి కత్తి గుంజుకొని యుద్ధం చేసే వీరునికే అందించాలనే ఆలోచనకు వచ్చింర్రు. నవంబర్ 11 మోకా కోసం ఎదు రుచూస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వెయ్యాలని సిద్ధమైంర్రు. సారు.. కారు.. మళ్లీ జోరు.. అని నినదిస్తున్నరు.

## లైలా మజ్నూ నుంచి మలయ్ సినిమా పితామహుడి వరకు.. దర్శకుడు బి.ఎస్. రాజ్‌హన్స్ ప్రయాణం

హైదరాబాద్‌ను సింగపూర్ చేస్తాం, తెలుగు సినిమా రంగాన్ని హాలీవుడ్ స్థాయికి తీసుకెళ్తాం... సినిమా హబ్‌గా మారుస్తాం లాంటి మాటలు అనేక సంవత్సరాలుగా వింటూనే ఉన్నాం. కానీ జరిగింది తక్కువ. కానీ ఎప్పుడో దశాబ్దాల క్రితమే పంజాబీ సిక్కు దర్శకుడు బి.ఎస్. రాజ్‌హన్స్ భారతదేశానికి ఆవల 'మలయ్' భాషా సినిమాకు పునాదులు వేశాడు.

శతాబ్దం ముందే తెరపై జీవం భారతీయ సినిమా పూర్వగాథ

నిజానికి దక్షిణాసియా సినీ చరిత్రలో వివిధ భాషా సినిమాల నడుమ ఒక సేతువుగా నిలిచాడు. మన భారతీయ సినీ రంగ చరిత్రలో అనేక మంది దర్శకులు ఉన్నారు. కానీ మన దేశ సరిహద్దులను దాటి, విదేశీ సంస్కృతుల్లో కలిసిపోయి కొత్త సినీ మార్గాలు చూపినవారు చాలా అరుదు. అటువంటి వారిలో బల్బీర్ సింగ్ రాజ్‌హన్స్ ప్రధానమయిన వాడు.

- స్త్రీ స్వేచ్ఛపై పరదా తొలగించిన చిత్రం..

అరబ్ ప్రేమకథను చూపిస్తూ..

బల్బీర్ సింగ్ రాజ్‌హన్స్ యువకుడిగా ఉన్నప్పుడే ఆయనకు నాటకం, సంగీతం, సినిమాల మీద ఆసక్తి ఎక్కువగా ఉండేది. భారతదేశ సినిమా రంగంలో పెద్దగా పేరు లేక పోయినా, మొదట ఆయన సృజనాత్మక దృష్టి, సాంకేతిక పరిజ్ఞానం సింగపూర్ నిర్మాత రాయ్ బహదూర్ సేథ్ హుర్దత్‌రాయ్ మోతీలాల్ చమ్రియా దృష్టిని ఆకర్షించింది. 1930ల ప్రారంభంలో చమ్రియా, అరబ్ ప్రేమకథ 'లైలా మజ్నూ' ఆధారంగా తీసిన హిందీ సినిమాను సింగపూర్‌లో ప్రదర్శించారు. ఆ సినిమా విజయం చూసిన అతనికి అదే కథను మలయా భాషలో తీసే ఆలోచన వచ్చింది. ఆ బాధ్యతను రాయ్ బహదూర్ సేథ్ హుర్దత్‌రాయ్ మోతీలాల్ చమ్రియా బి.ఎస్. రాజ్‌హన్స్‌కు అప్పగించారు. రాజ్‌హన్స్ రాంగూన్ నుండి



సింగపూర్‌కు వచ్చి 1933లో సినిమా పనిని ప్రారంభించారు. ఈయన ఈ సినిమాను మలయా ప్రేక్షకుల ఆసక్తికి తగ్గట్టు సినిమా రూపొందాలని ఆలోచన చేశాడు. కథలోని అరబ్ నేపథ్యాన్ని కాపాడాలి. అదే ప్రధాన లక్ష్యం అయింది. అప్పుడు స్థానిక రాజ కుటుంబాలకు చెందిన నాటక, సంగీత రంగాల్లోని ప్రతిభావంతులను నటులుగా ఎంపిక చేశారు. సింగపూర్‌లోనే చిత్రీకరించిన ఈ సినిమాకు అరబ్ ఈజిప్షియన్ సంగీతం, నృత్యాలను జోడించి విశిష్టమైన సాంస్కృతిక సమ్మేళనాన్ని సినిమాలో సృష్టించారు.

నువ్వు ముస్లిం మియావా? - మౌమితా ఆలం

లైలా మజ్నూ.. ప్రేక్షకుల నీరాజనం

1934 మార్చిలో లైలా మజ్నూ విడుదలైంది. అది సింగపూర్‌లో రూపొందిన మొట్టమొదటి మలయా భాషా టాకీ. అదొక చరిత్ర. ఆ సినిమా అల్‌హాంబ్రా సినిమా హాల్లో జరిగిన ప్రదర్శనలు హౌస్‌ఫుల్. ఈ సినిమా విజయం మలయా ద్వీపకల్పంలో సినీ సంస్కృతికి నూతన ఆరంభాన్ని ఇచ్చింది. అయితే 1940ల్లో సింగపూర్‌పై జపాన్ దురాక్రమణ జరిగినప్పుడు స్థానిక చిత్ర నిర్మాణం నిషేధించబడింది. లైలా మజ్నూ యొక్క ఏకైక కాపీ కూడా ఆ సమయంలో నాశనం అయింది. బి.ఎస్. రాజ్‌హన్స్ తీస్తున్న మెనంతు దుర్హకా (అవిశ్వాసి అల్లుడు) సినిమా యుద్ధపరిణామాల వల్ల ఆగిపోయి, యుద్ధం ముగిసిన తరువాత 1946లో పూర్తయింది. ఈ చిత్రం ఆయనకు యుద్ధానంతర సినీ పునరాగమనానికి నాంది అయింది.

వైద్య చరిత్ర గతిని మార్చిన ఎక్స్ రే

మలయ్ సినిమా స్వర్ణయుగం

యుద్ధం ముగిసిన తర్వాత రాజ్‌హన్స్ రూపొందించిన సెరువాన్ మెర్దేకా (అంటే "స్వాతంత్ర్య పిలుపు") మలయా, చైనీస్ నటులతో కలిసి తీసిన అరుదైన చిత్రం. ఇది జపాన్ ఆక్రమణకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడిన యువ మలయా, చైనీస్ పౌరుల గాథ. ఆ సినిమా వాణిజ్య పరంగా అంతగా ఆడకపోయినా, సింగపూర్‌లో ప్రారంభమైన 'మలయ్ సినిమా స్వర్ణయుగం'కు ఇది ఆరంభం పలికిందనే చెప్పాలి. భారతీయ సినిమాలలాగే పాటలు, నృత్యాలు, భావోద్వేగాలతో నిండిన కథలతో ఆయన సినిమాలు రూపొందించడంతో అవన్నీ ప్రత్యేకంగా నిలిచాయి.

మలయాలో తొలి రంగుల చిత్రం..

1953లో ఆయన తీసిన బులోహ్ పెరిందు (మ్యాజిక్ ఫ్లూట్) మలయాలో వచ్చిన మొదటి రంగుల చిత్రం. పర్లిస్ ప్రాంతంలోని ప్రకృతి సహజ సౌందర్యంలో చిత్రీకరించి, గెవా కలర్ టెక్నాలజీతో తీసిన ఈ సినిమా రంగులు, వేషాలు, పాటలు, సాంప్రదాయ నృత్యాలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. అప్పుడు ది సండే స్టాండర్డ్ పత్రిక బి.ఎస్. రాజ్‌హన్స్‌ను ప్రశంసిస్తూ 'భారతదేశం విడిచి విదేశాల్లో పేరు సంపాదించాలనే అతని కల నెరవేరింది' అని రాసింది. ఆయన తీసిన ముఖ్య సినిమాల విషయానికి వస్తే తొలి మలయ్ భాషా టాకీ లైలా మజ్నూ (1934), మెనంతు దుర్హకా (1946),సెరువాన్ మెర్దేకా, సింగపూరా ది వక్తు మలం, చింతా, బులోహ్ పెరిందు

విజేత

## ఘనంగా జరిగిన మద్దిబోయిన వెంకటేష్ 8 వ వర్ధంతి.కార్యక్రమాలు




చిలకలూరిపేట **(అక్షర విజేత) :** తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జ్ మద్దిబోయిన శివ తనయుడు మద్దిబోయిన వెంకటేష్ 8 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది... ముందుగా మదర్ థెరీసా విగ్రహానికి పూలమాలవేసి మద్దిబోయిన వెంకటేష్ 8వ వర్ధంతి సందర్భంగా ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి అనంతరం 2000 మంది నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ చేసి పండ్లు మజ్జిగ పంపిణీ చేసి 2000 మందికి అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది.... మాజీ జెడిసిసి చైర్మన్ మనం వెంకటేశ్వర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నెల్లూరు సదాశివరావు ఆర్కే హాస్పిటల్ అధినేత ప్రముఖ రామకృష్ణ ప్రముఖ ఆడిటర్ ప్రసాద్ చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.. మద్దిబోయిన వెంకటేష్ మరణించటం తెలుగుదేశం పార్టీకి ఎంతో తీరని లోటు వారి కుటుంబానికి ఎన్నటికీ న్యాయం చేయలేని రోజు ఎదిగిన కొడుకు మరణిస్తే ఆ బాధ ఆ కుటుంబం పడే నరక వేదన మాటల్లో చెప్పలేం... ఈరోజు ఇంత గొప్పగా కార్యక్రమాలు చేయటం ఆ బిడ్డని తలుచుకుంటూ వారి స్నేహితులు బంధువులు ఒక చోటికి వచ్చి కలుసుకోవటం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది మద్దిబోయిన శివ తెలుగుదేశం పార్టీకి ఎన్నో రకాల సేవలు అందించి స్థిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి అంటూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడారు... ఈరోజు మద్దిబోయిన వెంకటేష్ కి ఘన నివాళులర్పించి అన్నదాన దుప్పట్లు, పళ్ళు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జనసేన బిజెపి వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పలువురు పెద్దలు తదితరులు పాల్గొన్నారు....

## మీసాల సూరమ్మ భౌతికకాయానికి జనసేన యువ నాయకుల నివాళులు




చిలకలూరిపేట **(అక్షర విజేత) :** పట్టణంలోని 26వ వార్డుకు చెందిన దివంగత మీసాల సూరమ్మ (80) భౌతిక కాయానికి జనసేన యువ నాయకులు నివాళులర్పించారు. జనసేన మండలం నాయకులు, యువ నేత మండలనేని చరణ్ తేజ సూరమ్మ నివాసానికి వెళ్లి, వారి పార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, చరణ్ తేజ సూరమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి నేని చరణ్ తేజతో పాటు జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్, నాయకులు మునీర్ హాసన్ సూర్య, 26వ వార్డు వీర మహిళా నాయకురాలు సి.కె. హాసీనా షర్మిల మరియు ఇతర 26వ వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## బాలుడి వైద్యం కోసం మరో రూ.2 లక్షలు అవసరం.. దాతల సహాయం కోరుతున్న కుటుంబం..




మర్రిపాడు/నెల్లూరు బ్యూరో **(అక్షర విజేత) :** : మర్రిపాడు మండలం చిన్నమాచనూరు పంచాయతీ పరిధిలోని కదిరినేనిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన షేక్ తోహిద్ అనే బాలుడి చేతిలో తారాజువ్వ పేలి తీవ్రంగా గాయపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే గ్రామంలోని బాలుడు ఆకాశ సువ్వ వెలిగించే క్రమంలో అది ఆకస్మికంగా చేతిలోనే పేలిపోయింది. దీంతో అతని చేతి మొత్తం కాలిపోయి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు తోహిద్‌ను నెల్లూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడే చికిత్స పొందుతున్నాడు. ఇప్పటివరకు వైద్యానికి సుమారు రూ.2 లక్షలు ఖర్చయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. వైద్యుల ప్రకారం, ఇన్ఫెక్షన్ రాకుండా ఉండేందుకు ఆపరేషన్ అవసరమని, దానికి ఇంకా 2 లక్షలు కావాల్సి వస్తుందని చెప్పారు. పేద కుటుంబానికి అంత మొత్తం సమకూర్చే స్థోమత లేకపోవడంతో, దాతల సహాయం కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. బాధిత చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు దాతలు ముందుకు రావాలని కోరుతున్నారు. సహాయం చేయదలచినవారు 8897794623 నంబర్ ద్వారా సంప్రదించాలని వారు కోరారు.

## రమ్యప్రియను అభినందించిన మాజీమంత్రి యనమల....



కోటనందూరు **(అక్షర విజేత) :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం విద్యార్థి దశ నుంచే చట్ట సభలపై అవగాహన కల్పించుకోవల్సిన అవసరం ఉందని శాసనసభ మాజీ స్పీకర్ యనమల రామకృష్ణుడు అన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం మరియు సాంఘిక శాస్త్ర దినోత్సవం, రాజ్యాంగ సూత్రాల అవగాహనకు నమూనా అసెంబ్లీ నిర్వహణ అభినంద˜నీయమన్న యనమల ఇందుకోసం నియోజకవర్గ స్థాయిలో వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహణను ఆయన స్వాగతించారు. తుని నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రథమ స్థాయిలో నిలిచిన తుని ఎస్సీఎస్ఆర్ఎం మున్సిపల్ హైస్కూల్ (బ్యాంక్ కాలనీ) విద్యార్థిని బోడపాటి రమ్య ప్రియను మాజీ స్పీకర్ యనమల అభినందించారు. ఇవాళ టీడీపీ నేత బోడపాటి అప్పారావు ఆధ్వర్యంలో తేటగుంట క్యాంప్ కార్యాలయంలో యనమలను మర్యాదపూర్వకంగా కలిసిన రమ్య ప్రియను ఆయన ఆశీర్వదించారు ఈకార్యక్రమంలో హెచ్ఎం కె.హేమలత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## చిత్తూరుజిల్లాలో పర్యటించిన మందకృష్ణ మాదిగ

మందకృష్ణ మాదిగను సన్మానించిన ఎం ఎస్ పి మైనార్టీ నాయకులు



రామకుప్పం. **(అక్షర విజేత) :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి పైన జరిగిన దాడిని ఖండిస్తూ నవంబర్ 17 చలో ఢిల్లీ విజయవంతనికై చిత్తూరు జిల్లా సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు భారీ సంఖ్యతోబయలుదేరి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా సమావేశంలో కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఎమ్మార్పీఎస్. ఎం ఎస్ పి నూతనంగా ఎన్నుకున్న ఎం ఎస్ పి. మైనార్టీ మండల కమిటీ నాయకులు భారీ సంఖ్యతో పద్మశ్రీ కృష్ణ మాదిగ తో కలిసి మైనార్టీ సోదరులు గజమాల వేసి శాలవాకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరుజిల్లా ఇంచార్జ్ ధనరాజ్ పల్లి కిషోర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్ మాదిగ, కుప్పం కో ఇన్చార్జ్ పి వెంకటేష్ మాదిగ, పాపన్న మాదిగ, గోవింద మాదిగ, జయప్ప మాదిగ, విజయ్ మాదిగ. యువసేన పలని మాదిగ. ఎం ఎస్ పి మైనార్టీ అధ్యక్షులు నాసిర్ భాష, రియాజ్ భాషా, రిజ్వాన్ భాషా, అలీ భాషా, పిద్దు భాషా, తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ బి.ఆర్. గవాయి పై దాడిని ఖండిస్తూ ఢిల్లీలో మహా ధర్నా

ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ



మంగళగిరి **(అక్షర విజేత) :** భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయి పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నేతృత్వంలో వివిధ సామాజిక, ప్రజాస్వామిక సంస్థలు, నాయకులు ఢిల్లీలో మహా ధర్నా నిర్వహించేందుకు పిలుపునిచ్చారు. శనివారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహా ధర్నాకు సంబంధించిన గోడ ప్రతులను ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆవిష్కరించారు..ఈ మహా ధర్నా నవంబర్ 20న గురువారం ఉదయం 10 గంటలకు జంతర్ మంతర్ వద్ద జరగనుంది. ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ సహా అనేక దళిత, బహుజన సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దేశంలో రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే దిశగా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. న్యాయవ్యవస్థపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి అని, రాజ్యాంగ విలువలను రక్షించడంలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనకు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నా పూర్తిగా శాంతియుతంగా జరుగుతుందని, దేశ రాజ్యాంగ వ్యవస్థ, న్యాయ పరిపాలన పట్ల గౌరవం ఉంచే విధంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ కన్వీనర్, ప్రముఖ హైకోర్టు న్యాయవాది చిలువూరు నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ జూ పార్క్ ఎలుగుబంటి మృతి



గాజువాక, విశాఖపట్నం: **(అక్షర విజేత) :** విశాఖ జూ పార్క్ 12 ఏళ్ల ఆడ ఎలుగుబంటి శనివారం మృతి చెందినట్లు క్యూరేటర్ మంగమ్మ తెలిపారు. కొన్ని రోజులుగా ఎలుగుబంటి అనారోగ్యంతో ఉందన్నారు. నాలుగు రోజులు క్రితం గర్భాశయంలో మిగిలిపోయిన పిండం (మమ్మీ ఫైడ్ ఫీటస్) వల్ల ఏర్పడిన సెప్టిసీమిక్ షాక్ కారణంగా వెటర్నరీ సిబ్బంది వైద్య సేవలు అందించారని, అయినప్పటికీ ఎలుగుబంటి మరణించినట్లు పేర్కొన్నారు.

## 10న పేట గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం



పాయకరావుపేట, **(అక్షర విజేత) :** ఆంధ్రప్రదేశ్ తూర్పు విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్) అనకాపల్లి డివిజన్ పరిధిలో ఎస్ఎస్ఆర్డి పనుల నిర్వహణలో భాగంగా లైన్ క్లియరెన్స్ కోసం పాయకరావుపేట సెక్షన్ పరిధిలో గల శ్రీరాంపురం, నక్కపల్లి మండలం గొడిచెర్ల విద్యుత్ సబ్ స్టేషన్లలో సోమవారం మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్, పాయకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి. లక్ష్మీనారాయణ తెలిపారు. ఆ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న రాజగోపాలపురం, కొత్తూరు, నక్కపల్లి మండలంలోని దేవవరం గ్రామాలకు 10వ తేదీ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలియజేశారు. నాణ్యమైన విద్యుత్ సరఫరాలో భాగంగా గోపాలపురం, దేవవరం గ్రామాల్లో హెచ్ టి, ఎల్టి విద్యుత్తు తీగల బిగింపు సహ కొత్తూరులో ఎల్టి స్తంభం మార్పు తదితర మరమ్మతులు చేయించనున్నందున ఆరోజు ఉదయం 9 నుండి 2 గంటల వరకు 11 కెవి కుమారపురం, పాల్తేరు, 33 కెవి పాయకరావుపేట నుంచి గొడిచర్ల, పాల్మన్ పేట, దేవవరం ఫీడర్ల పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తారని ఏపీఈపీడీసీఎల్ అనకాపల్లి డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.రాజశేఖర్, పాయకరావుపేట సహాయ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైవి. లక్ష్మీనారాయణ తెలిపారు.

## తెలియని వ్యక్తి కాల్ చేసి ఇన్కమ్ టాక్స్ అధికారి అని మోసం.. చిలకలూరిపేటలో కేసు నమోదు..



చిలకలూరిపేట **(అక్షర విజేత) :** చిలకలూరిపేట పట్టణంలోని సి.ఆర్. కాలనీకి చెందిన ఓ వ్యక్తి పసుమర్రు గ్రామంలో టొబాకోస్ గుడౌన్ నిర్వహిస్తున్నాడు. తాజాగా ఆయనకు గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి, తాను గుంటూరు ఇన్కమ్ టాక్స్ కార్యాలయంలో సీనియర్ ఇన్స్పెక్టర్ అని తనను పరిచయం చేసుకున్నాడు. ఫోన్ చేసిన వ్యక్తి మాట్లాడుతూ, బాధితుని ఇన్కమ్ టాక్స్ రిటర్న్‌లో తేడాలు ఉన్నాయని, అతని బుక్స్ సిద్ధం చేసుకోవాలని సూచించాడు. అదేవిధంగా, పరిశీలనకు వస్తామని, ఫైళ్ళు సరిగా లేకపోతే వాటిని సీజ్ చేస్తామని హెచ్చరించాడు. అనంతరం, పోలీసులు రాకుండా ఉండాలంటే 15 వేల రూపాయలు ఫోన్ పే ద్వారా చెల్లించాలని డిమాండ్ చేశాడు. భయపడ్డ బాధితుడు ఆ మొత్తాన్ని పంపించడంతో మోసానికి గురయ్యాడు. ఈ ఘటనపై బాధితుడు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, రూరల్ ఎస్ఐ జి.అనిల్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ప్రజలకు హెచ్చరికగా తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ అధికారులమని చెప్పి డబ్బులు అడిగితే నమ్మి చెల్లింపులు చేయకుండా, వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు పుట్టిన రోజు వేడుకలు.




చిలకలూరిపేట **(అక్షర విజేత) :** తెలుగుదేశం పార్టీ నియోజవర్గ అధికారప్రతినిధి మురకొండ మల్లిబాబు పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో ఈరోజు ఉదయం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా మురకొండ మల్లిబాబు కేక్ కట్ చేసి టీడీపీ ముఖ్య నాయకులకు తినిపించి ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ మల్లిబాబు పార్టీకి ఎనలేని కృషి చేసి పార్టీ కోసం అన్ని విధాలుగా పాటుపడుతున్నారు అని పార్టీకి నిబద్ధత, క్రమశిక్షణతో చాలా పని చేస్తున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్ , ప్రధాన కార్యదర్శి మాద్దుమాల రవి , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు , ఐటీడీపీ రాష్ట్ర కార్యదర్శి మారెళ్ళ అప్పారావు , టీడీపీ నాయకులు షేక్ కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, అద్దంకి అనిత భాయి, మున్సిపల్ కౌన్సిలర్లు, తదితరులున్నారు.

## అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్

ఐటీ ఆఫీసర్ పేరుతో బెదిరింపులు అర్బన్ సీఐ రమేష్



చిలకలూరిపేట **(అక్షర విజేత) :** చిలకలూరిపేట పట్టణంలోని వివిధ వ్యాపారవేత్తల వివరాలను ఆన్‌లైన్‌లో సేకరించి, తాను ఇన్కమ్ టాక్స్ (ఆదాయపు పన్ను) అధికారిని అంటూ ఫోన్లలో బెదిరింపులకు పాల్పడుతున్న ఓ అంతర్రాష్ట్ర నిందితుడిని చిలకలూరిపేట అర్బన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ముద్దాయిపై ఇప్పటికే ఎనిమిది పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని అర్బన్ సీఐ రమేష్ తెలిపారు. చిలకలూరిపేట అర్బన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిందితుడి పేరు: చదలవాడ తిరుమల రెడ్డి (తండ్రి: శ్రీనివాస రెడ్డి), ఆర్.టి.సి కాలనీ, గుంటూరు పట్టణం. అరెస్ట్: చిలకలూరిపేట పట్టణం, ఏఎంసీ చెక్ పోస్ట్ వద్ద, ది నవంబర్ .8.2025 ఉదయం 11:00 గంటల సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు పూర్వాపరాలు: నిందితుడు తిరుమల రెడ్డి గూగుల్ ద్వారా వ్యాపారస్తుల సెల్ఫోన్ నెంబర్లు, వివరాలు సేకరించేవాడు. అనంతరం వారికి ఫోన్ ేసి, “నేను ఐటీ ఆఫీసర్‌ని, మీపై రైడ్ జరగబోతోంది” అని బెదిరించేవాడు. “మీ ఫైలింగ్ సరిగా లేకపోతే మీ ఆస్తులు సీజ్ చేస్తాము. సెటిల్‌మెంట్ చేసుకోవాలంటే మేము అడిగినంత డబ్బు ఇవ్వాలి” అంటూ భయభ్రాంతులకు గురిచేసి

## ఆధునిక సినీ ప్రపంచానికి సందేశాత్మక చిత్రం రోలుగుంట సూరి

పేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్

సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన కొప్పిశెట్టి వెంకటేష్




నక్కపల్లి, **(అక్షర విజేత) :** సినీ ప్రేక్షకుల ఆదరణ కోసం సందేశాత్మకంగా నిర్మించిన రోలుగుంట సూరి చిత్రం విజయవంతం కావాలని పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండల టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన ఆ చలనచిత్ర బృందంతో కలసి రోలుగుంట సూరి సినిమా పోస్టర్ ను ఆవిష్కరించారు. తపస్వి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్ లో పల్లా అనిల్ కుమార్ దర్శకత్వంలో పల్లా నాగార్జున, ఆద్యా రెడ్డి హీరో హీరోయిన్లుగా వ్యవహరిస్తున్న రోలుగుంట సూరి సినిమాకు పల్లా సౌమ్య చాందిని నిర్మాతగా వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ టిడిపి నేత కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ రోలుగుంట సూరి సినిమా రివ్యూ ఆద్యంతం తిలకించానన్నారు. అనకాపల్లి జిల్లా వాసులు ఈ సినిమాలో అద్భుతంగా నటించారని, విలన్ రోల్ లో నక్కపల్లి మండలం ముకుంద రాజుపేట గ్రామానికి చెందిన చొప్పా ముకుంద శ్రీనివాస్ నటన అద్భుతమని కొనియాడారు. ఎంతో సందేశాత్మకంగా తీసిన ఈ సినిమా అద్భుత విజయం సాధించాలన్న ఆకాంక్షను ఆ వ్యక్తం చేశారు. ఇందులో నటించిన వారంతా భవిష్యత్తులో మంచి నటులుగా ఎదుగుతారన్న ఆశాభావాన్ని నియోజవర్గ టిడిపి కన్వీనర్ వెంకటేష్ వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ తీర్పు మేలుకొలుపు కావాలె

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలు రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రధానంగా రెండేండ్ల రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికల తీర్పు దిక్సూచి కానున్నది. పాలనా వైఫల్యాలు, కుమ్ములాటలు, అనైక్యత, అవినీతి ఆరోపణలు, బుల్డోజర్ కూల్చివేతల నేపథ్యంలో ఈ ఎన్నికలు రాష్ట్ర మంత్రిమండలి భవితవ్యంతో ముడిపడి ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తున్నది. జూబ్లీహిల్స్‌లో మూడు దఫాలు గెలిచి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి, అన్ని వర్గాల మన్ననలు పొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉప ఎన్నికలు వచ్చాయి. సాధారణ పరిస్థితుల్లో ఎమ్మెల్యే చనిపోతే సానుభూతితో ఏకగ్రీవం చేయాలనే వాదన వస్తున్నది. మానవతా దృక్పథం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధి కావడంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. గోపీనాథ్ సేవలకు గుర్తుగా బీఆర్ఎస్ పార్టీ ఆయన సతీమణి సునీతను పోటీలో నిలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిలు ప్రధాన పార్టీల వారు కాగా, ఇతర అభ్యర్థులూ బరిలో ఉన్నారు. హైదరాబాద్‌కు గుండెకాయ: జూబ్లీహిల్స్ హైదరాబాద్‌కు గుండెకాయ వంటిది. సకల సమాహారాల సమ్మేళనంగా ఉన్నది. ఒకవైపు మిద్దెలు, మేడలు. మరోవైపు బస్తీలు, కాలనీలున్నాయి. ప్రముఖుల నివాస ప్రాంతమే కాకుండా సామాన్య ప్రజలకు ఆలవాలంగా నిలుస్తున్నది జూబ్లీహిల్స్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. అందులో భాగంగానే అభివృద్ధిలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపింది. ప్రధానంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రహదారులతో పాటు గల్లీల్లోనూ సిమెంట్ కాంక్రీట్ రోడ్లు వచ్చాయి. ఫ్లై ఓవర్లు, పేదల కోసం రెండు పడక గదులను నిర్మించింది. మెట్రో రైలు వచ్చింది. రూ.900 కోట్లతో ఎయిమ్స్ తరహాలో టిమ్స్ నిర్మాణం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డలో మొదలైంది. దేశంలో తొలిసారిగా బోరబండలో దళితుల కోసం సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఏర్పాటైంది. పార్కుల సుందరీకరణ, మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలతో జూబ్లీహిల్స్ అన్నివిధాలుగా అభివృద్ధి చెందింది. గోపీనాథ్ పనితీరు వల్ల ఆయన మూడుసార్లు అక్కడ గెలిచారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా గోపీనాథ్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ముందునిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపుతో ఈ నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. అయినా, తన పోరాట పంథాతో గోపీనాథ్ ముందుకుసాగారు. ఆయన మరణం తర్వాత ఉప ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆ నియోజకవర్గంపై దృష్టి సారించింది. హడావుడిగా శంకుస్థాపనలు మొదలయ్యాయి. గత రెండేండ్లుగా ఏ మాత్రం పట్టించుకోకపోయినా ఇప్పుడు మాత్రం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు దూరంగా పాలన: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. అభివృద్ధి పూర్తిగా పడకేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలైన దళితబంధు, బీసీ బంధు రద్దయ్యాయి. బతుకమ్మ చీరల పథకాన్ని ఎత్తేసింది. ముస్లింలకు రంజాన్ కానుకలు, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు నిలిపివేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీని గాలికి వదిలేసింది. బీఆర్ఎస్ తెచ్చిన ఆసరా పింఛన్లు మాత్రమే లబ్ధిదారులకు వస్తున్నాయి. వాటిని రెట్టింపు చేస్తామన్న కాంగ్రెస్ హామీ బూటకమైంది. రెండు పడక గదుల ఇండ్లను రద్దు చేసింది. పేదల ఇండ్లను కూల్చివేసేందుకు హైడ్రాను దించింది. ఇందిరమ్మ ఇండ్ల జాడలేదు. జూబ్లీహిల్స్ సహా అన్ని నియోజకవర్గాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి. వాటి పునరుద్ధరణ లేదు. కొత్త రోడ్ల నిర్మాణం జరగడం లేదు. కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు పథకాలను అటకెక్కించింది. మరోవైపు పాలన గతంలో ఎప్పుడూ లేనంత అధ్వాన్నంగా మారింది. కమీషన్లు, లం చాలు, పైరవీలు లేనిదే ఏ పనీకావడం లేదు. అవినీతి నిరోధక శాఖకు చేతినిం డా పని వస్తోంది. ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులు నిలిచిపోయాయి. వారు 20 శాతం కమీషన్ ఇస్తేనే బిల్లులు వస్తాయనే బాధతో ఉన్నారు. పం టలు నష్టపోతే రైతులకు పరిహారం లేదు. రైతుభరోసా లేదు. బోనస్ సరిగా రాలేదు. అంగన్వాడీ లు, ఆశాలు ఇలా అందరూ అసంతృప్తితో ఉన్నా రు. పొరుగు సేవల ఉద్యోగులకు ఏడు నెలలుగా వేతనాలు రావడం లేదు. బీఆర్ఎస్ హయాంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లకు కాంగ్రెస్ ప్రభు త్వం నియామక పత్రాలను పంపిణీ చేయడం తప్ప కొత్తగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఆ పార్టీపై అసంతృప్తితో నిరుద్యోగులు ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయవద్దని ప్రచారం చేస్తున్నారు. మరోవైపు పాలనపరంగా ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య సఖ్యత లేదు. మంత్రి కొండా కూతురు సుస్మిత నేరుగా సీఎంపై, ఆయన సోదరులపై అభియోగాలు, విమర్శలు చేయడం సంచలనమే అయింది. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ఆరోపణలు వస్తే సీఎం రాజీనామా చేసేవారని అన్ని పార్టీల వారంటున్నారు. సీఎం పాలన, సమీక్షలు, సమావేశాలు,

## విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య నరసింహుల పేట మండలం నరసింహుల పేట మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం పెద్ద నాగారం గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నరసింహుల పేట ఏఈ పాండు గారు మాట్లాడుతూ రైతులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు పోల్లు అలాగే కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన, ట్రాన్స్ఫార్మర్లు వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరు మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని విద్యుత్ శాఖ వారు రైతులకు విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు సహకరించగలరని రైతులను కోరారు ఇట్టి కార్యక్రమంలో పాండు, లైన్ ఇన్స్పెక్టర్ మల్సూర్, లైన్ మెన్ లింగయ్య, ఏ ఎల్ ఎం అశోక్ మరియు సిబ్బంది శ్రీను,రమేష్ పాల్గొన్నారు

## మెంతా తుఫాను వల్ల మోకాళ్ళ లోతులో నీటమునిగి కుళ్ళిన పంటలను పరిశీలించిన సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య మరిపెడ మండలం అబ్బాయి పాలెం బోడతండ గ్రామంలో ఇటీవల "మెంథా" తుఫాను వల్ల తీవ్రంగా నష్టపోయిన పంటలను సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, " అన్ని రకాల పంటలను ప్రభుత్వమే.కొనుగోలు చేయాలి. తేమ పేరుతో కటింగ్లు విధించి రైతులను ఇబ్బందులకు గురి చేయకూడదు" అని డిమాండ్ చేశారు. అదే సమయంలో, ప్రభుత్వం కి.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో ఉన్న శ్రద్ధ రైతుల పక్షాన లేకుండా వ్యవసాయ అధికారులు తమ ఆఫీసులకే పరిమితమైపోతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు. రైతుల సమస్యలకు పరిహారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం రైతుల పంటలను కాపాడాలని, తడిసిన ధాన్యాన్ని పత్తి ,మొక్కజొన్న పంటలను ఎవో, ఎఈఓ అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి పంట నష్టాన్ని అంచనా వేసి పేద రైతులను కాపాడాలని లింగన్న స్పష్టం చేశారు. ఈ గుగులోత్ చంద్రు, గుగులోత్ గోంది,బానోత్ బోడి చంద్రయ్య,బోడ వాలి పాల్గొన్నారు.

## బీసీ ఐక్యవేదిక కార్యవర్గ సమావేశంలో నూతన ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్..

### నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ..



శేర్లింగంపల్లి శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది. భవిష్య ప్రణాళిక సమాలోచనలు రాబోవు సంస్థ గత స్థానిక ఎన్నికలు జిహెచ్ఎంసి మున్సిపల్ ఎన్నికల గురించి సుదీర్ఘంగా చర్చించటం జరిగింది అధికారమే అంతిమ లక్ష్యంగా బీసీలు అందరూ ఏకమై ఐకమత్యంతో ఎస్సీ ఎస్టీ మైనార్టీల సహకారంతో బహుజన రాజ్యాధికారం సాధించాలని కార్యవర్గ సమావేశంలో తీర్మానించడం జరిగింది విద్యా ఉద్యోగం ఉపాధి, వైద్యం లక్షలు లక్షల ఖర్చు ఉన్నందున, ఉచిత విద్య ఉచిత వైద్యం కల్పించాలని పేదరిక నిర్మూలనలో భాగంగా రోటి కప్పుడా మఖాన్ ఉపాధి ద్వారా కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది. కార్యవర్గం సమీకరణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కులాల బిసి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బండి రామకృష్ణ గౌడ్ ని నియమించి, నియామక పత్రం ను అధ్యక్షులైన బేరి రామచందర్ యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ తో పాటు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ వనపర్తి జిల్లా గొర్రెల మేకల పెంపకం దారుల అధ్యక్షులు మధు యాదవ్, ప్రధాన కార్యదర్శి బండి రామకృష్ణ గౌడ్, అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డప్పు కొట్టు హరిబాబు, పాములేటి యాదవ్, సినీ ఆర్టిస్ట్ లక్ష్మీనారాయణ యాదవ్ బీసీ కులాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి మండల కేంద్రంలో రైతు పత్తి దగ్ధం 40 లక్షల నష్టం





బెజ్జంకి: : సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో పత్తికి నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు లబోదిబోమంటున్న రైతు. బెజ్జంకి మండల కేంద్రానికి చెందిన దండ వేణి అనిల్ యాదవ్ అనే రైతు ఇంటి వెనకాల నిలువ ఉంచిన పత్తి సుమారు 40 లక్షలు దాక విలువ చేసిన పత్తి కాలిపోవడంతో అనిల్ కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. పత్తి ఆర్పడానికి ఫైర్ ఇంజన్ టైం కు వచ్చినందున కొంచెం . ప్రమాదం తప్పింది. వెంటనే సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దగ్ధమవుతున్న పత్తిని చూసిజి బెజ్జంకి మండల సబ్ ఇన్స్పెక్టర్. సౌజన్య మరియు సిబ్బందితో మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు కానిస్టేబుల్స్ మంటలు ఆర్పడానికి పెద్ద ఎత్తున సహకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సౌజన్య మాట్లాడుతూ పత్తికి నిప్పు అంటించిన వాళ్లను తెలుసుకొని వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## పడమటి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.,

: మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి కొమిరే యాకయ్య నరసింహుల పేట మండలంలోని పడమటి గూడెం గ్రామంలో ముత్యాలమ్మ సెంటర్ నడిగడ్డ ప్రాంగణంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ ఆదేశానుసారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.



## సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి, ఎం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు మీడియా సమావేశం వివరాలు




హైదరాబాద్ : బి ఆర్ ఎస్ గెలిస్తే బి జె పి కి ఉపయోగం జరుగుతుందని, బి జె పి అసలు గెలవ వద్దనేది తమ లక్ష్యమని, జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నిక లో బి జె పి, బిఆర్ రెండు పార్టీలను ఓడించి కాంగ్రెను గెలిపించాలని సి పి ఐ రాష్ట్ర కార్యదర్శి, ఎం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు జూబ్లీహిల్స్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సి పి ఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్ శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి.నరసింహాలతో కలిసి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ బి ఆర్ ఎస్ కు సొంత వ్యూహం లేదని, బి జె పి తో ఘర్షణ ఎందుకనే వైఖరితో బి జె పి కి అనుకూలంగా ముందుకు వెళుతుందని, అందులో భాగంగానే గతంలో కేసులు ఉన్నాయని ఉద్దేశంతో పలు కీలక ఎన్నికల్లో బి జె పి కి అనుకూల వైఖరిని బి ఆర్ ఎస్ తీసుకుందన్నారు. ఇప్పుడు కూడా జూబ్లీహిల్స్ ఎన్నికలో బి ఆర్ ఎస్ అదే వైఖరిని అవలంబిస్తే సైద్ధాంతికంగా బి జె పి కి అవకాశం ఇచ్చినట్లు అవుతుందని, అందుకే బి జె పి ని, దానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న బి ఆర్ ఎస్ ను ఓడించి కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ఒక వేళ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఉంటే ప్రజా సమస్యలపై తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. బి ఆర్ ఎస్ విధానాలు నిలకడగా లేవని, అప్పటికప్పుడు అవసరాన్ని బట్టి మార్చుకుంటున్నారని, లౌకిక విధానం, సామ్రాజ్యవాదం, మతపరమైన తదితర అంశాల విషయంలో బి జె పి కి అనుకూలమైన వైఖరిని బి ఆర్ ఎస్ అవలంభిస్తున్నదన్నారు. శత్రువు శత్రువు మిత్రుడు అనే సూత్రంతో బి జె పి కి అనుకూలంగా, కాంగ్రెస్ వ్యతిరేకంగా బి ఆర్ ఎస్ వ్యవహరిస్తున్నదని ఆయన విమర్శించారు. బి జె పి, బి ఆర్ ఎస్ దోస్తీ ఏమిటో తెలియదు కానీ అంతర్గతంగా రెండు పార్టీల మధ్య ఏదో స్నేహ ఉన్నట్లు కనబడుతున్నదన్నారు. బి జె పి, బి ఆర్ ఎస్ మిత్రులయ్యారని, పైకి పరస్పరం వ్యతిరేకంగా మాట్లాడుతున్నప్పటికీ లోపల మాత్రం రెండు పార్టీలు ఒకటేనన్నారు.

### కుట్రలపై ఆధారపడి అధికారం నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న మోదీ

బిజెపి అనుసరిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాల వల్ల దేశానికి నష్టం జరుగుతున్నదని, మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను, ఓట్ చోరీని తిప్పికొట్టాలని కూనంనేని సాంబశివరావు కేంద్ర ప్రభుత్వ ఓటర్ల ప్రక్షాళన పేరుతో ప్రజల సార్వత్రిక ఓటింగ్ హక్కుకు భంగం కలిగిస్తున్నదని, బి జె పి కి అనుకూలంగా లేని వారికి ఓటు హక్కును తిరస్కరిస్తున్నారని, ఇలాంటి అనేక అంశాలతో కుట్రలపై ఆధారపడి అధికారం నిలబెట్టుకునేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కూడా బిజెపి దానికి అనుకూలంగా వివరిస్తున్న బిఆర్ ను ఓడించాలని ప్రజలను కోరారు.

### మోదీ వైఖరి గర్హనీయం

పాకిస్థాన్ భారత్ యుద్ధాన్ని తామే ఆపామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పదేపదే చెబుతున్నప్పటికీ భారత ప్రధాని మోదీ దానిని ఖండించకపోవడమే కాకుండా కనీసం స్పందించకపోవడం గర్హనీయమని కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశ విధానాలను ప్రభావితం చేస్తున్న ట్రంప్ ప్రకటనలతో తమకు సంబంధం లేదని ఎందుకు చెప్పడం లేదని, అమెరికా విధిస్తున్న టారిఫ్ వ్యతిరేకంగా మోడీ ఒక్క మాట కూడా ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ప్రశ్నించారు. అమెరికా ట్రంప్ కు వ్యతిరేకంగా మాట్లాడకపోవడం వ్యూహాత్మక ఎత్తుగడ అని బిజెపి ప్రచారం చేస్తుందని, అసలు ఆ ఎత్తుడగ ఏమిటో వెల్లడించాలని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ మౌనం వహిస్తూ గతంలో భారత్ ఏర్పాటు చేసుకున్న విదేశాంగ విధానాలను, సాంప్రదాయాలను, పద్ధతులను మంటగలుపుతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ మోదీ మాట్లాడకపోవడం అన్యాయమన్నారు. మరోవైపు అమెరికాలో భారత విద్యార్థుల భవిష్యత్తును ట్రంప్ ఆగమాగం చేస్తున్నారని, అక్రమ వలసల పేరుతో భారతీయులకు బేడీలు వేసి పంపి అవమానించినా మోదీ మాట్లాడడం లేదని విమర్శించారు. న్యూయార్కులో మమ్మాదను ఓడించాలని ట్రంప్ పాటు బిల్ క్లింటన్ లాంటి వారు కూడా ప్రయత్నించినప్పటికీ, జాతి అహంకారానికి, దేశ, ప్రాంతీయ అహంకారానికి వ్యతిరేకంగా మమ్మాద గెలవడం ద్వారా మంచిని గెలిపిస్తారని అక్కడి ప్రజలు రుజువు చేశారన్నారు.

### కమ్యూనిస్టుల ప్రాధాన్యత పెరుగుతున్నది

దేశంలో,ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాధాన్యత నిత్యం పెరుగుతున్నదని, నేపాల్ లో 11 కమ్యూనిస్టు పార్టీలు ఒకటయ్యాయని, ఇది భారత్ మంచి సంకేతమని, భారతదేశంలో కూడా అలాంటి పరిస్థితి రావాలని కోరుకుంటున్నామని కూనంనేని సాంబశివరావు అన్నారు. శ్రీలంకలో కూడా ప్రజలు వామపక్షాల వైపు ఉన్నారు ప్రపంచవ్యాప్తంగా వామపక్ష కమ్యూనిస్టు జండాలు ఎగురుతున్నాయి.

### మావోయిస్టులకు విజ్ఞప్తి

"కొంతమంది మావోయిస్టులు మంచి ఉద్దేశంతో లొంగిపోతున్నారు. ఇది మంచి సమయం. ఇప్పటికీ మావోయిస్టుల పట్ల ప్రజల కు అభిమానం ఉంది. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నిర్వహించిన కమ్యూనిస్టు పార్టీ, అనంతరం పునర్ విమర్శ చేసుకుని సాయుధ పోరాటాన్ని విరమించింది. అనంతరం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కమ్యూనిస్టులను అత్యంత భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించారు. మావోయిస్టులు కూడా మంచి ఆలోచన చేసి సాయుధ పోరాటాన్ని విరమించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మావోయిస్టుల త్యాగాలు వృధా కావద్దు. అందరం కలుద్దాం. అందరం కలిస్తే దేశానికి మంచి జరుగుతుంది" అని కూనంనేని సాంబశివరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల గొంతు నులుముతున్నదని, కొంతమంది లొంగిపోతున్నారన్నారు. 2026 మార్చి నాటికి మావోయిస్టు లేకుండా చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షా ప్రకటించారని, కానీ కమ్యూనిజాన్ని రూపుమాపడం ఆయన తరం కాదని స్పష్టం చేశారు.

## ప్రజాసమస్యలపై సామాజిక స్పృహ, చైతన్యం కలిగించే కళారూపాలను రూపొందించాలి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు



హైదరాబాద్ : సిపిఐ వందేళ్ల చరిత్రను చాటిచెప్పడంతో పాటు ప్రజాసమస్యలపై సామాజిక స్పృహ, చైతన్యం కలిగించే కళారూపాలను రూపొందించాలని పలువురు సిపిఐ నేతలు అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కళారూపాలు ఉండాలని, సిపిఐ వందేళ్ల చరిత్రను కళాకారుల ఆటలు, పాటలలో ప్రతిబింబించాలన్నారు. అరసం, తెలంగాణ ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి కవులు, కళాకారుల వర్క్ షాప్ శనివారం హైదరాబాద్ మఖ్దూంభవన్ రాజ్ బహదూర్ గౌర్ విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమైంది. వర్క్ షాప్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధులుగా ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకట రెడ్డి పాల్గొన్నారు. కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తూ అసాధారణమైన సిపిఐ వందేళ్ల చరిత్రలోని ఆటుపోట్లు, ఒడుదుడుకులను, విజయాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. మరోవైపు ప్రజల సమస్యలు, బాధలు, ఆవేదనలను కళాకారులు రచయితలు కళారూపాలుగా మలచడం ద్వారా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సినీ తదితర రంగాలలో ప్రముఖులు ప్రజానాట్యమండలి, అరసంలో అక్షరాలు దిదినవారేనని గుర్తు చేశారు. సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ ప్రజా చైతన్యానికి కళలే ఊపిరి అని, కళారూపాలలో అనునిత్యం నూతనత్వం ఉండాలని సూచించారు. చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ దేశంలో, సమాజంలో మారుతున్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితులును ఆకలింపు చేసుకుని కళారూపాలను రూపొందించాలన్నారు. డ్రగ్స్, గంజాయ్, మద్యం అంశాలతో పాటు సామాజిక రుగ్మతల నిర్మూళనకు కళాకారులు, రచయితలు తమ వంతు కృషి చేయాలన్నారు. ఒగ్గు కథలు, గేయాలు, నాటికలకు ఇంకా ప్రజలలో ఆదరణ ఉందని, వాటి ద్వారా ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో అరసం అధ్యక్షులు పల్లేరు వీరాస్వామి, ప్రధాన కార్యదర్శి రాపోలు సుదర్శన్, ప్రజానాట్యమండలి అధ్యక్షులు కె.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ్ తదిలరుతు ప్రసంగించారు.

## గన్నేరువరం మండల కేంద్రంలో లారీ ఆగడంతో ఉక్కిరిబిక్కిన వాహనదారులు



గన్నేరువరం, నవంబర్ 8 (రమేష్ రిపోర్టర్):- కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల కేంద్రంలో ధాన్యం బస్తాలతో సుమారు 650 బ్యాగులతో వెళుతున్న లారీ నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం గన్నేరువరం నడిబొడ్డున లారీ కింది భాగంలో రాడు విరగడంతో ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు రెండు గంటల పాటు అక్కడే ఆగడంతో తీవ్ర ఇబ్బంది పడ్డ జనం వెంటనే పోలీసులకు సమాచారం వెళ్లడంతో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని వెంటనే జెసిబి సాయంతో ముందుకు కదిలించారు. ఏలాంటి ప్రమాదం జరగకుండా చూశారు. గన్నేరువరం గ్రామ ప్రజలు ఈ రోడ్డు సమస్య ఇప్పటిది కాదు ఎన్నో సంవత్సరాలుగా ఈ రోడ్డు గుంతల మాయమై ఉంది ఎన్నిసార్లు ఈ రోడ్డు గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేదు అని గ్రామ ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా ఈ రోడ్డు సమస్యను తీర్చాలని అధికారులను వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్స్ సతీష్, అంజయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల కు వచ్చిన" బన్నీ"....



కొల్లాపూం : (యస్.పి. మల్లికార్జున సాగర్) తెలుగు సినీ హీరో అల్లు అర్జున్ "బన్నీ" శనివారం సాయంత్రం కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామం లోని కృష్ణా నది తీరం లో సడన్ గా ఎంట్రీ ఇచ్చి పర్యాటకులను ఏకో టూరిజం శాఖ అధికారులను సిబ్బందిని ప్రజలను ఆశ్చర్యపరిచారు. కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామం లోని కృష్ణా నది తీరం లోని విఐపి ఘాట్ దగ్గరికి సినీ హీరో అల్లు అర్జున్ శనివారం సాయం కాలం తన వ్యక్తి గత భద్రత సిబ్బంది ప్రయవేక్షణ లో చడి చప్పుడు హోడా విడి లేకుండా సదా పర్యాయకుడి గా వచ్చారు. ఆయన తనను ఎవరు గుర్తుపట్ట కుండా ముఖానికి ముసుగు ను ధరించి తన వ్యక్తి గత భద్రత సిబ్బంది తో తెలంగాణ పర్యాటక శాఖ వారు కృష్ణా నది తీరం లో ఏర్పాటు చేసిన లాంచీ ోకి ఎక్కి తన కుటుంబ సభ్యుల తో కృష్ణా నది లోని నీటి పై కొద్దిసేపు విహరిస్తూ ప్రకృతి సహజ సిద్ధ కృష్ణా నది పరిసరాలను తిలకించారు. లాంచి లోకి ఎక్కుతున్న సినీ హీరో అల్లు అర్జున్ ను చూసి సోమశిల పుణ్యక్షేత్రాన్ని దర్శించు కొనడానికి వచ్చిన భక్తులు పర్యాటకులు కేరింతలు వేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. సడన్ గా కృష్ణా నది తీరం లోకి వచ్చి పర్యాటక శాఖ వారు ఏర్పాటు చేసిన లాంచీ లోకి ఎక్కుతున్న సినీ హీరో అల్లు అర్జున్ ను చూసి టూరిజం శాఖ అధికారులు సిబ్బంది బన్నీ సడన్ ఎంట్రీ కి యక్సైటింగ్ కు గురయ్యారు. అందరు తనను చూచి గుర్తించే లోగానే ఎంత సీక్రెట్ గా కృష్ణానది నీటి పై ఉన్న లాంచీ లోకి ఎంట్రీ ఇచ్చిన సినీ హీరో అల్లు అర్జున్ అంతే తొందరగా సోమశిల లోని కృష్ణా నది తీరం నుంచి తిరిగి తన కుటుంబ సభ్యులతో తన భద్రత సిబ్బంది తో కలిసి హైదరాబాద్ కు తరలి వెళ్లారు.

## జూబ్లీహిల్స్ తీర్పు మేలుకొలుపు కావాలె

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలు రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రధానంగా రెండేండ్ల రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు ఈ ఎన్నికల తీర్పు దిక్సూచి కానున్నది. పాలనా వైఫల్యాలు, కుమ్ములాటలు, అనైక్యత, అవినీతి ఆరోపణలు, బుల్డోజర్ కూల్చివేతల నేపథ్యంలో ఈ ఎన్నికలు రాష్ట్ర మంత్రిమండలి భవితవ్యంతో ముడిపడి ఉన్నాయి. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం సైతం ఇక్కడి పరిణామాలను నిశితంగా గమనిస్తున్నది. జూబ్లీహిల్స్‌లో మూడు దఫాలు గెలిచి నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి, అన్ని వర్గాల మన్ననలు పొందిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఈ ఉప ఎన్నికలు వచ్చాయి. సాధారణ పరిస్థితుల్లో ఎమ్మెల్యే చనిపోతే సానుభూతితో ఏకగ్రీవం చేయాలనే వాదన వస్తున్నది. మానవతా దృక్పథం కంటే రాజకీయ ప్రయోజనాలే పరమావధి కావడంతో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. గోపీనాథ్ సేవలకు గుర్తుగా బీఆర్ఎస్ పార్టీ ఆయన సతీమణి సునీతను పోటీలో నిలిపింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థి దీపక్‌రెడ్డిలు ప్రధాన పార్టీల వారు కాగా, ఇతర అభ్యర్థులూ బరిలో ఉన్నారు. హైదరాబాద్‌కు గుండెకాయ: జూబ్లీహిల్స్ హైదరాబాద్‌కు గుండెకాయ వంటిది. సకల సమాహారాల సమ్మేళనంగా ఉన్నది. ఒకవైపు మిద్దెలు, మేడలు. మరోవైపు బస్తీలు, కాలనీలున్నాయి. ప్రముఖుల నివాస ప్రాంతమే కాకుండా సామాన్య ప్రజలకు ఆలవాలంగా నిలుస్తున్నది జూబ్లీహిల్స్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాజధానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. అందులో భాగంగానే అభివృద్ధిలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపింది. ప్రధానంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రహదారులతో పాటు గల్లీల్లోనూ సిమెంట్ కాంక్రీట్ రోడ్లు వచ్చాయి. ఫ్లై ఓవర్లు, పేదల కోసం రెండు పడక గదులను నిర్మించింది. మెట్రో రైలు వచ్చింది. రూ.900 కోట్లతో ఎయిమ్స్ తరహాలో టిమ్స్ నిర్మాణం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డలో మొదలైంది. దేశంలో తొలిసారిగా బోరబండలో దళితుల కోసం సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ ఏర్పాటైంది. పార్కుల సుందరీకరణ, మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలతో జూబ్లీహిల్స్ అన్నివిధాలుగా అభివృద్ధి చెందింది. గోపీనాథ్ పనితీరు వల్ల ఆయన మూడుసార్లు అక్కడ గెలిచారు. 2023 ఎన్నికల్లో గెలిచిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేకపోయినా గోపీనాథ్ నియోజకవర్గ సమస్యల పరిష్కారంలో ముందునిలిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపుతో ఈ నియోజకవర్గానికి నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసింది. అయినా, తన పోరాట పంథాతో గోపీనాథ్ ముందుకుసాగారు. ఆయన మరణం తర్వాత ఉప ఎన్నికలు రావడంతో కాంగ్రెస్ పార్టీ ఆ నియోజకవర్గంపై దృష్టి సారించింది. హడావుడిగా శంకుస్థాపనలు మొదలయ్యాయి. గత రెండేండ్లుగా ఏ మాత్రం పట్టించుకోకపోయినా ఇప్పుడు మాత్రం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి, మంత్రులు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలకు దూరంగా పాలన: కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు హామీల్లో ఒక్కటి కూడా అమలు చేయలేదు. అభివృద్ధి పూర్తిగా పడకేసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలైన దళితబంధు, బీసీ బంధు రద్దయ్యాయి. బతుకమ్మ చీరల పథకాన్ని ఎత్తేసింది. ముస్లింలకు రంజాన్ కానుకలు, క్రైస్తవులకు క్రిస్మస్ కానుకలు నిలిపివేసింది. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు తులం బంగారం ఇస్తామన్న హామీని గాలికి వదిలేసింది. బీఆర్ఎస్ తెచ్చిన ఆసరా పింఛన్లు మాత్రమే లబ్ధిదారులకు వస్తున్నాయి. వాటిని రెట్టింపు చేస్తామన్న కాంగ్రెస్ హామీ బూటకమైంది. రెండు పడక గదుల ఇండ్లను రద్దు చేసింది. పేదల ఇండ్లను కూల్చివేసేందుకు హైడ్రాను దించింది. ఇందిరమ్మ ఇండ్ల జాడలేదు. జూబ్లీహిల్స్ సహా అన్ని నియోజకవర్గాల్లో రోడ్లు అధ్వాన్నంగా మారాయి.వాటి పునరుద్ధరణ లేదు. కొత్త రోడ్ల నిర్మాణం జరగడం లేదు. కేసీఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు, కంటి వెలుగు పథకాలను అటకెక్కించింది. మరోవైపు పాలన గతంలో ఎప్పుడూ లేనంత అధ్వాన్నంగా మారింది. కమీషన్లు, లం చాలు, పైరవీలు లేనిదే ఏ పనీకావడం లేదు. అవినీతి నిరోధక శాఖకు చేతినిం డా పని వస్తోంది. ఉద్యోగులు, పెన్షనర్ల బిల్లులు నిలిచిపోయాయి. వారు 20 శాతం కమీషన్ ఇస్తేనే బిల్లులు వస్తాయనే బాధతో ఉన్నారు. పం టలు నష్టపోతే రైతులకు పరిహారం లేదు. రైతుభరోసా లేదు. బోనస్ సరిగా రాలేదు. అంగన్వాడీ లు, ఆశాలు ఇలా అందరూ అసంతృప్తితో ఉన్నా రు. పొరుగు సేవల ఉద్యోగులకు ఏడు నెలలుగా వేతనాలు రావడం లేదు.

# 10 నెలల్లో ఈపీఎఫ్‌వో చేసిన కీలక మార్పుల గురించి మీకు తెలుసా..?

పీఎఫ్ సభ్యులకు మెరుగైన సేవలను అందించడానికి, వారి పదవీ విరమణ నిధులను రక్షించడానికి తన నియమాలు, విధానాలను నిరంతరం అప్‌డేట్ చేస్తోంది. ప్రతి పీఎఫ్ ఖాతాదారుడు ఈ మార్పులను అర్థం చేసుకోవడం, పాటించడం చాలా ముఖ్యం. భవిష్యత్తులో సమస్యలను నివారించడానికి.. మీరు ఉద్యోగం చేస్తూ మీ జీతం ప్రతి నెలా పీఎఫ్ కోసం తీసివేస్తుంటే మీరు తెలుసుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. గత 10 నెలల్లో, ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ) అనేక ప్రధాన నియమ మార్పులను చేసింది. ఈ మార్పులు మీ పదవీ విరమణ నిధి, పెన్షన్, ప్రయోజనాలను నేరుగా ప్రభావితం చేస్తాయి. అందుకే మీరు ఈ కొత్త నియమాలను పట్టించుకోకపోతే భవిష్యత్తులో మీరు లక్షల విలువైన నష్టాలను ఎదుర్కోవలసి రావచ్చు లేదా అవసరమైన సేవలను కోల్పోవచ్చు. అందుకే మరింత ఆలస్యం చేయకుండా గత 10 నెలల్లో చేసిన ప్రధాన మార్పుల గురించి తెలుసుకుందాం.ఇది కూడా చదవండి: %హాఎ్షశ్రీశీశ్రీ ఎశీశ్రీఱఝఎం%: విద్యార్థులకు గుడ్‌న్యూస్.. 10, 11న పాఠశాలలకు సెలవు!1. అధిక పెన్షన్ ఎంపిక:కొత్త ఈపీఎఫ్‌వో?నిబంధనల ప్రకారం, పెన్షన్ గణన పద్ధతి పూర్తిగా మారిపోయింది. గతంలో మీ చివరి జీతం ఆధారంగా పెన్షన్ నిర్ణయించేది. కానీ ఇప్పుడు అది గత 60 నెలల సగటు జీతం ఆధారంగా ఉంటుంది. దీని అర్థం మీ మొత్తం కెరీర్ ఆదాయం సగటు ఆధారంగా మీ పెన్షన్ ఇప్పుడు నిర్ణయించబడుతుంది. ఇది మీకు మరింత స్థిరమైన ప్రయోజనాన్ని అందిస్తుంది. ఉదాహరణకు, ఒక ఉద్యోగి చివరి జీతం రూ.50,000 అయితే, వారి పెన్షన్ ఇప్పుడు ఆ సగటు ఆధారంగా నిర్ణయించబడుతుంది. సెప్టెంబర్ 1, 2014 నుండి అమలులోకి వచ్చే ఈ కొత్త నియమం, ఉద్యోగులు వారి సహకారాల ఆధారంగా న్యాయమైన పెన్షన్ పొందేలా ఇటీవల మరింత పారదర్శకంగా చేయబడింది. లక్షలాది మంది సభ్యులకు ఉపశమనం కలిగించడానికి %జూఖీూ% ఒక పెద్ద అడుగు వేసింది. ఇప్పుడు మీకు మీ ప్రావిడెంట్ ఫండ్ (%ూఖీ%) నుండి ముందస్తు చెల్లింపు అవసరమైతే ఇల్లు కట్టడం, మీ పిల్లల వివాహం, విద్య లేదా అత్యవసర వైద్య సేవల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేదు. కొత్త నిబంధనల ప్రకారం, ఈపీఎఫ్‌వో??"ఆటో-క్లెయిమ్ సెటిల్మెంట్ సిస్టమ్"ను ప్రవేశపెట్టింది. అంటే డబ్బు మీ బ్యాంకు ఖాతాకు వెంటనే నేరుగా బదిలీ చేయబడుతుంది. ఈ సౌకర్యం పూర్తిగా డిజిటల్, ఉద్యోగులకు నిధులు అవసరమైనప్పుడు తక్షణ సహాయం అందేలా పారదర్శకతతో రూపొందించారు. 3. మీరు మొత్తం మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు: ఉపసంహరణలకు సంబంధించిన నియమాలను సరళీకృతం చేసింది. సభ్యులు ఇప్పుడు వారి ఖాతాలోని "అర్హత కలిగిన బ్యాలెన్స్"లో 100% వరకు ఉపసంహరించుకోవచ్చు. ఇందులో ఉద్యోగి, యజమాని ఇద్దరూ చేసే విరాళాలు కూడా ఉంటాయి. అయితే వడ్డీని కొనసాగించడానికి పదవీ విరమణ కోసం కనీసం 25% బ్యాలెన్స్ ఖాతాలో ఉండాలి.4. పెన్షన్ బహుమతి:ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు గరిష్ట పెన్షన్ పరిమితిని నెలకు రూ.7,500 నుండి రూ.15,000 కు పెంచడం ద్వారా ఒక పెద్ద ఉపశమనాన్ని ప్రకటించింది. ఈ నిర్ణయం అమలు చేస్తే దీని కంటే ఎక్కువ సంపాదించే ఉద్యోగులు పదవీ విరమణ సమయంలో వారి పెన్షన్‌ను రెట్టింపు పొందుతారు. ద్రవ్యోల్బణం పెరుగుతున్న సమయంలో ఈ దశ ఉద్యోగుల ఆర్థిక భద్రతకు కీలకం కావచ్చు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం లభిస్తుందని నిర్ధారించడం %జూఖీూ% లక్ష్యం.5. %ూూవీ% నుండి %ూఖీ% ఉపసంహరణ:మీకు అకస్మాత్తుగా డబ్బు అవసరమైతే మీ %ూఖీ% ఖాతా నుండి నిధులను ఉపసంహరించుకోవడం ఇప్పుడు గతంలో కంటే సులభం అవుతుంది. %జూఖీూ% ఆన్‌లైన్ క్లెయిమ్ ప్రక్రియను చాలా సరళీకృతం చేసింది. మీరు మీ పీఎఫ్ ఖాతా నుండి నిమిషాల్లో %ూూవీ%లో అడ్వాన్స్‌ను ఉపసంహరించుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా మీ %ఖూూచీ% యాక్టివ్‌గా ఉండటం, కేవైసీని పూర్తి చేయడం, లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతాను కలిగి ఉండటం. జనవరి నుండి మీ పీఎఫ్ ఖాతా నుండి ఉపసంహరణలు సాధ్యమవుతాయి. 6. డబ్బు స్వయంచాలకంగా బదిలీ: సాధారణంగా ఉద్యోగాలు మారినప్పుడు ప్రజలు ఎదుర్కొనే అతిపెద్ద తలనొప్పి వారి పాత పీఎఫ్ ఖాతాను కొత్తదానికి బదిలీ చేయడం. ఇప్పుడు ఈపీఎఫ్‌వో ఆటో-ట్రాన్స్‌ఫర్ సౌకర్యాన్ని బలోపేతం చేసినందున మీరు దీని నుండి ఉపశమనం పొందుతారు. అంటే మీరు ఏదైనా కొత్త కంపెనీలో చేరి మీ %ఖూూచీ% (యూనివర్సల్ అకౌంట్ నంబర్) అక్కడ లింక్ చేయబడితే మీ పాత పీఎఫ్ బ్యాలెన్స్, దాని వివరాలు స్వయంచాలకంగా మీ కొత్త పీఎఫ్ ఖాతాకు బదిలీ అవుతాయి.




ఈ సౌకర్యం ద్వారా మీకు పూర్తి వడ్డీ కూడా లభిస్తుంది.7. ఈ-నామినేషన్ తప్పనిసరి: సభ్యులకు ఈ-నామినేషన్‌ను తప్పనిసరి చేసింది. ఇప్పుడు ఖాతాదారులు కుటుంబ సభ్యుడిని నామినేట్ చేయాలి. సభ్యుడు మరణించిన సందర్భంలో నామినీ పీఎఫ్, పెన్షన్ నిధులను సులభంగా అందుకుంటారు. ఇది కుటుంబ ఆర్థిక భద్రతను నిర్ధారిస్తుంది. నిధులను క్లెయిమ్ చేసే ప్రక్రియను సులభతరం చేస్తుంది. నామినీ లేకుండా నిధులను క్లెయిమ్ చేయడం ఒకప్పుడు సవాలుగా ఉండేది. ఖాతాదారులందరూ తమ %ఖూూచీ%ను ఆధార్‌తో లింక్ చేయడం తప్పనిసరి చేయబడింది. మీ ఆధార్‌తో లింక్ చేయకపోతే మీ యజమాని మీ పీఎఫ్ ఖాతాలో తన సహకారాన్ని జమ చేయలేరు. మోసాన్ని నిరోధించడానికి, వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడానికి ఇది చేశారు.ఇదిలా ఉండగా, పీఎఫ్ సభ్యులకు మెరుగైన సేవలను అందించడానికి, వారి పదవీ విరమణ నిధులను రక్షించడానికి తన నియమాలు, విధానాలను నిరంతరం అప్‌డేట్ చేస్తోంది. ప్రతి పీఎఫ్ ఖాతాదారుడు ఈ మార్పులను అర్థం చేసుకోవడం, పాటించడం చాలా ముఖ్యం. భవిష్యత్తులో సమస్యలను నివారించడానికి, మీ పీఎఫ్ ప్రయోజనాలను పూర్తిగా ఉపయోగించుకోగలరని నిర్ధారించుకోవడానికి మీ %వ%-పాస్‌బుక్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. %వ%-నామినేషన్‌ను పూర్తి చేయండి. మీ ఆధార్‌తో లింక్ చేయండి. (గమనిక: ఈ వార్త సాధారణ సమాచార ప్రయోజనాల కోసం మాత్రమే. మరిన్ని వివరాల కోసం ??వెబ్‌సైట్‌ను సందర్శించండి.)

# ఈ టెకీ మామూలోడు కాదు! రూ. 53 లక్షల లోన్ 6 ఏళ్లలో క్లియర్.. అతడు ఫాలో అయిన ట్రిక్ ఇదే!

పెద్ద మొత్తంలో గృహ రుణం తీర్చడం అసాధ్యంగా అనిపించవచ్చు, కానీ జర్మనీలో పనిచేస్తున్న ఒక భారతీయ టెకీ కేవలం ఆరేళ్లలో రూ.53 లక్షల ఢిల్లీ హెూమ్ లోన్‌ను తీర్చివేశారు. ఈ ప్రయాణంలో అతను నేర్చుకున్న కఠిన పాఠాలను, ముఖ్యంగా గృహ రుణం తీసుకోవాలని ఆలోచించేవారికి ఉపయోగపడే ముఖ్య సలహాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు. సెప్టెంబర్ 2019లో మొదలైన ఈ రుణ ప్రయాణం, నవంబర్ 2025 నాటికి విజయవంతంగా ముగిసింది.జర్మనీలో పనిచేస్తున్న ఒక భారతీయ టెకీ తన గృహ రుణాన్ని రికార్డు స్థాయిలో ఆరేళ్లలో తీర్చి, తన అనుభవాలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ రెడిట్‌లో పంచుకున్నారు. రూ.53 లక్షల ప్రిన్సిపల్‌కు గాను, అతను మొత్తం రూ. 67 లక్షలు (రూ.14 లక్షల వడ్డీతో సహా) చెల్లించారు. ఈ ప్రయాణంలో అతను తెలుసుకున్న కీలక పాఠాలు ఇక్కడ ఉన్నాయి:1. హెూమ్ లోన్ ఎప్పుడు తీసుకోకూడదంటే%ొటెకీ వెల్లడించిన ప్రకారం, మానసిక ఒత్తిడి అనేది వాస్తవం. అతిగా ఆలోచించేవారు (%ూజవతీ్ట్రఱఅఎవతీం%) లేదా ఆందోళన సమస్యలు ఉన్నవారు గృహ రుణం తీసుకునే ముందు చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఎందుకంటే, లోన్ ఈఎంఐ భారం, ఒత్తిడి వారి నిద్రను కూడా దూరం చేస్తుంది."మీరు అతిగా ఆలోచించేవారైతే లేదా ఆందోళన సమస్యలు ఉంటే హెూమ్ లోన్ తీసుకోకండి," అని ఆయన స్పష్టం చేశారు.2. విదేశీ ఉద్యోగం కీలకం:ఈ రుణాన్ని వేగవంతం చేయడంలో 2021లో జర్మనీకి వెళ్లడం ప్రధాన పాత్ర పోషించింది. విదేశాలకు వెళ్లడం ద్వారా పెరిగిన ఆదాయం (%×అషతీముంవస ×అషశీఎవ%), లోన్ రీపేమెంట్‌ను ఊహించనంతగా వేగవంతం చేసింది."మీకు లోన్ ఉండి, విదేశాల్లో పనిచేసే అవకాశం వస్తే, వెంటనే దాన్ని సద్వినియోగం చేసుకోండి," అనేది ఆయన ప్రధాన సలహా.3. స్పష్టమైన ప్రణాళిక, ప్రీ-పేమెంట్:సాలిడ్ ప్లాన్: రుణం తీసుకునే ప్రారంభంలోనే ఆర్థిక సలహాదారులు, స్నేహితులు లేదా కుటుంబ సభ్యులను సంప్రదించి తిరిగి చెల్లింపు ప్రణాళికను సిద్ధం చేసుకోవడం అత్యంత కీలకం.ప్రీ-పేమెంట్: వీలైనంత త్వరగా ప్రీ-పేమెంట్ చేయడం వల్ల రూ.14 లక్షల వడ్డీ చెల్లించాల్సి వచ్చింది, లేదంటే ఈ వడ్డీ మొత్తం ఇంకా ఎక్కువగా ఉండేది. కాబట్టి, జాగ్రత్తగా ప్లాన్ చేయడం ముఖ్యం.4. నికర విలువ ? లిక్విడిటీ:ఒక ముఖ్యమైన ఆర్థిక పాఠాన్ని పంచుకుంటూ, అతను ఇలా అన్నారు: "పత్రాలపై నా ఇంటి విలువ ఇప్పుడు రూ.1 కోటిగా ఉంది, కానీ నా బ్యాంక్ బ్యాలెన్స్ మాత్రం దాదాపు ఖాళీగా ఉంది. అంటే, నికర విలువ అనేది ద్రవ్యత (%ూఅనబఱఅఱ్‌ఎ%) కాదు." ఇంటిని సొంతం చేసుకోవడం ఉద్వేగభరితంగా ఉన్నా, నిర్వహణ ఖర్చులు, సమస్యలు మొదలైనప్పుడు ఆ భావోద్వేగం తగ్గుతుందని ఆయన తెలిపారు.5. లోన్ తీర్చడం వల్ల లాభాలు:అన్ని సవాళ్లు




ఉన్నప్పటికీ, హెూమ్ లోన్ తీర్చడం వల్ల సామాజిక గుర్తింపు లభిస్తుందని టెకీ తెలిపారు. కుటుంబ సభ్యులు, బంధువులు, ఇరుగుపొరుగు వారి నుంచి ప్రశంసలు దక్కుతాయని అన్నారు."మీరు జీవితంలో నిరుత్సాహంగా భావిస్తుంటే, హెూమ్ లోన్ తీసుకోండి. మీరు మరింత కష్టపడి పనిచేస్తారు, బోనస్‌ల కోసం ప్రయత్నిస్తారు, డబ్బును మెరుగ్గా నిర్వహించడం నేర్చుకుంటారు," అని ఉత్సాహపరిచే సలహా ఇచ్చారు. రెడిట్ స్పందన: ఈ పోస్ట్‌పై రెడిట్ యూజర్లు ప్రశంసలు కురిపించారు. "మీరు సాధించింది గొప్ప విషయం. ఈఎంఐ భారం నుంచి బయటపడటం అనేది నిజంగా పండుగ లాంటిది" అంటూ ఒక యూజర్ కామెంట్ చేశారు.

# వీరు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు రైలు టికెట్లు బుక్ చేసుకోలేరు

%×=జుజ చీవష =బశ్రీవ%: ఈ రెండు గంటలలో టిక్కెట్లకు అధిక డిమాండ్ ఉండటం వల్ల, ఆటోమేటెడ్ బుకింగ్ సాఫ్ట్‌వేర్ లేదా ఏజెంట్లు మోసపూరిత టికెట్ బుకింగ్‌లు చేస్తున్నట్లు తరచుగా ఫిర్యాదులు తలెత్తుతాయి. కొత్త నియమం ప్రకారం.. ఆధార్-ధృవీకరించబడిన వినియోగదారులు మాత్రమే టిక్కెట్..ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ నిబంధనలలో భారతీయ రైల్వేలు ఒక పెద్ద మార్పు చేసింది. అక్టోబర్ 28, 2025 నుండి ఉదయం 8:00 గంటల నుండి 10:00 గంటల మధ్య రిజర్వ్ చేయబడిన రైలు టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి ప్రయాణికులు ఆధార్ ప్రామాణీకరణను అందించాల్సి ఉంటుంది. మోసపూరిత రైలు టికెట్ బుకింగ్, ఒకేసారి బహుళ టిక్కెట్లను బుక్ చేసుకునే పద్ధతిని నిరోధించడానికి ఈ నిర్ణయం తీసుకుంది రైల్వే. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (%×=జుజ%) తన వెబ్‌సైట్‌లో అక్టోబర్ 28, 2025 నుండి, ఆధార్-ధృవీకరించిన వినియోగదారులు మాత్రమే ప్రతిరోజూ ఉదయం 8:00 నుండి 10:00 గంటల మధ్య తత్కాల్ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని పేర్కొంది. ఈ టైమ్ స్లాట్ రైలు టికెట్ బుకింగ్‌కు అత్యంత రద్దీగా ఉండే సమయం. ఎందుకంటే ప్రసిద్ధ రైళ్ల టిక్కెట్లు తెరిచిన నిమిషాల్లోనే అమ్ముడవుతాయి. ఈ రెండు గంటలలో టిక్కెట్లకు అధిక డిమాండ్ ఉండటం వల్ల, ఆటోమేటెడ్ బుకింగ్ సాఫ్ట్‌వేర్ లేదా ఏజెంట్లు మోసపూరిత టికెట్ బుకింగ్‌లు చేస్తున్నట్లు తరచుగా ఫిర్యాదులు తలెత్తుతాయి. కొత్త నియమం ప్రకారం.. ఆధార్-ధృవీకరించబడిన వినియోగదారులు మాత్రమే టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇలా చేయడం ద్వారా రైలు బుకింగ్‌లో అవకతవకలను నిరోధించడం రైల్వే లక్ష్యం.మిగిలిన సమయంలో సాధారణ వినియోగదారులు కూడా బుకింగ్‌లు చేసుకోగలరు. ఉదయం 10 గంటల తర్వాత లేదా రాత్రి టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఆధార్ ప్రామాణీకరణ అవసరం లేదని స్పష్టంగా పేర్కొంది. అంటే ఏ యూజర్ అయినా ఇతర సమయాల్లో పాత పద్ధతిని ఉపయోగించి వారి ఖాతా నుండి టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. అయితే, రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి రోజు ఉదయం 8 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు టైమ్ స్లాట్ ఆధార్-ధృవీకరించబడిన వినియోగదారులకు మాత్రమే.ఇది కూడా చదవండి: మీరు హైదరాబాద్‌లో రాంగ్ రూట్లో వెళ్తున్నారా? ఇక మీ పని అంతే..!నా మై అకౌంట్ ట్యాబ్‌కు వెళ్లి, ప్రామాణీకరించు వినియోగదారు ఎంపికను ఎంచుకోండి.మీ ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడిని నమోదు చేయండి. స్క్రీన్ మీ పేరు, పుట్టిన తేదీ, లింగాన్ని ప్రదర్శిస్తుంది. అది మీ ఆధార్ కార్డుతో సరిపోలుతుందని నిర్ధారించుకోండి.వివరాలను ధృవీకరించండిపై క్లిక్ చేసి, %ూఆూ%ని పొందండి.మీ ఆధార్-లింక్డ్ మొబైల్ నంబర్‌కు వస్తుంది.ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి.దీని తర్వాత మీ ఆధార్ ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తవుతుంది. అలాగే స్క్రీన్‌పై "విజయవంతంగా



ప్రామాణీకరించబడింది" అనే సందేశం కనిపిస్తుందిజనరల్ టికెట్ రిజర్వేషన్లకు కూడా కొత్త నియమాలు: కొత్త మార్గదర్శకాల ప్రకారం, అక్టోబర్ 1, 2025 నుండి, ఆధార్-ధృవీకరించిన వినియోగదారులు మాత్రమే జనరల్ రిజర్వేషన్ టికెట్ బుకింగ్ మొదటి 15 నిమిషాలలో టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతి ఉంటుంది.దీని అర్థం సాధారణ వినియోగదారులు ఉదయం టికెట్ బుకింగ్ తెరిచిన తర్వాత మొదటి 15 నిమిషాల వరకు టిక్కెట్లను బుక్ చేసుకోలేరు.ఆఫ్‌లైన్ బుకింగ్‌లలో మార్పు లేదు:ఈ నియమం ఆన్‌లైన్ బుకింగ్‌లకు వెబ్‌సైట్, యాప్) మాత్రమే వర్తిస్తుందని రైల్వే స్పష్టం చేసింది. (ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్) కౌంటర్లలో లేదా రైల్వే ఏజెంట్ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే వారికి బుకింగ్ సమయంలో ఎటువంటి మార్పు లేదు. ఇలా చేయడం ద్వారా రైలు బుకింగ్‌లో అవకతవకలను నిరోధించడం రైల్వే లక్ష్యం.మిగిలిన సమయంలో సాధారణ వినియోగదారులు కూడా బుకింగ్‌లు చేసుకోగలరు. ఉదయం 10 గంటల తర్వాత లేదా రాత్రి టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఆధార్ ప్రామాణీకరణ అవసరం లేదని స్పష్టంగా పేర్కొంది. అంటే ఏ యూజర్ అయినా ఇతర సమయాల్లో పాత పద్ధతిని ఉపయోగించి వారి ఖాతా నుండి టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. అయితే, రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి రోజు ఉదయం 8 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు టైమ్ స్లాట్ ఆధార్-ధృవీకరించబడిన వినియోగదారులకు మాత్రమే.ఇది కూడా చదవండి: మీరు హైదరాబాద్‌లో రాంగ్ రూట్లో వెళు_న్నారా? ఇక మీ పని అంతే..!నా మై అకౌంట్ ట్యాబ్‌కు వెళ్లి, ప్రామాణీకరించు వినియోగదారు ఎంపికను ఎంచుకోండి.మీ ఆధార్ నంబర్ లేదా వర్చువల్ ఐడిని నమోదు చేయండి. స్క్రీన్ మీ పేరు, పుట్టిన తేదీ, లింగాన్ని ప్రదర్శిస్తుంది. అది మీ ఆధార్ కార్డుతో సరిపోలుతుందని నిర్ధారించుకోండి.వివరాలను ధృవీకరించండిపై క్లిక్ చేసి, %ూఆూ%ని పొందండి.మీ ఆధార్-లింక్డ్ మొబైల్ నంబర్‌కు వస్తుంది.ఎంటర్ చేసి సబ్మిట్ చేయండి.దీని తర్వాత మీ ఆధార్ ప్రామాణీకరణ ప్రక్రియ పూర్తవుతుంది. అలాగే స్క్రీన్‌పై "విజయవంతంగా ప్రామాణీకరించబడింది" అనే సందేశం కనిపిస్తుందిజనరల్ టికెట్ రిజర్వేషన్లకు కూడా కొత్త నియమాలు: కొత్త మార్గదర్శకాల ప్రకారం, అక్టోబర్ 1, 2025 నుండి, ఆధార్-ధృవీకరించిన వినియోగదారులు మాత్రమే జనరల్ రిజర్వేషన్ టికెట్ బుకింగ్ మొదటి 15 నిమిషాలలో టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి అనుమతి ఉంటుంది.దీని అర్థం సాధారణ వినియోగదారులు ఉదయం టికెట్ బుకింగ్ తెరిచిన తర్వాత మొదటి 15 నిమిషాల వరకు టిక్కెట్లను బుక్ చేసుకోలేరు.ఆఫ్‌లైన్ బుకింగ్‌లలో మార్పు లేదు:ఈ నియమం ఆన్‌లైన్ బుకింగ్‌లకు వెబ్‌సైట్, యాప్) మాత్రమే వర్తిస్తుందని రైల్వే స్పష్టం చేసింది. (ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్) కౌంటర్లలో లేదా రైల్వే ఏజెంట్ల ద్వారా టిక్కెట్లు బుక్ చేసుకునే వారికి బుకింగ్ సమయంలో ఎటువంటి మార్పు లేదు.ఆధార్-ధృవీకరించబడిన వినియోగదారులు మాత్రమే టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి అనుమతి ఉంటుంది. ఇలా చేయడం ద్వారా రైలు బుకింగ్‌లో అవకతవకలను నిరోధించడం రైల్వే లక్ష్యం.మిగిలిన సమయంలో సాధారణ వినియోగదారులు కూడా బుకింగ్‌లు చేసుకోగలరు. ఉదయం 10 గంటల తర్వాత లేదా రాత్రి టిక్కెట్లు బుక్ చేసుకోవడానికి ఆధార్ ప్రామాణీకరణ అవసరం లేదని స్పష్టంగా పేర్కొంది. అంటే ఏ యూజర్ అయినా ఇతర సమయాల్లో పాత పద్ధతిని ఉపయోగించి వారి ఖాతా నుండి టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు. అయితే, రిజర్వేషన్ ప్రారంభమైన మొదటి రోజు ఉదయం 8 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు టైమ్ స్లాట్ ఆధార్-ధృవీకరించబడిన వినియోగదారులకు మాత్రమే.ఇది కూడా చదవండి: మీరు హైదరాబాద్‌లో రాంగ్ రూట్లో వెళ్తున్నారా? ఇక మీ పని అంతే..

# ఇంట్లో ఎంత వెండి ఉంచుకోవచ్చు.. పన్ను నియమాలు ఏం చెబుతున్నాయి?



మీరు భౌతిక వెండికి బదులుగా వెండి లేదా వెండి మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే, పన్ను నియమాలు చాలావరకు ఒకే విధంగా ఉంటాయి. ఒకే తేడా ఏమిటంటే కొనుగోలు, అమ్మకం ఆన్‌లైన్‌లో జరుగుతుంది. పెట్టుబడి రుజువు ఇప్పటికే అందుబాటు.. మీ ఇంట్లో వెండి వస్తువులు, నాణేలు లేదా ఆభరణాలను ఇంట్లో లేదా లాకర్‌లో దాచిపెడితే, ఎంత వెండిని నిల్వ చేయవచ్చనే దానిపై పరిమితి ఉందా అనే ప్రశ్న తలెత్తుతుంది. ముఖ్యంగా ఇటీవలి నెలల్లో పెట్టుబడి ఆస్తిగా బంగారం కంటే వెండి మరింత శక్తివంతమైనదని నిరూపితమవుతోంది. ఈ సంవత్సరం ఇది 80 శాతం వరకు రాబడిని ఇస్తోంది. ఇది కొనుగోళ్లలో పెరుగుదలకు దారితీసింది. కానీ ఇంట్లో చట్టబద్ధంగా వెండిని నిల్వ చేసే విషయానికి వస్తే దానిపై ఆర్బీఐ, ఆదాయపు పన్ను శాఖ నియమాలు తెలుసుకోవడం ముఖ్యం. ఇది కూడా చదవండి: %ూవీ ఖఱయిఅ%: ఈ రైతులకు నిలిచిపోనున్న పీఎం కిసాన్ స్కీమ్.. అసలు కారణం ఇదే! భారతదేశంలో వెండిని ఆభరణాలు, పాత్రలకు మాత్రమే కాకుండా సాంప్రదాయ పెట్టుబడి, సంపద సంరక్షణ సాధనంగా కూడా పరిగణిస్తారు. అయితే, బంగారంలా కాకుండా, వెండికి ఎటువంటి పరిమితి లేదు.ఆదాయపు పన్ను చట్టం 1961 ప్రకారం.. మీరు మీ ఇంట్లో ఎంత వెండినైనా ఉంచుకోవచ్చు. అది చట్టబద్ధంగా కొనుగోలు చేసినా లేదా వారసత్వంగా వచ్చినా. అంటే గృహ వినియోగం లేదా పెట్టుబడి కోసం ఉంచుకోగల వెండి పరిమాణంపై ఆర్బీఐ లేదా ఆదాయపు పన్ను శాఖ ఎటువంటి పరిమితులు విధించలేదు.ఇది కూడా చదవండి: వీరు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు రైలు టికెట్లు బుక్ చేసుకోలేరు!కానీ వెండిని కొనుగోలు చేసేటప్పుడు రసీదు లేదా బిల్లును ఉంచుకోవడం చాలా ముఖ్యమం. ఎందుకంటే భవిష్యత్తులో ఆదాయపు పన్ను శాఖ తనిఖీ చేసి మీ వద్ద ఎటువంటి కొనుగోలు పత్రాలు లేకపోతే, దానిని అప్రకటిత ఆస్తులుగా పరిగణించవచ్చు.మీరు వెండిని కేవలం దగ్గర ఉంచుకుని లాభం కోసం అమ్మడం కంటే పెట్టుబడిగా భావిస్తే, పన్ను నియమాలు వర్తిస్తాయి. ఉదాహరణకు మీరు 24 నెలల క్రితం వెండిని అమ్మితే, అది స్వల్పకాలిక మూలధన లాభాలుకిందకు వస్తుంది. మీ ఆదాయ పన్ను స్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారు.ఇది కూడా చదవండి: పీఎం కిసాన్ 21వ విడత డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలుసా?మీరు వెండిని 24 నెలలకు పైగా ఉంచుకుని, ఆపై అమ్మితే అది దీర్ఘకాలిక మూలధన లాభాలు )గా పరిగణిస్తారు. కొత్త నిబంధనల ప్రకారం, జూలై 23, 2024న లేదా ఆ తర్వాత కొనుగోలు చేసిన వెండిపై 12.5% ??పన్ను విధిస్తారు. ఇండెక్సేషన్ ప్రయోజనం లభించదు. జూలై 23, 2024కి ముందు కొనుగోలు చేసిన వెండిపై 20% %ూజ+% పన్ను విధిస్తారు. ఇది ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని కూడా అందిస్తుంది. అంటే ద్రవ్యోల్బణానికి సర్దుబాటు చేసిన తర్వాత మీరు తక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది.ఈ పరిస్థితిలో పన్నులు, జరిమానాలు కూడా విధించవచ్చు. అందుకే మీరు ఆభరణాల వ్యాపారి, డీలర్ లేదా ఆన్‌లైన్ పోర్టల్ నుండి వెండిని కొనుగోలు చేసినా, ఎల్లప్పుడూ అసలు బిల్లును సురక్షితంగా ఉంచుకోండి. మీరు భౌతిక వెండికి బదులుగా వెండి లేదా వెండి మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడి పెడితే, పన్ను నియమాలు చాలావరకు ఒకే విధంగా ఉంటాయి. ఒకే తేడా ఏమిటంటే కొనుగోలు, అమ్మకం ఆన్‌లైన్‌లో జరుగుతుంది. పెట్టుబడి రుజువు ఇప్పటికే అందుబాటులో ఉంది. ఇది పన్ను క్లెయిమ్‌లను సులభతరం చేస్తుంది. సంక్షిప్తంగా వెండిపై హెూల్డింగ్ పరిమితి లేదు. కానీ చట్టపరమైన డాక్యుమెంటేషన్ అవసరం.

## తగ్గుతున్న పసిడి ధరలు.. హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల బంగారం ధర ఎంతుందంటే..




బంగారం ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరిగిన విషయం తెలిసిందే.. నాన్ స్టాప్‌గా రికార్డు స్థాయిలో పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు.. మళ్లీ అదే రేంజ్ లో పడిపోతున్నాయి.. లక్షా 30 వేల మార్క్ దాటిన పసిడి ధరలు.. 20 రోజుల్లో రూ.11వేల వరకు ధరలు తగ్గాయి. బంగారం ధరలు ఇటీవల కాలంలో భారీగా పెరిగిన విషయం తెలిసిందే.. నాన్ స్టాప్‌గా రికార్డు స్థాయిలో పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు.. మళ్లీ అదే రేంజ్ లో పడిపోతున్నాయి.. లక్షా 30 వేల మార్క్ దాటిన పసిడి ధరలు.. 20 రోజుల్లో రూ.11వేల వరకు ధరలు తగ్గాయి. గత నాలుగు రోజులుగా పెరుగుతూ.. తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు.. శనివారం స్థిరంగా కొనసాగుతున్నాయి.. వాస్తవానికి బంగారం, వెండి ధరల్లో నిత్యం హెచ్చు తగ్గులు చోటుచేసుకుంటాయి.. ఒక్కో రోజు బంగారం, వెండి ధర తగ్గితే.. మరికొన్ని రోజులు పెరుగుతూ వస్తాయి. మున్ముందు అంతర్జాతీయంగా బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. తాజాగా.. బంగారం, వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి.. పలు వెబ్‌సైట్ల ఆధారంగా.. శనివారం (నవంబర్ 08 2025) ఉదయం నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా బంగారం, వెండి రేట్లు ఈ కింది విధంగా ఉన్నాయి..24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,22,020 గా ఉంది.22 క్యారెట్ల గోల్డ్ 10 గ్రాముల ధర రూ.1,11,850 గా ఉంది.వెండి కిలో రేటు రూ.1,52,500 లుగా ఉంది.తెలుగు రాష్ట్రాల్లో, ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా..హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,22,020 ఉండగా.. 22 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.1,11,850 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,65,000 లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర రూ.1,22,020, 22 క్యారెట్ల ధర రూ.1,11,850 గా ఉంది.. కిలో వెండి ధర రూ.1,65,000 లుగా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,22,170, 22 క్యారెట్లు రూ.1,12,000 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,52,500లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,22,020, 22 క్యారెట్లు రూ.1,11,850 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,52,500 లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,23,280, 22 క్యారెట్ల ధర రూ.1,13,000 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,65,000లుగా ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,22,020, 22 క్యారెట్ల ధర రూ.1,11,850 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,52,500లుగా ఉంది.కాగా.. బంగారం, వెండి ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం మారుతుంటాయి.. అందుకే అన్ని ప్రధాన నగరాల్లో కూడా ధరల్లో వ్యత్యాసాలు ఉంటాయి. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలుసుకోవాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## ఇంట్లోనే ఉంటూ.. వంట చేస్తూ.. నెలకు రూ.50 వేలు సంపాదించవచ్చు! ఈ ట్రెండీ బిజినెస్ ఐడియా మీ కోసం

నేటి బిజీ జీవనశైలిలో, క్లౌడ్ కిచెన్‌లు ఇంటి భోజనం కోసం డిమాండ్‌ను తీరుస్తున్నాయి. తక్కువ పెట్టుబడితో నెలకు రూ.50,000 వరకు సంపాదించే అవకాశం ఉంది. వంటి ఫుడ్ యాప్‌లలో నమోదు, లైసెన్స్ పొందడం తప్పనిసరి. సరసమైన ధరలు, ఆకర్షణీయమైన మెనూతో విజయవంతమైన వ్యాపారాన్ని నిర్మించుకోవచ్చు.నేటి బిజీ లైఫ్‌స్టైల్‌లో రెడీమేడ్ ఫుడ్‌కు డిమాండ్ భారీగా పెరిగింది. హెూటళ్ళు, రెస్టారెంట్లు బలమైన వ్యాపారాన్ని నిర్వహిస్తున్నాయి. అయితే హెూటల్ నడపడం చాలా రిస్క్‌తో కూడుకున్న వ్యాపారం. అద్దె, సిబ్బంది జీతాలు మొదలైన ఖర్చులు ఉంటాయి. ఇంతలో క్లౌడ్ కిచెన్‌లు ప్రజాదరణ పొందుతున్నాయి. మీరు వంట చేయగలిగితే, క్లౌడ్ కిచెన్ ఒక అనుకూల వ్యాపార నమూనా కావచ్చు. ఇంటి నుంచి దూరంగా ఉండే చాలా మంది నిత్యం హెూటల్ భోజనం తినడం వల్ల విసిగిపోతారు. ఇంట్లో వండిన భోజనం తినాలని కోరుకుంటారు. అలాంటి వారికి ఇంట్లో వండిన భోజనం తినే అవకాశాన్ని క్లౌడ్ కిచెన్ అందించగలదు. క్లౌడ్ కిచెన్ నెలకు రూ.50,000 వరకు సంపాదించవచ్చు.క్లౌడ్ కిచెన్ కోసం వ్యాపారం చేయడానికి మీరు దానిని ఫుడ్ యాప్‌లలో నమోదు చేసుకోవాలి. %గశీఝశీ%లో భాగస్వామిగా నమోదు చేసుకోండి. దీన్ని ఆన్‌లైన్‌లో చేయవచ్చు. మీరు రెస్టారెంట్‌ను నమోదు చేసిన విధంగానే క్లౌడ్ కిచెన్‌ను నమోదు చేసుకోవాలి. మీరు మీ పేరు, ఇమెయిల్, వంటగది పేరు, చిరునామాను నమోదు చేయాలి. మీ ఫుడ్ బిజినెస్ కోసం మీరు %ఖీూూూ×% లైసెన్స్ పొందాలి. దీని కోసం మీరు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే %+ూ% నమోదు చేసుకోండి. మీరు షాప్ లైసెన్స్ కూడా పొందాలి. ధృవీకరణ కోసం మీరు పాన్ కార్డ్, క్యాన్సిల్ చెక్ లేదా బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ పత్రాన్ని అందించాలి. క్లౌడ్ కిచెన్ పేజీలో మీరు తయారుచేసే ఫుడ్ పేరు, ఫోటోను ఆకర్షణీయంగా ఉంచండి. అందరికీ అందుబాటులో ఉండే ధరను నిర్ణయించండి. వివిధ కాంబోలు, డిస్కౌంట్ల ద్వారా కస్టమర్ల దృష్టిని ఆకర్షించండి. జొమాటో తన రెస్టారెంట్ భాగస్వాములకు వివిధ ప్లాన్‌లను అందిస్తుంది. ప్రాథమిక ప్లాన్‌లో దాని కమిషన్ 10-15 శాతం, స్టాండర్డ్ ప్లాన్‌లో జొమాటో 18-25 శాతం కమిషన్ తీసుకుంటుంది. ప్రీమియం ప్లాన్‌లో 25-30 శాతం కమిషన్ ఉంటుంది.

# భోజరాజుగారి కొలువు



కాశీమజిలీల్లో ప్రస్తుతం సప్తమిత్ర చరిత్రలో ఉన్నాం. కాళిదాస మహాకవి రచించిన మేఘసందేశంలోని యక్షుడు కూడా ఒక ప్రధాన పాత్రగా.. ఏడుగురు మిత్రుల మధ్య ఈ కథ నడుస్తుంది. కాళిదాసు, భోజరాజు కూడా ఇందులో ఉంటారు. ఏడుగురు మిత్రులలో ఇద్దరు తప్ప మిగిలినవారు భోజరాజు ఆస్థానానికి వచ్చారు. భోజరాజుగారి కొలువుకూటంలో విద్వాంసుల సభ మొదలైంది. కాశీనుంచి వచ్చిన ఏడుగురు మిత్రులలో.. కుచుమార, గోనర్దీయ, చారాయణ, సువర్ణనాభ, గోణికాపుత్రులు అనే ఐదుగురూ ఒకవైపు కూర్చున్నారు. మరోపక్క కాళిదాసుతోపాటుగా దండి, భవభూతి, శంకరుడు మొదలైన వారందరూ ఆసీనులయ్యారు. కుచుమారుడు పైకిలేచి.. "మహారాజా! మేమంతా కాశీలో గురుకులవాసం చేసి వచ్చాం. మీ సంస్థాన పండితుల ప్రఖ్యాతిని విని వారితో ప్రసంగించడానికి వచ్చాం. మా ప్రతిభ చూసి, మాకు కూడా మీ కొలువులో తగిన స్థానాలు లభిస్తాయనే ఉద్దేశంతో ఉన్నాం. మాలో ఎవరితోనైనా సరే.. కాళిదాసుగారు వాదం చేస్తే బాగుండునని మా కోరిక" అన్నాడు.

### అందుకు శంకరుడు..

"బాబూ! మీ మాటలు గర్వభూయిష్టంగా ఉన్నాయి. కాళిదాసుగారిని మించిన పండితుడు ఈ ఆస్థానంలో లేడు. ఆయనతో వాదించాలంటే మధ్యవర్తి ఉండాలి. దానికి బ్రహ్మయో, బ్రహ్మపత్ని అయిన సరస్వతియో దిగిరావాల్సి ఉంటుంది. మీకోసం అంతపని చేయడం సాధ్యం కాదు కనుక, వేరెవరితో అయినా వాదం కోరుకోండి" అని సలహా చెప్పాడు. కుచుమారుడు మొదలైనవారంతా అందుకు ఒప్పుకొన్నారు. ఇతర పండితులతో చాలా ప్రసంగాలు జరిగాయి. వారిలో అనేకమందికి బిరుదులు, కానుకలు వేనవేలుగా లభించాయి. సభ ముగిసిన తరువాత భోజరాజు.. గోనర్దీయుడు, కుచుమారులను ఉద్దేశించి.. "ఆనాడు నేను మిమ్మల్ని పురందరపురంలో కలుసుకున్నాను. ఆనాడు సరస్వతి సమక్షంలో మీ ప్రతిభను ప్రత్యక్షంగా చూశాను" అని పలికాడు. ఆ మాటలతో మిత్రులందరూ ఒక్కసారి ఆశ్చర్యంతో భోజరాజుకేసి తేరిపార చూశారు.

### అప్పుడు సువర్ణనాభుడు పైకిలేచి, భోజరాజుతో..

"మహారాజా! దయచేసి మాకు మీతో ఏకాంత సమావేశానికి అవకాశం ఇప్పించండి. మేము మా గోడు కొంత చెప్పుకోవాల్సి ఉంది" అని కోరాడు. భోజరాజు అందుకు సమ్మతించాడు. ఐదుగురు మిత్రులతోపాటు, కాళిదాసు మాత్రమే అక్కడ ఉన్నారు. అప్పుడు చారాయణుడు ఇలా చెప్పాడు. "మహారాజా! నేను ఇక్కడికి సమీప అరణ్యంలో ఒక సిద్ధుణ్ని చూశాను. ఆయనకు వన్యమృగాలను ఐకమత్యంగా కలిసిమెలిసి బతికేలా చేయడం వచ్చు. ఇంకా అనేక విద్యలు వచ్చు. ఆయన నాకు గురూపదేశం చేసే సమయంలో కుట్రపన్ని భైరవుడనే దుర్మార్గుడు ఆయన తల పగులకొట్టాడు. నా నెత్తిమీద ఆకుపసరు పూసి నన్ను ముందుగా గాడిదను, తరువాత మేకను చేశాడు!". "ఆ.. భైరవుడా! వాడే మా మహారాణిని ఎత్తుకుపోయాడు" అని భోజరాజు ఆవేశపడ్డాడు. "ఆ సంగతి కూడా వస్తుంది ప్రభూ! చనిపోయిన సిద్ధుని విద్యలన్నీ మా కుచుమారునికి దైవవశాన పట్టుబడ్డాయి. ఇక మా గోనర్దీయుడు ఒక బ్రహ్మరాక్షసుని కారణంగా విద్యలు సాధించి, చిన్న రాజ్యానికి రాజయ్యాడు" అని చెప్పి కూర్చున్నాడు చారాయణుడు. అప్పుడు సువర్ణనాభుడు పైకి లేచాడు. "నిజానికి మేం ఏడుగురం మిత్రులం ప్రభూ! కాశీలో చదువు ముగించుకుని, వేర్వేరు ప్రాంతాలనుంచి ధారానగరానికి వస్తున్నాం. దారిమధ్యలో నాకొక యక్షకాంత పరిచయమైంది. ఆమెను వివాహం చేసుకుని, సంగీతసభలు నిర్వహించి.. నేను పొట్ట పోషించుకుంటున్నాను. నా భార్యకు అక్క బావలున్నారు. నా తోడల్లుడైన యక్షుడు మరెవరో కాదు.. మన కాళిదాసుగారి మేఘసందేశంలోని యక్షుడే!" అని చెప్పి కూర్చున్నాడు. భోజరాజు ఒకసారి తలతిప్పి కాళిదాసువైపు గౌరవ పురస్సరంగా చూశాడు.

### అప్పుడు గోణికాపుత్రుడు..

"ఆ యక్షుణ్ని మొదటిసారి చూసింది మా దత్తకుడు ప్రభూ! వాడే మొట్టమొదటగా ఈ ధారానగరానికి వచ్చాడు. అతని తరువాత నేను వచ్చాను. తమ కుమారుడైన చిత్రసేనుడికి చారుమతిని కూర్చినవాణ్ని నేనే. ఇంతకూ మా దత్తకుడు ఏమైపోయాడో తెలియలేదు. యక్షుని శాపం వల్లనే అతని రూపం మారిందని తరువాత తెలియవచ్చింది. ప్రస్తుతం చారుమతిగా మీ చిత్రసేనుల వారి భోగకాంతగా ఉన్నది మా దత్తకుడు అవునో కాదో.. తమరే తేల్చాలి. ముందుగా యక్షుణ్ని రక్షించాల్సి ఉంది. అలాగే మా దత్తకుడికి కాబోయే ఇల్లాలిని, నేను పెళ్లాడాలనుకున్న అమ్మాయిని వెంటపెట్టుకుని, ఈ నగరానికి వచ్చాను. వాళ్లిద్దరూ ఏమయ్యారో కూడా తెలియరావడం లేదు. దీనిని మీరే కనిపెట్టాలి" అని వేడుకున్నాడు. తరువాతి విన్నపం గోనర్దీయుడు వినిపించాడు. "ప్రభూ! మీకు మార్గమధ్యంలో సాయం చేసిన ఘోటకముఖుడు మా మిత్రుడే. అతను ఏమయ్యాడో తెలియకుండా ఉంది. అతణ్ని కూడా మీరు రక్షించాలి. భైరవుణ్ని పట్టుకుని, యక్షుడేమయ్యాడో ఆరాతీస్తే తప్ప అసలు విషయం బయటపడదు!"...వారి విన్నపాలు విన్న తరువాత భోజమహారాజు.. "ఇదంతా తేలికగా జరిగే వ్యవహారం కాదు. మరో రెండుమూడు రోజులలో భైరవుడి ప్రదర్శన జరగనున్నది. ఆనాటికి వాడిపని చెబుతాం. అప్పటివరకు మీరు విశ్రాంతి తీసుకోండి" అని చెప్పి ఆనాటికి సభ చాలించాడు.

### మరునాడు పొద్దుటిపూట..

ఐదుగురు మిత్రులూ ఒక ఇంటి చావడిలో కూర్చుని ఉన్నారు. అక్కడికొక ఎడ్లబండి వచ్చి ఆగింది. దానిలోంచి ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు దిగారు. మిత్రులందరూ వెళ్లి ఆ వచ్చినవాణ్ని కౌగిలించుకున్నారు. అతనే ఘోటకముఖుడు. ఆ స్త్రీలు లోనికి వెళ్లారు. కుశల ప్రశ్నలు పూర్తయ్యాక ఘోటకముఖుడు తన కథనిలా చెప్పాడు. "ఆనాడు నేను భోజరాజుగారికి తన ఇల్లాలిని చెరబట్టినవాణ్ని చూపించడానికి ఏకశిలానగరం వెళుతుంటే, దారిమధ్యలో వాడే ఎదురుపడ్డాడు. భోజరాజుగారిని ఒక మేకగా మార్చివేశాడు. నా మీదికి కుక్కలను ఉసిగొల్పాడు. నేను వాటినుంచి తప్పించుకోవడానికి పరుగుపెట్టాను. కొంతదూరం నన్ను తరిమిన తరువాత ఆ కుక్కలు ఏమయ్యాయో తెలియదు. నేను మళ్లీ అడవి మధ్యలో దిక్కుతోచక నిలబడ్డాను. అటువంటి సమయంలో నాకొక ఆడగుర్రం కనిపించింది. నాకు గుర్రపు స్వారీ వచ్చు కనుక, నేను దానిపై ఎక్కి పశ్చిమోత్తర దిశగా వెళ్లడానికి ప్రయత్నించాను. కానీ దారితప్పాను. ఆ గుర్రం నన్ను అడవిలో ఒక విచిత్రమైన ప్రదేశానికి తీసుకుపోయింది. అక్కడొక కుటీరం కనిపించింది. అందులో మనుషులు ఉంటారని తలచి తలుపు తట్టాను. అది దగ్గరికి వేసి ఉంది. ఎవరి అలికిడి కనిపించలేదు. లోపలికి ప్రవేశించాను. స్వల్పంగా సామగ్రి ఉంది. తిన్నగా పెరటిలోకి పోయాను. అక్కడొక నుయ్యి ఉంది. నీళ్లు తోడుకుని, కడుపునిండా తాగాను. మళ్లీ లోపలికి వచ్చి పరిశీలించగా ఆ గుడిసెలో ఒక గదిమాత్రం తాళం వేసి ఉండటాన్ని గమనించాను. ఈవలికి వచ్చాను. నేను ఎక్కి వచ్చిన గుర్రం అక్కడే ఉంది. నేను దానికి కృతజ్ఞతా సూచకంగా మెడ నిమురుతూ లక్షణాలు పరిశీలించసాగాను. దాని మెడలో ఏదో తాయెత్తు కట్టి ఉండటం చూసి, దానిని లాగి వేశాను. నా కళ్లెదురుగానే ఆ గుర్రం ఒక వృద్ధ స్త్రీగా మారిపోయింది.

### నేను ఆశ్చర్యపడుతూ..

"అవ్వా! ఎవరు నువ్వు? ఎందుకిలా గుర్రంలా మారిపోయావు?" అని ప్రశ్నించాను. అప్పుడామె ఇలా చెప్పింది. "బాబూ! ఈ కుటీరం నాదే. మేము సారస్వత బ్రాహ్మణులం. నా భర్తతో కలిసి ఇక్కడ చాలాకాలం కాపురం చేశాను. నా పేరు రాధ. నా పుత్రిక పేరు మిత్రవింద. నా భర్త మరణానంతరం నేను ఆ బాలికను ప్రాణంలా చూసుకుంటూ వచ్చాను".

### అని అంతవరకూ చెప్పి..

"రా నాయనా! లోపలికి వెళదాం. నీకు వంట చేస్తాను. ఎన్నాళ్లయిందో కమ్మని భోజనం చేసి. ఈలోపుగా నువ్వు స్నానం చెయ్యి. భోజనం చేస్తుండగా మిగిలిన కథ చెబుతాను" అన్నది. నేను అలాగే చేశాను. ఆమె వంట చేస్తుండగా ఆమెతో కొంత సంభాషించాను. ఇందాకా తాళంపెట్టిన గదిలోంచి ఆమె కావాల్సిన వస్తువులన్నీ తీసుకువచ్చి.. అరగంట వ్యవధిలో అనేక రుచులతో భోజనం తయారుచేసింది. నాకు పెరటిలో భోజనం వడ్డించింది. కథ వినేటప్పుడు నా ఏకాగ్రతకు భంగం రాకుండా.. ఆమె వడ్డన చేసేటప్పుడు నా ఆకలికి ఏ మాత్రమూ అడ్డంకి లేకుండా తరువాతి కథ ఇలా చెప్పింది. "నా కూతురికి పన్నెండేళ్ల వయస్సున్నప్పుడు.. ఒకనాటి రాత్రి పెద్ద వర్షం పడే సూచనలు కనిపిస్తున్నాయి. మెరుపులు మెరుస్తున్నాయి. ఆ మెరుపుల వెలుగులో గుర్రమెక్కి ఒక రాజపురుషుడు మా తలుపు తట్టాడు. 'అమ్మా! ఈ రాత్రి మీ ఇంట ఉండవచ్చా? బయట చలితీవ్రత ఎక్కువగా ఉంది. వాన పడేలా ఉంది' అని కోరాడు. నేను అంగీకరించి లోనికి ఆహ్వానించాను. అతనికి వంటచేసి పెట్టాను. నిద్రించడానికి మంచమిచ్చాను.

### తెల్లవారిన తరువాత అరుగుమీద కూర్చుని..

'అమ్మా! నిన్ను మరువను. నువ్వు ఒంటరిగా ఈ అరణ్యంలో ఉండటానికి కారణం ఏమిటి? నీకు పిల్లలెందరు?' అని ప్రశ్నించాడు. అప్పుడు నా కూతురిని లోపలినుంచి పిలిచాను. కొద్దిసేపు దాని అందాన్ని చూసి, అతను మైమరిచిపోయినట్లు కనిపించాడు. 'ఉన్న ఊరు, కన్నతల్లి ఒక్కలాంటివి అని చెబుతారు కదా బాబూ! అయినా మాకిక్కడ ఏ లోటూ లేదు. మాకు చాలా పశువులున్నాయి. కావాల్సినంత పచ్చిక ఉంది. మాకు సరిపడేంత ధాన్యం ఫలిస్తుంది. ఇంక ఇది నా కూతురు.. పేరు మిత్రవింద. దీనికి త్వరలో పెళ్లిచేయాలి' అని చెప్పాను. ఇంతలో గుర్రాలమీద పలువురు రాజభటులు వచ్చారు. 'జయము జయము మహారాజా!' అని అతనికి వందనం చేశారు. అప్పుడు విచారించగా ఆయన వరాహ ద్వీపాధిపతి అని తెలిసింది. అతను తన పరివారం వెనుక వెళ్లడానికి ఇష్టంలేక నాలుగురోజులపాటు ఇక్కడే ఉండిపోయాడు. ఐదోరోజున నా కూతురిని గాంధర్వవిధిని వివాహమాడాడు. నన్నుకూడా తనతోపాటు తమ ద్వీపానికి రమ్మని కోరాడు. కానీ నేను అంగీకరించలేదు. అప్పుడతను.. 'ఏ అవసరం వచ్చినా మమ్మల్ని మరిచిపోవద్దు' అని చెప్పి నా కూతురిని తీసుకుని వెళ్లిపోయాడు. అప్పటినుంచి ఒంటరిగానే ఉంటున్నాను. ఒకనాడు ఇక్కడికో తాంత్రికుడు వచ్చాడు. అతని దగ్గర చాలా పశువులున్నాయి. వాటితోపాటు క్రూరమృగాలు ఉన్నాయి. నేనతనికి అడ్డం వెళ్లాను. 'బాబూ! నీ మృగాలు మా పశువులను బెదిరిస్తున్నాయి. కాస్త దూరంగా తోలుకువెళ్లు' అని కోరాను.

### అందుకతడు కన్నెర్ర చేస్తూ..

'ఈ అడవిపై నాకు అధికారం ఉంది. నా ఇష్టం వచ్చినచోట నా మృగాలను తిప్పుకొంటాను' అన్నాడు. 'ఈ అడవిపై నీకు అధికారం ఉందని నువ్వు చెబితే.. నీ పశువులపై, మృగాలపై నాకు అధికారం ఉందని నేను చెబితే నీకు కోపం వస్తుందేమో! భగవంతుడి సృష్టి అందరికీ సమానం కదా!' అని నేను చెప్పేసరికి అతనికి పెద్ద కోపం వచ్చింది. నా నెత్తిపై ఏదో పసరుపూసి నన్నొక గుర్రంగా చేశాడు. ఆ తరువాత జరిగినవన్నీ స్వప్నప్రాయంగా ఉన్నాయి. ఇంతకాలానికి నువ్వు నాకు శాపవిమోచనం కలిగించావు. నా ఇంటికి మళ్లీ నేను నేనుగా తిరిగివచ్చాను. నీకు ఏం కోరినా ఇవ్వాలని ఉంది".. అని ముసలమ్మ పలికిన మాటలు విని నాకు ఆశ్చర్యం కలిగించాయి. "అవ్వా! పేదదానివి. ఈ కీకారణ్యంలో ఉన్నదానివి. నువ్వు నాకేం ఇవ్వగలవు?" అని అడిగాను.

### అందుకామె..

"బాబూ! నా దగ్గర కుబేరుని వద్దకూడా లేని ధనరాశులు ఉన్నాయి. ఇందాక మా కొట్టుగదిలోంచి వంటసామాన్లు తీసుకొచ్చాను కదా.. అలాగే నువ్వేం కోరినా తేగలను!" అని చెప్పింది. నాకు ఆశ్చర్యం వేసింది. "అవ్వా! ఈ సంగతి మరెవ్వరికీ చెప్పబోకు. నిన్ను దోచుకోగలరు" అన్నాను. "బాబూ! నువ్వు ప్రాణదాతవు కనుక నీకు, అల్లుడు కనుక ఆ మహారాజుకు చెప్పాను. ఈ సంగతులు నా కూతురికి కూడా సరిగా తెలియవు" అన్నది అవ్వ. ఘోటకముఖుడు తన కథను ఇంకా కొనసాగించాడు.

---

## ఈ ఆహారాలను రోజూ తింటే చాలు

# మీ ఎముకలు ఉక్కులా మారుతాయి

పూర్వం మన పెద్దలు క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాలను తినేవారు. అందుకనే వారు వయస్సు మీద పడినప్పటికీ దృఢంగా ఉండేవారు. ఎంతో కష్టమైన పనులను సైతం వృద్ధాప్యంలో అవలీలగా చేసేవారు. అయితే శారీరకంగా దృఢంగా ఉండేందుకు కావల్సిన మినరల్స్‌లో క్యాల్షియం కూడా ఒకటి. ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడంలో క్యాల్షియం ఎంతో ముఖ్య పాత్రను పోషిస్తుంది. కనుక క్యాల్షియం ఉండే ఆహారాలను మనం రోజూ తీసుకోవాలి. ఈ ఆహారాల వల్ల మనకు ఇతర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. క్యాల్షియం ఉండే ఆహారాలను రోజూ తీసుకోవడంతోపాటు విటమిన్ డి కూడా అందేలా చూసుకోవాలి. దీంతో మన శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. ఎముకలు ఆరోగ్యంగా ఉంటాయి.

### అంజీర్ పండ్లు..

క్యాల్షియం సమృద్ధిగా ఉండే ఆహారాల్లో అంజీర్ పండ్లు కూడా ఒకటి. ఇవి మనకు మార్కెట్‌లో డ్రై ఫ్రూట్స్ రూపంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. అంజీర్ పండ్లను రోజూ రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. రోజుకు ఒక కప్పు అంజీర్ పండ్లను తింటే సుమారుగా 121 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం పొందవచ్చు. అలాగే ఈ పండ్లలో ఉండే పొటాషియం హైబీపీని నియంత్రిస్తుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంజీర్ పండ్లలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది అధిక బరువును తగ్గించడంతోపాటు జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అంజీర్ పండ్లలో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత నుంచ బయట పడవచ్చు.

### నారింజ పండ్లు..

ఒక పెద్ద నారింజ పండును తినడం వల్ల మనకు సుమారుగా 74 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంద. నారింజ పండ్లలో ఉండే విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ పండ్లను తినడం వల్ల విటమిన్ డి ని కూడా పొందవచ్చు. దీంతో శరీరం క్యాల్షియంను సులభంగా శోషించుకుంటుంది. అలాగే సార్డైన్ అనే చేపలను 120 గ్రాముల మేర తింటే దాదాపుగా 351 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. వీటి ద్వారా విటమిన్ బి12 ను కూడా పొందవచ్చు. ఇది మెదడు, నాడీ వ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది.


### బెండకాయలు, బాదంపప్పు..

బెండకాయల్లోనూ క్యాల్షియం సమృద్ధిగానే ఉంటుంది. ఒక కప్పు బెండకాయలను తింటే సుమారుగా 82 మిల్లీగ్రాముల మేర క్యాల్షియంను పొందవచ్చు. అలాగే బెండకాయల ద్వారా మనకు విటమిన్ బి6, ఫోలేట్ లభిస్తాయి. ఆరోగ్యానికి బాదంపప్పు కూడా ఎంతగానో మేలు చేస్తుంది. రోజూ 30 గ్రాముల మేర బాదంపప్పును తింటే సుమారుగా 75 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. బాదంపప్పును రాత్రిపూట నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం పొట్టు తీసి బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. దీంతో క్యాల్షియంను సమృద్ధిగా పొందవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల క్యాల్షియం సమృద్ధిగా లభిస్తుంది. దీంతో ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా మారుతాయి.



---

# భయం భయంగా..భాన్‌గఢ్ చూసొద్దామా!





పగలంతా ఆ రాతికోట బంగారు వన్నెలో వెలిగిపోతూ దర్శనమిస్తుంది. చీకటి పడేకొద్దీ దడపుట్టిస్తుంది. లేని ధైర్యం కూడదీసుకున్నా.. అనుమానం పెనుభూతమై వెంటాడుతుంది. దీనికితోడు ఓ నవ్వు లీలగా పలకరిస్తుంది. పట్టించుకుంటే ఫర్వాలేదు! భ్రమ అనుకొని అక్కడే ఉండిపోతేనే సమస్య!! తొలుత వినసొంపుగా అనిపించిన నవ్వు.. అంతలోనే వికటాట్టహాసంగా మారిపోతుంది. ఆ భయహాసానికి మువ్వల సవ్వడి కోరస్ పాడుతుంది. చుట్టూ ఎవరూ ఉండరు.. చీకటి తప్ప! ఒళ్లు గగుర్పాటుకు గురిచేసే ఇలాంటి అనుభవం రాజస్థాన్‌లోని భాన్‌గఢ్ కోటకు వచ్చినవాళ్లకు తప్పకుండా కలుగుతుందని కొందరు చెబుతారు! దెయ్యాలు ఉన్నాయా? లేదా? ఎప్పటికీ తెమలని ప్రశ్న. ఉన్నాయని నమ్మేవారు వాటిని చూశామని బలంగా చెప్పలేరు! లేవని వాదించేవాళ్లు దెయ్యాల దిబ్బగా పేరున్న చోట్లకు నిర్భయంగా వెళ్లిన దాఖలాలూ తక్కువే! ఈ తర్కవితర్కాలు పక్కనపెడితే.. ప్రతికూల శక్తులకు నెలవుగా ఉన్న ప్రాంతాలు ఇప్పుడు పేరుమోసిన పర్యాటక కేంద్రాలుగా అలరారుతున్నాయి. అక్కడున్నది దెయ్యమా, మన భ్రమా పక్కనపెడితే.. అచ్చోటికి వెళ్లినవాళ్లకు హారర్ సినిమా ఒంటరిగా చూసిన అనుభూతి కలుగుతుంది. గుంపుగా వెళ్లినా.. దిక్కులు చూస్తూ, బిక్కుబిక్కుమంటూ కాలాన్ని భారంగా గడుపుతుంటారు. అలా ఉత్సాహంగా వెళ్లి, భయంగా కాలక్షేపం చేసే నెలవుల్లో భాన్‌గఢ్‌లోని రత్నావతి కోట ఒకటి. రాజస్థాన్‌లోని అల్వార్ జిల్లాలో ఉంటుంది భాన్‌గఢ్. పట్టపగలు వేలమంది మనసులు దోచుకునే భాన్‌గడ్ అందాలు.. రాత్రయ్యిందంటే అంతమందినీ భయపెడుతుంటాయి. దీనికి నిదర్శనంగా కోట ప్రాంగణంలో పురావస్తుశాఖ ఏర్పాటు చేసిన సూచిక కనిపిస్తుంది. 'సూర్యోదయానికి ముందు, సూర్యాస్తమయం తర్వాత కోటలోకి ప్రవేశం నిషిద్ధం. అలా కాకుండా ఎవరైనా కోటలోకి ప్రవేశిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం' అని ఆ ప్రకటన సారాంశం. 15వ శతాబ్దానికి చెందిన ఈ కోటలో.. రాజప్రాసాదాలు, ఆలయాలు, మండువా లోగిళ్లు, భారీ ద్వారాలు, ఈత కొలనులు, మంచినీళ్ల బావులు ఇలా ఎన్నో అద్భుతాలు దాగున్నాయి. వీటన్నిటినీ తేరిపారా చూసి సాయంత్రానికి పర్యాటకులు తిరుగు ప్రయాణం అవుతారు. అక్కడ ఉండటానికి మాత్రం నిబంధనలు ఒప్పుకోవు. అందుకు కారణం రత్నావతి నవ్వు అని చెబుతుంటారు స్థానికులు. మొఘల్ చక్రవర్తి అక్బర్ సేనాధిపతి మాన్‌సింగ్ సోదరుడు మాధోసింగ్ అధీనంలో ఉండేది భాన్‌గఢ్ కోట. మొఘలుల ప్రాభవం తగ్గాక భాన్‌గఢ్ కోటపై శత్రురాజుల కన్నుపడింది. అదే కోటలో రత్నావతి అనే అపురూప సౌందర్యరాశి ఉండేది. ఒకసారి భాన్‌గఢ్‌కు వచ్చిన ఓ మాంత్రికుడు అనుకోకుండా రత్నావతిని చూశాడట. ఆమె అందానికి పరవశుడై, రత్నావతిని తన వశం చేసుకోవాలని అనుకుంటాడు. ఇందుకోసం మంత్రించిన అత్తరును ఆమెపై చల్లాలని భావిస్తాడు. అది గ్రహించిన రత్నావతి ఆ అత్తరు సీసాను బండకేసి బాదడంతో.. బండ పగిలి రాళ్లన్నీ మాంత్రికుడిపై పడ్డాయట. తీవ్ర గాయాలపాలైన ఆ మాంత్రికుడు.. రత్నావతి తనను తిరస్కరించిందన్న అక్కసుతో 'ఈ కోట నాశనమవుతుంది' అని శపించి కన్నుమూశాడు. ఈ సంఘటన జరిగిన ఏడాదిలోనే అజబ్‌గఢ్ రాజు భాన్‌గఢ్‌పైకి దండెత్తి వచ్చాడు. కోటను స్వాధీనం చేసుకున్నాడు. శత్రువులకు చిక్కితే మానప్రాణాలు దక్కవని భావించిన రత్నావతి, కోటలోని మహిళలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందట. నాటి నుంచి ఆ కోట నిర్మానుష్యంగా మారిపోయింది. బలవన్మరణానికి పాల్పడిన రత్నావతి సహా మిగిలిన మహిళలంతా ఆత్మలుగా ఆ కోటలోనే నేటికీ సంచరిస్తున్నారని స్థానికుల మాట! ఇప్పటికీ రాత్రిపూట ఆ కోటలో వింత శబ్దాలు, నవ్వులు వినిపిస్తాయని నమ్మకంగా చెబుతారు. ఐదు దశాబ్దాల కిందట రాత్రిపూట కోటలోకి కొందరు ప్రవేశించారనీ, తర్వాత కొన్నాళ్లకు వాళ్లంతా రకరకాల కారణాలతో మృత్యువాతపడ్డారని అంటుంటారు! ఇందులో నిజమెంతో ఆ రత్నావతికే తెలియాలి!! ఈ చరిత్రంతా పక్కనపెడితే.. రాజస్థాన్ పర్యాటక సిగలో భాన్‌గఢ్ వజ్రపు తునకలా మెరిసిపోతుంటుంది. రోజూ వందలమంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. వారాంతాల్లో ఈ సంఖ్య వేలు దాటుతుంది. పొద్దంతా కోటలో దర్జాగా విహరిస్తారు. సాయంత్రాలు.. హోటల్ గది నుంచి కోటవైపు భయం భయంగా చూస్తుంటారు. ఆ క్షణం వాళ్ల మనసులో కలిగిన భావాలను చిలువలు పలువలు చేసి తమవారితో కథలుగా పంచుకుంటారు. ఇంతకీ ఈ భయం గొలిపే పర్యాటక కేంద్రం భాన్‌గఢ్‌కు ఎలా వెళ్లాలనే కదా! ఈ కోట రాజస్థాన్ రాజధాని జైపూర్ నుంచి 65 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. బస్సులు, ట్యాక్సీల్లో వెళ్లొచ్చు. డిసెంబర్‌లో భాన్‌గఢ్ విహారం పసందుగా ఉంటుంది!

### తీవ్ర గాయాలపాలైన ఆ మాంత్రికుడు..

రత్నావతి తనను తిరస్కరించిందన్న అక్కసుతో 'ఈ కోట నాశనమవుతుంది' అని శపించి కన్నుమూశాడు. ఈ సంఘటన జరిగిన ఏడాదిలోనే అజబ్‌గఢ్ రాజు భాన్‌గఢ్‌పైకి దండెత్తి వచ్చాడు. కోటను స్వాధీనం చేసుకున్నాడు. శత్రువులకు చిక్కితే మానప్రాణాలు దక్కవని భావించిన రత్నావతి, కోటలోని మహిళలతో కలిసి ఆత్మాహుతి చేసుకుందట.

---

# అవిశ్వాస తీర్మానంలో ఓడిన ఫ్రాన్స్ ప్రధాని వ్యతిరేకంగా 331 మంది ఓటేశారు



పారిస్: ఫ్రాన్స్ ప్రధాని మైఖేల్ బార్నియర్ కు చుక్కెదురైంది. జాతీయ పార్లమెంట్‌లో జరిగిన అవిశ్వాస తీర్మానంలో ఆయన ఓడిపోయారు. దీంతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. అతివాద, వామపక్ష నేతలందరూ బార్నియర్‌కు వ్యతిరేకంగా ఓటేశారు. బడ్జెట్ కేటాయింపులపై మొదలైన రగడ.. ప్రధాని పీఠానికే ఎసరుపెట్టింది. సోషల్ సెక్యూర్టీ బడ్జెట్ ప్లాన్ నేపథ్యంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 49.3 ద్వారా అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అవిశ్వాసంలో ఓడిన ప్రధాని బార్నియర్.. ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని నడపనున్నారు. మాజీ ప్రధాని గాబ్రియల్ అటల్ కూడా ఇలాగే తమ ప్రభుత్వాన్ని నడిపిన విషయం తెలిసిందే. ఆపద్ధర్మ ప్రభుత్వం కొత్త చట్టాలను రూపొందించే వీలు ఉండదు. అయితే అధ్యక్షుడు మాక్రన్ కొత్త ప్రధానిని నామినేట్ చేసే అవకాశాలు ఉన్నాయి. దానికి మాత్రం ప్రత్యేకమైన డెడ్‌లైన్ ఏదీ లేదు. 24 గంటల్లో దీనిపై నిర్ణయం తీసుకోనున్నట్లు అధ్యక్షుడు మాక్రన్ తెలిపారు. ప్రస్తుత పార్లమెంట్‌లో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ లేని కారణంగా.. కొత్త ప్రధాని ఎన్నిక సంక్లిష్టంగానే మారనున్నది. కొత్త ప్రధాని ఎవరు అవుతారన్న దానిపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత సైనిక శాఖ మంత్రి సెబాస్టియన్ లెకోర్న్ పేరు వినిపిస్తున్నది. సెంట్రిస్టు మోడెమ్ పార్టీ నేత ఫ్రాంకోయిస్ బేరౌ పేరు కూడా ప్రస్తావనలో ఉన్నది. వామపక్ష ఎన్ఎఫ్‌పీ కూటమి మాత్రం ఆర్థికవేత్త లూసి కాస్టెట్స్ పేరును ప్రస్తావిస్తున్నది. దేశాన్ని పాలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల కాస్టెట్స్ పేర్కొన్నారు.

# జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా?




ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది.

బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ గురించి కొత్తగా పరిచయం చేయనక్కర్లేదు. అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ తక్కువ టైమ్ లోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తన అందంతో గ్లామర్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనదైన ముద్ర వేసుకున్న జాన్వీ కెరీర్ స్టార్టింగ్ లో పెద్దగా హిట్లు అందుకుంది లేదు. అయినప్పటికీ జాన్వీ గ్లామర్ కారణంతో మంచి ఆఫర్లు అందుకుంటూనే వస్తుంది. గ్లామర్ పాత్రలకే పరిమితమైన జాన్వీ ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఈ నేపథ్యంలోనే ఇప్పటికే జాన్వీ దాదాపు పది సినిమాలు చేసింది. కానీ వాటిలో ఏ సినిమాతోనూ జాన్వీ నటిగా తన సత్తా ఏంటో ప్రూవ్ చేసుకోలేకపోయింది. ఇప్పటివరకు జాన్వీ చేసిన ఏ పాత్రా ఆమెలోని టాలెంట్ ను బయటకు తీసుకొచ్చే స్కోప్ ను ఇవ్వలేదు. సౌత్ లో ఎన్టీఆర్ తో చేసిన దేవర లో కూడా జాన్వీ గ్లామర్ కే పరిమితమైంది తప్పింది నటనకు ప్రాధాన్యత లేదు. జాన్వీ ఆశలన్నీ పెద్ది పైనే! దీంతో యాక్టింగ్ పరంగా జాన్వీ ఆడియన్స్ లో ఎలాంటి ఆదరణ అందుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు జాన్వీ తన ఆశలన్నింటినీ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తో చేస్తున్న పెద్దిపై పెట్టుకుంది. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న పెద్దిలో జాన్వీ హీరోయిన్ గా కనిపించనుండగా, రీసెంట్ గా మూవీ నుంచి రిలీజైన చికిరి సాంగ్ లో ఆమె స్క్రీన్ ప్రెజెన్స్ ఆడియన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ చికిరి సాంగ్ తో ఆకట్టుకున్న జాన్వీ అంతేకాదు, పెద్ది మూవీలో జాన్వీ కోసం బుచ్చిబాబు చాలా మంచి పాత్రను రాశారని, పెద్దిలో జాన్వీ క్యారెక్టర్ కథను ముందుకు నడిపే విధంగా ఉంటూనే, ఆ పాత్రకు చాలా వెయిట్ ఉంటుందని అంటున్నారు. ఇప్పటికే చికిరి సాంగ్ మిలియన్ల వ్యూస్ ను అందుకుని చార్ట్‌బస్టర్ గా నిలవగా, చరణ్ డ్యాన్స్ మూమెంట్స్, జాన్వీ గ్లామర్ సాంగ్ ను రిపీట్స్ లో చూసేలా చేస్తున్నాయి. చూస్తుంటే జాన్వీ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బ్రేక్ పెద్ది మూవీతో దక్కేట్టుంది.

# గ్లింప్స్ ఈవెంట్ తోనే రికార్డు కొట్టనున్న మహేష్- జక్కన్న

**అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు.**



సోషల్ మీడియాలో ఇప్పుడు చర్చంతా సూపర్ స్టార్ మహేష్- దర్శకధీరుడు రాజమౌళి సినిమాపైనే ఉంది. సినిమా మొదలైనప్పటి నుంచి ఎలాంటి అప్డేట్లు పంచుకోని డైరెక్టర్ జక్కన్న ఈ నెలలో భారీ ఈవెంట్ ప్లాన్ చేయడంతో సినీ ప్రియుల చూపంతా ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ వైపే మళ్లింది. అందులోనూ నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్ పోస్టర్ రిలీజ్ చేసి ఇండస్ట్రీ చూపంతా తన వైపునకు తిప్పుకున్నారు. ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి రాజమౌళి తన సినిమాను అందరిలా కాకుండా భిన్నంగా చూపించాలనుకుంటారు. ప్రమోషన్స్ లోనూ డిఫరెంట్ చూపిస్తారు. ఇప్పుడు ఈ సినిమాకు కూడా అదే ఫాలో అవుతున్నారు. అందరూ పాటలకు, ట్రైలర్ కు, ప్రీ రిలీజ్ కు ఈవెంట్ నిర్వహిస్తే.. జక్కన్న ఏకంగా ఇందులో టైటిల్, మహేష్ బాబు ఫస్ట్ లుక్ రివీల్ చేసేందుకే ఈవెంట్ ప్లాన్ చేశారు. ఇది ఈ నెల 15న హైదరాబాద్ రామోజీ ఫిల్మ్ సిటీ లోనే గ్రాండ్ గా జరగనుంది. ఈ ఈవెంట్ కోసం భారీ సెటప్ ఏర్పాటు చేయిస్తున్నారు. ఇందులో గ్లింప్స్ కూడా వచ్చే ఛాన్స్ ఉంది. ఇప్పటికే పనులు ప్రారంభమైపోయాయి. వేడుకకు 130 అడుగుల వెడల్పు, 100 అడుగుల ఎత్తైన భారీ ప్లాట్ ఫామ్ సిద్ధం చేస్తున్నారు. భారతీయ సినీ చరిత్రలో ఈ రేంజ్ లో ఈవెంట్ స్టేజ్ సెట్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఘనత కూడా జక్కన్నకే దక్కనుంది. ఈ సెటప్ కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అంతేకాకుండా ఈ ప్రోగ్రామ్ జియో హాట్స్టార్ ఓటీటీ ప్లాట్ ఫామ్ లో లైవ్ స్ట్రీమింగ్ కూడా కానుంది. ఇది కూడా ఒక రకమైన రికార్డే కానుంది. ఓ సినిమాకు సంబంధించి గ్లింప్స్ రిలీజ్ ఈవెంట్ లైవ్ స్ట్రీమింగ్ అవ్వడం తొలిసారి. అయితే రాజమౌళి ఇప్పటికే అభిమానులకు హామీ ఇచ్చారు. ఈ నవంబర్ లో భారీ సర్ ప్రైజ్ ఉంటుందని చెప్పారు. ఆయన చెప్పారంటే, చేస్తారంతే అనే నమ్మకం ఫ్యాన్స్ లో కూడా ఉంది. నిన్న పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా పోస్టర్ విడుదల చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %ూాఽజవతీఽంవఎవత్% ఈ పోస్టర్ చూస్తేనే ఏదో గట్టిగా ప్లాన్ చేస్తున్నారని అనిపిస్తుంది. తెలుగులో ఇప్పటిదాకా ఎవరూ టచ్ చేయని జానర్ ను చూపించనున్నాడు. ఇక రానున్న వారంలో కూడా మరికొన్ని అప్డేట్లు ఇచ్చే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం మూవీటీమ్ క్లైమాక్స్ షూటింగ్ లో బిజీ బిజీగా ఉంది. హీరోయిన్ గా నటిస్తున్న ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్ వచ్చేసింది. కీలక పాత్రలపై సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. గ్లోబ్ ట్రాటర్ గా ఇది పాన్ వరల్డ్ రేంజ్ రానుంది.

# పెద్ది సాంగ్ రెస్పాన్స్ ఎలా ఉంది?

**రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి.**



రామ్ చరణ్, బుచ్చిబాబు, ఏ.ఆర్. రెహమాన్.. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' పై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ అంచనాల మధ్య, సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ "చికిరి చికిరి" విడుదలైంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తుందన్న ఆసక్తి అందరిలోనూ కనిపించింది. 24 గంటలు గడిచేసరికి, ఈ పాటకు సంబంధించిన గణాంకాలు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. మొదటి 24 గంటల్లో ఈ పాట యూట్యూబ్‌లో ఆకట్టుకునే నంబర్లను నమోదు చేసింది. అన్ని భాషల్లో కలిపి ఈ పాట 29.19 మిలియన్ వ్యూస్‌ను సాధించినట్లు మేకర్స్ ప్రకటించారు. ఇది సౌత్ ఇండియా సినిమా పాటల పరంగా ఒక బలమైన ఓపెనింగ్ అని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ వ్యూస్ ద్వారా 'పెద్ది' సినిమాకు ఉన్న హైప్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి వ్యూస్ మాత్రమే కాదు, లైక్స్ పరంగా కూడా ఈ పాట గట్టిగానే రిజిస్టర్ అయింది. మొదటి 24 గంటల్లోనే "చికిరి చికిరి" సాంగ్ 676.4 (6.7 లక్షలకు పైగా) లైక్స్‌ను దక్కించుకుంది. ఇది తెలుగు ఫిలిం ఇండస్ట్రీ చరిత్రలో టాప్ 4వ స్థానం కావడం గమనార్హం. ఈ రేంజ్ నంబర్లకు ప్రధాన కారణం రామ్ చరణ్ అని స్పష్టంగా తెలుస్తోంది. ఆయన కొత్త రగ్గడ్ లుక్, జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో వేసిన ఎనర్జిటిక్ డ్యాన్స్ స్టెప్స్ విజువల్‌గా పాటను మరో స్థాయికి తీసుకెళ్లాయి. చాలా కాలం తర్వాత చరణ్ నుంచి ఫ్యాన్స్ కోరుకునే డ్యాన్స్ మూమెంట్స్ దొరకడంతో, విజువల్స్‌కు భారీ రెస్పాన్స్ వస్తోంది. %ూాశ్రీంశీ =ఘుం% – హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ అయితే, ఆడియో పరంగా ఇది మిక్స్ డ్ టాక్ ని అందుకుంటోంది. ఇది ఏ.ఆర్. రెహమాన్ మార్క్ సాంగ్ అని, విన్న వెంటనే కాకుండా, వినగా వినగా ఎక్కే (స్లో పాయిజన్) మెలోడీ అని కొందరు అభిప్రాయపడుతున్నారు. మోహిత్ చౌహాన్ సాఫ్ట్ వాయిస్‌ను ఇలాంటి పక్కా రూరల్ పాటకు వాడటం ఒక కొత్త ప్రయోగం. మొత్తంగా చూస్తే, "చికిరి చికిరి" ఆడియో ఒక ప్రయోగంలా ఉన్నప్పటికీ, రామ్ చరణ్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్, డ్యాన్స్.. ఆ ప్రయోగాన్ని కూడా సక్సెస్ వైపు నడిపించాయి. ఆడియో విజువల్స్ కలిసి పాటను పెద్ద హిట్ చేశాయి. 2026లో రానున్న సినిమాకు ఈ ఫస్ట్ సింగిల్ ఒక సాలిడ్ బేస్‌మెంట్ వేసిందని చెప్పొచ్చు.

# డే 1 రికార్డ్.. అఖండ 2 కొట్టగలదా?



2025 బాక్సాఫీస్ ప్రయాణం దాదాపు ఎండింగ్ కి వచ్చేసింది. ఈ ఏడాది చాలా భారీ సినిమాలు, భారీ అంచనాలతో థియేటర్లలోకి వచ్చాయి. కొన్ని హిట్టయ్యాయి, కొన్ని ఫ్లాప్ అయ్యాయి. కానీ, "ఓపెనింగ్ డే మానియా" అంటే ఏంటో చూపించింది మాత్రం రెండే రెండు సినిమాలు. ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర "డే 1" వంద కోట్ల క్లబ్‌లో చేరడం అనేది ఇప్పుడు కొత్త బెంచ్‌మార్క్‌గా మారింది. ఈ ఏడాది ఆ ఫీట్‌ను అందుకున్నవి రెండే సినిమాలు. ఈ లిస్ట్‌లో మొదటిది, కోలీవుడ్ నుంచి వచ్చిన సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ'. లోకేష్ కనగరాజ్ డైరెక్షన్‌లో విడుదలకు ముందు ఉన్న హైప్, రజనీ స్టైల్ కలిసి.. ఆ సినిమాకు మొదటి రోజు 100 కోట్లకు పైగా ఓపెనింగ్ తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత సినిమా ఫ్లాప్ అయినా, ఓపెనింగ్ మాత్రం రికార్డే. ఇక రెండోది, టాలీవుడ్ నుంచి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ'. పవన్ మానియాకు, సుజీత్ స్టైలిష్ టేకింగ్ తోడవ్వడంతో 'ఓజీ' కూడా ఫస్ట్ డే 100 కోట్ల క్లబ్‌లో ఈజీగా అడుగుపెట్టింది. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ఇప్పుడు, 2025 ముగింపులో అందరి కళ్లూ ఒకే ఒక్క సినిమాపై పడ్డాయి. డిసెంబర్ 5న రాబోతున్న 'అఖండ 2'. 'అఖండ'కు సీక్వెల్, బాలకృష్ణ బోయపాటి కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై అంచనాలు హై రేంజ్ లోనే ఉన్నాయి. ప్రశ్న ఇప్పుడు సినిమా హిట్టా ఫ్లాపా అని కాదు.. 'అఖండ 2' ఈ 100 కోట్ల ఓపెనింగ్ క్లబ్‌లో మూడో సినిమాగా నిలవగలదా? అనేది అసలు పాయింట్. 'అఖండ 2'కు ఉన్న పాజిటివ్ వైబ్స్ మామూలుగా లేవు. ఇది ఒక నార్మల్ సీక్వెల్ కాదు. బాలయ్య 'అఘోరా' గెటప్‌కు ఉన్న క్రేజ్, బోయపాటి మార్క్ 'పూనకాలు' తెప్పించే ఎలివేషన్స్, దానికి తోడు థమన్ మ్యూజిక్.. ఈ కాంబోకు తిరుగులేదు. ఫస్ట్ సింగిల్ "అఖండ తాండవం" కోసం ఏకంగా శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ లాంటి ఇద్దరు లెజెండ్స్‌ను దించడం చూస్తే, థమన్ ఏ రేంజ్‌లో ప్లాన్ చేశాడో అర్థమవుతోంది. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి అయితే, 100 కోట్ల ఓపెనింగ్ అనేది మాటలు కాదు. దానికి కేవలం తెలుగు రాష్ట్రాల్లో రికార్డులు బద్దలు కొడితే సరిపోదు. పాన్‌ఇండియా రేంజ్‌లో, ముఖ్యంగా హిందీ, తమిళ, కన్నడ మార్కెట్లలో కూడా ఒకేసారి భారీ ఓపెనింగ్ రావాలి. 'అఖండ' మొదటి భాగం తెలుగులో ఇండస్ట్రీ హిట్ రేంజ్ ఆడినా, దాని ఫస్ట్ డే వరల్డ్‌వైడ్ కలెక్షన్ 100 కోట్లు దాటలేదు. ఇప్పుడు సీక్వెల్, మొదటి భాగం కంటే 5 రెట్లు పెద్ద ఓపెనింగ్ తెస్తేనే ఈ ఫీట్ సాధ్యమవుతుంది. 'కూలీ'కి రజనీన్ లోకేష్ కాంబో, 'ఓజీ'కి పవన్ సుజీత్ క్రేజ్ వర్కవుట్ అయ్యాయి. మరి, బాలయ్య బోయపాటి అనే బ్రాండ్.. ఆ ఇద్దరు సూపర్ స్టార్ల ఓపెనింగ్ డే రికార్డును అందుకునేంత పవర్ చూపిస్తుందా? అనేది పూర్తిగా ట్రైలర్ క్రియేట్ చేయబోయే హైప్ మీదే ఆధారపడి ఉంది. ట్రైలర్ గనుక 'అఖండ 1'కి మించి "జాతర" మోడ్‌లో ఉంటే, ఈ రికార్డును కొట్టడం అసాధ్యమేమీ కాకపోవచ్చు.

# సైక్ సిద్ధార్థ్ టీజర్ రిలీజ్..

ఈ మధ్యకాలంలో సెన్సార్ బోర్డు ఎన్ని కోతలు విధించినప్పటికీ కూడా అటు దర్శకనిర్మాతలు ఏదో ఒక బూతు సన్నివేశాలను సినిమాలో పెట్టడం.. బూతు పదాలను వాడడం సహజం అయిపోయింది. ఒకప్పుడు బూతు మాట్లాడడం అంటేనే మహా పాపంగా భావించే కాలం నుండి నేడు సినిమాలలో కూడా ఈ పదాలను ఉపయోగించే స్థాయికి చేరుకున్నారు అంటే.. ఈ పదాలను ప్రజలు ఎంత అవలీలగా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ పదాలు వినడానికి కాస్త ఇబ్బందిగా ఉన్నా.. సినిమాలలో పదేపదే ఉపయోగిస్తూ.. చూసే ఒక వర్గం ఆడియన్స్ కి ఇబ్బంది కలిగిస్తున్నారు. ఇకపోతే ఇలాంటి పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డు చెప్పినా.. ఇవి సహజంగా వాడే పదాలే కదా అంటూ దర్శకనిర్మాతలు కూడా సమర్థించుకుంటున్నారు. అయితే ఇప్పుడు అలాంటి బూతు పదాలతోనే మనం ముందుకు రాబోతున్నారు నందు. ఏడాదిలోపే 5 విభిన్న పాత్రలు.. ప్రముఖ హీరో నందు తాజాగా నటించిన చిత్రం సైక్ సిద్ధార్థ.. తాజాగా హీరో క్యారెక్టరైజేషన్ ను రివీల్ చేస్తూ టీజర్ విడుదల చేశారు. వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి నందు హీరో మాత్రమే కాకుండా రచన కూడా అందించారు. ఆసియన్ సురేష్ సంస్థలు నిర్మాణ భాగస్వామ్యం కాగా.. క్యాస్టింగ్ లో యామిని భాస్కర్, ప్రియాంక రెబెకా తదితరులు నటిస్తున్నారు. స్మరణ్ సాయి సంగీతం అందిస్తున్నారు. సినిమా విషయానికి వస్తే.. తాజాగా విడుదల చేసిన టీజర్ లో హైదరాబాదులో ఉండే ఒక యువకుడి పాత్రలో నందు నటిస్తున్నట్లు చూపించారు. నగర వాతావరణం మనుషుల ప్రవర్తన చూసి విసిగిపోయిన సైకో తరహాలో మాటకు ముందు.. వెనుక బూతులు లేనిదే సంభాషణ చేయలేదు. స్నేహితుడైనా.. ప్రియురాలైనా.. ఈయన మాటలకు బెదిరిపోవాల్సిందే. యూత్ ని టార్గెట్ చేయడమే ఈ కథ ప్రధాన ఉద్దేశం గా అనిపిస్తుంది. ఇకపోతే ఆర్టిస్ట్ గా నందు మంచి పెర్ఫార్మర్ అయినప్పటికీ కనీసం ఫ్యామిలీతో కూర్చుని టీజర్ కూడా చూడలేనంత బూతులు ఇందులో పుష్కలంగా కనిపిస్తున్నాయి. మరి దీనిపై ఇటు ఆడియన్స్ లో అటు అభిమానులలో ఎలాంటి స్పందన లభిస్తుందో చూడాలి. ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి ఇక నందు విషయానికి వస్తే.. తెలుగు, తమిళ్ భాషా చిత్రాలలో నటుడిగా నటించడమే కాకుండా.. డబ్బింగ్ ఆర్టిస్టుగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు. నందు 2006లో వచ్చిన ఫోటో సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. ఆ తర్వాత ప్రేమించే రోజుల్లో, 100% లవ్, ఆటోనగర్ సూర్య, పాఠశాల, రభస, ఐస్ క్రీమ్ 2, పెసరట్టు, సవారి, సెహరి, బొమ్మ బ్లాక్ బస్టర్, ప్రసన్న వదనం వంటి చిత్రాలలో క్యారెక్టర్ ఆర్టిస్ట్ గానే కాకుండా హీరోగా కూడా తనకంటూ ఒక పేరు సొంతం చేసుకున్నారు నందు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఎప్పుడు విభిన్నమైన కథలతో ప్రేక్షకులను అలరించిన నందు మరో కొత్త సినిమాతో ప్రేక్షకులను




అలరించబోతున్నారు. మరి ఈ సినిమాతో నందు ఎలాంటి విజయాన్ని అందుకుంటారో చూడాలి. ఇకపోతే సింగర్ గీతామాధురిని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే.

# రేసు గుర్రం' నటుడికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు



రేసు గుర్రం చిత్రంలో తనదైన అద్భుత నటనతో అలరించిన బాలీవుడ్ నటుడు రవికిషన్ రాజకీయాల్లోను చురుగ్గా ఉన్న సంగతి తెలిసిందే. భాజపా ఎంపీగా ఆయన ప్రజా జీవితంలో సేవాకార్యక్రమాలతో మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే ఆయనకు పంజాబీ డాన్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో బెదిరింపు కాల్ రావడం సంచలనమైంది. రవికిషన్ ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భాజపా తరపున స్టార్ క్యాంపెయినర్ గా ఉన్నారు. %ూాశ్రీంశీ =ఘుం% – ఆ నెంబర్ నాది కాదు.. రియాక్ట్ అవకండి మేం అతడిని చూసుకుంటాం! అంటూ హత్యా బెదిరింపును ఎదుర్కొన్నాడు. కాల్ చేసిన వ్యక్తులు తాము లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ కి చెందిన వాళ్లమని చెప్పుకున్నట్టు తెలిసింది. రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమ్ విహార్ విస్తార్ కాలనీ ప్రాంతంలో నివసిస్తున్న ఎంపీ జ్యోతిష్కుడు ప్రవీణ్ శాస్త్రి మొబైల్ ఫోన్‌కు ఈ బెదిరింపు సందేశం వచ్చింది. నాలుగు రోజుల క్రితం తనకు 7904161800 నంబర్ నుంచి ఫోన్ కాల్ లో వచ్చిన బెదిరింపు వివరాలను ప్రవీణ్ శాస్త్రి వివరించారు. హీరో అయ్యేంత కొడుకున్నా ఏమిటీ భంగిమలు.. మలైకాపై ఫైర్ ఈసారి మోడీ – యోగి ఇద్దరూ వెళ్లిపోతారు! అని బెదిరిస్తూ, ఎంపీ రవి కిషన్‌ను జాగ్రత్తగా చూసుకుంటా నని సదరు గ్యాంగ్ స్టర్ బెదిరించాడు. బెదిరింపు తర్వాత ప్రవీణ్ శాస్త్రి రామ్‌గఢ్ తాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారిక ఫిర్యాదు చేశారు. తాజా బెదిరింపును అనుసరించి రవికిషన్ తీవ్రమైన ప్రమాదంలో ఉన్నాడని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. అతడికి ఉన్న ప్రమాదం దృష్ట్యా పోలీసులు భద్రత పెంచాలని కోరుతున్నారు. జాన్వీకి పెద్ది అయినా బ్రేక్ ఇస్తాడా? %ూాఽజవతీఽంవఎవత్% ఎంపీ రవి కిషన్ ప్రస్తుతం ప్రజా జీవితంలో చాలా చురుగ్గా ఉన్నారని , బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ శాస్త్రి ప్రభుత్వానికి భద్రతను పెంచాలని లేఖ రాశారు. ఎంపీ రవికిషన్ అధికార పార్టీ భాజపా తరపున ప్రచార కార్యక్రమాలలో చాలా చురుగ్గా ఉన్నారు. అతడికి బెదిరింపులు రావడంతో భాజపా నేతల్లో ఆందోళన నెలకొంది. లారెన్స్ బిష్ణోయ్ ముఠా నుండి వచ్చిన కాల్ ను అనుసరించి పూర్తి సమాచారం తెలుసుకునేందుకు, బెదిరింపు స్థాయిని అంచనా వేయడానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆరేళ్ల తర్వాత మళ్లీ కలవబోతున్న స్టార్స్.. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఇంతకుముందు సల్మాన్ ఖాన్ స్నేహితుడు, ప్రముఖ ఎమ్మెల్యే బాబా సిద్ధిఖీని దారుణంగా కాల్చి చంపిన సంగతి తెలిసిందే. సల్మాన్‌ని అతడి కుటుంబాన్ని చంపేస్తామని పదే పదే హెచ్చరికలు పంపుతున్నాడు. ఇప్పుడు మరో నటుడు రవికిషన్ కి గ్యాంగ్ స్టర్ నుంచి బెదిరింపులు రావడంతో సెలబ్రిటీ ప్రపంచం ఆందోళనలో ఉంది. పోలీసులు ప్రస్తుతం రవికిషన్ బెదిరింపుల మ్యాటర్ ని సీరియస్ గా తీసుకున్నారని సమాచారం.